సంచిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విజయవాడ
fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
9-7-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 158 పేజీలు: 12 వెల: 6.50

ఎయిర్ ఇండియా ప్రమాదంపై ప్రాథమిక నివేదిక సమర్పణ

రాముడు, శివుడు మావాళ్లే: నేపాల్ ప్రధాని

9లో

## అమరావతిలో..
# మరో 6 నెలల్లోనే క్వాంటమ్ వ్యాలీ
### ఎపిలో పెట్టుబడులకు ఇదే సరైన సమయం: మంత్రి లోకేష్



మంగళవారం బెంగళూరులో జిసిసి గ్లోబల్ లీడర్లతో మంత్రి లోకేష్ సమావేశం దృశ్యం

**విజయవాడ, జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లపై పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఎపి ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. దేశంలో పేరెన్నిగన్న దిగ్గజ జిసిసి సంస్థల ప్రతినిధులతో కలిసి మంత్రి లోకేష్ బెంగుళూరు మాన్యత ఎంబసీ బిజినెస్ పార్కులో రోడ్ షో నిర్వహించారు. అనంతరం వారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ >>2

# జల్‌జీవన్ మిషన్‌కు కార్పొరేషన్ ఏర్పాటు

**విజయవాడ జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జల్‌జీవన్‌మిషన్ పనులు అమలుకు ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మిషన్ రాష్ట్ర వాటా నిధులను సమకూర్చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నది. జల్‌జీవన్ మిషన్ పనులకు రాష్ట్ర వాటా నిధుల సమీకరణ కీలకం కానున్నది. ఈ నిధుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నారు. తద్వారా కొన్ని జాతీయ బ్యాంకుల కన్సార్షియం నుంచి రూ.11 వేల కోట్ల రుణాన్ని ప్రభుత్వం సేకరించనుంది. గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు అందించిన సమాచారాన్ని అందుకు సంబంధించిన ప్రతిపాదనలను బుధవారం జరగనున్న మంత్రివర్గ సమావేశంలో ఆమోదం కోసం పెట్టనున్నారు. కూటమి ప్రభుత్వం >>2



మంగళవారం శ్రీశైలం నాలుగు క్రస్ట్‌గేట్లను తెరచి జలహారతి ఇస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి నిమ్మల తదితరులు

# శ్రీశైలం క్రస్ట్‌గేట్లు తెరచిన సిఎం



నాలుగు గేట్లనుంచి విడుదలవుతున్న కృష్ణా జలాలు

### నాలుగు గేట్ల నుంచి దిగువ సాగర్‌కు నీటి విడుదల
### కృష్ణమ్మకు జలహారతులిచ్చిన సిఎం చంద్రబాబు
### సుండిపెంట ప్రజావేదికలో రైతులనుద్దేశించి మాట్లాడిన ముఖ్యమంత్రి

**నంద్యాల,జులై 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మంగళవారం శ్రీశైలం నాలుగు రెడియల్ క్రస్ట్‌గేట్లను తెరచి దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేయడం జరిగింది. ముందుగా ముఖ్యమంత్రి హెలిక్యాప్టర్ ద్వారా సుండిపెంట హెలిప్యాడ్ గ్రౌండ్‌కు 12గంటల సమయంకు చేరుకున్నారు. అక్కడ ఏపి భారీనీటిపారుదలశాఖ మంత్రి నిమ్మలరామనాయుడు, బిసి జనార్ధన్‌రెడ్డి, ఫరూక్, ఎంపి బైరెడ్డి శబారి, శ్రీశైలం నియేజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, కొట్ల సుజాతమ్మ, నందికోట్కురు ఎమ్మెల్యే గిత్తాజయసూర్య, భూమ అఖిలప్రియ, >>2

## అమరావతి నిర్మాణాల్లో
# జాప్యాన్ని సహించం
### 72 సంస్థలకు 947 ఎకరాలు కేటాయింపు
### స్కూళ్లు, బ్యాంక్‌లు, వర్సిటీలు, హోటళ్లు, హెల్త్‌కేర్ సంస్థలు, ఐటి పార్క్‌లు ఏర్పాటు
### ప్రతి ఇంట్లో ఒక ఐటి నిపుణుడు ఉండాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** సంపద సృష్టి తద్వారా ఆర్దికంగా రాష్ట్రాభ్యున్నతికి సాధ్యమని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. రాజధాని అమరావతిలో ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల నిర్మాణాలపై సిఎం చంద్రబాబు కీలక సమీక్ష మంగళవారం సాయంత్రం నిర్వహించారు. సిఆర్డీఎ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధానిలో వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, హోటళ్లు, కార్యాలయాలు, వివిధ ప్రాజెక్టుల కోసం కేటాయించినస్థలాల్లో ప్రస్తుత పరిస్థితిపై అధికారులు ఎవరు ఏ సమయంలో తమ నిర్మాణాలు మొదలు పెడతారు..ఎప్పటికి పూర్తి చేస్తారనే అంశంలో నేరుగా ఆయా సంస్థల యజమానులతో చంద్రబాబు మాట్లాడారు. తక్షణం పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. మరో మూడేళ్లలో రాజధానిని అద్భుతంగా తీర్చిదిద్దాలన్న తమ లక్ష్యానికి అనుగుణంగా నిర్మాణ పనులు జరిగిపోవాలన్నారు. ఇప్పటి వరకు రాజధానిలో 72 సంస్థలకు 947 ఎకరాలు కేటాయించి సిఆర్డీయే స్థలాలు పొందిన వారిలో స్కూళ్లు, బ్యాంకులు, యూనివర్సిటీలు, హోటళ్లు, హెల్త్ కేర్ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, మతసంస్థలు, ఐటీ, టెక్ పార్కులు అనుమతుల విషయంలో ఎక్కడా జాప్యం ఉండదని...జాప్యం ఉంటే >>2



మంగళవారం కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు విజ్ఞాపన పత్రం అందజేస్తున్న రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి కింజరపు రామ్మోహననాయుడు

## తోతాపురి మామిడి రైతుకు
# చేయూత ఇవ్వండి
### కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరిన మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో తోతాపురి రైతులకు పూర్తి స్థాయిలో అండగా నిలవాలని ఎపి వ్యవసాయశాఖా మంత్రి మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. ఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు కేంద్ర మంత్రి చౌహన్‌తో మంగళవారం మరోపర్యాయం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తోతాపురి మామిడి రైతులకు 12రూ. మద్దతు ధర అందచేశామన్నారు. మామిడి రైతుల కోసం మార్కెట్ మద్దతు కింద రూ.260 కోట్లు ఆర్థిక సాయం అందచేయమని శివరాజ్‌సింగ్‌ను వారు కోరారు. వెనుకబడిన జిల్లాలకోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంచాలని విజ్ఞప్తి చేసారు. విభజన చట్టం ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం ఏర్పాటు >>2

# మతమార్పిడి కట్టడికి శ్రీవారి 'పుస్తకప్రసాదం'!





### దళితవాడలు, ఏజెన్సీప్రాంతాల్లో ఉచిత పంపిణీకి టిటిడి కార్యాచరణ

**తిరుమల, జులై 8ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లో మతమార్పిడులను సమూలంగా అరికట్టి, సనాతన ధర్మం వైభవం, విశిష్టతపై అవగాహన కలిగించేందుకు హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రజల్లో హిందూ మతంపై విశ్వాసం, హిందూ ధర్మంపై నమ్మకం కలిగించేలా టిటిడి పుస్తకప్రసాదం పంపిణీకి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని దళితవాడలు, మారుమూల గ్రామాలు, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు ఉచితంగా పుస్తకాల పంపిణీ చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత సిఎం చంద్రబాబునాయుడు హిందూ ధర్మం, హిందూ మతం పరిరక్షణకు టిటిడి మరింత దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికే టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆ దిశగా అడుగులేస్తున్నారు. పుస్తకప్రసాదం కార్యక్రమంతో మతమార్పిడులకు అడ్డుకట్టవేయొచ్చని ఆలోచన చేశారు. టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్ విభాగాన్ని భాగస్వామ్యం చేస్తూ హిందూ మతం వ్యాప్తి, మతం గురించి మరింతగా విశ్వాసం కలిగించేలా పుస్తకాలను ముద్రించి పంపిణీ చేయనున్నారు. దేశంనలుమూలల నుండేగాక విదేశాల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులకు తిరుమలలో వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని కంపార్టుమెంట్లలో ఈ పుస్తకాలను వితరణ చేసేందుకు నిర్ణయించారు. ఈ పుస్తకాలను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు టిటిడి అధికారులు అందజేశారు. రాష్ట్రంలో మతమార్పిడులను పూర్తిగా అరికట్టాలనే లక్ష్యంగా టిటిడి తమవంతు భాగస్వామ్యం అయ్యి ముందుకు కదులుతోంది.

**హిందూమతంపై విశ్వాసం కలిగించేలా:**
దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని విస్తృతంగా ప్రచారం చేయడంతోబాటు హిందూ మతంనుండి అన్యమతంలోనికి జరుగుతున్న మత మార్పిడులను అరికట్టడానికి టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు సూచనలతో టిటిడి పుస్తకప్రసాదం అనే కార్యక్రమం ప్రవేశపెట్టింది. ప్రధానంగా దళితవాడలు, మారుమూల గ్రామాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మన >>2



మంగళవారం మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డికి సమస్యలు వివరిస్తున్న దృశ్యం

# అధైర్య పడొద్దు.. అండగా నేనున్నా
### మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే: 'ప్రజాదర్బార్'లో మాజీ సిఎం జగన్

**పులివెందుల,జులై 8, ప్రభాతవార్త:** అధైర్య పడకండి మీకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాననీ, ఏ అన్యాయం జరిగిన న్యాయ పోరాటం చేయ ఎదుర్కొందాం అని మీకు సమస్య అంటే మీ సమస్య ముందు నేను ఉంటానని, మీ సమస్యలు ఎప్పుడైనా నాతో చెప్పాలనీ మళ్లీ వచ్చేది మన ప్రభుత్వం అని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా దర్బారులో వైఎస్సార్సీ శ్రేణులతో అన్నారు. జిల్లా రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఉదయం ఇడుపులపాయలోని వ్యవసాయ క్షేత్రంలోనీ వైయస్సార్ సమాధి వద్ద తల్లి వైయస్ విజయమ్మ, వైయస్ భారతి మరియు కుటుంబ సభ్యులతో కలిసి నివాళాలు అర్పించారు. అనంతరం పులివెందులలోని వైయస్ జగన్ క్యాంప్ కార్యాలయంకు చేరుకొని ప్రజా దర్బార్‌లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఆయనని కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకు మీ కోసం పోరాటం చేసేదానికి సిద్దంగా ఉన్నానని వారికి భరోసా ఇచ్చారు. ఇకపై ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని ప్రజల్లోనే తిరుగుతూ ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం సాగిస్తామని తెలిపారు. చక్రాయపేట మండలంలోని గండి క్షేత్రం >>2



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

# ప్రాణాలు తీసిన నిద్ర మత్తు!
### కారు బోల్తా.. ముగ్గురి మృతి
### ఉరవకొండ మండలంలో దుర్ఘటన

**ఉరవకొండ, జులై 8 ప్రభాతవార్త:** అతివేగం, నిద్రమత్తు వారి ప్రాణాలు తీసింది. అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం బూదగవి గ్రామంవద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో మంగళవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు బోల్తాపడగా అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు 30 సంవత్సరాల వయసులోపు గలవారు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వారు మహారాష్ట్ర అహ్మద్ నగర్ జిల్లా శివగావ్‌కు చెందిన వారుకాగా తిరుమలలో వెంకటేశ్వరస్వామిను దర్శించుకొని తిరిగి వెళుతున్న సమయంలో ఈ హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసుల ద్వారా తెలిసిన మేరకు మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా శివగావ్ గ్రామానికి చెందిన నలుగురు మిత్రులు సౌరబ్ విష్ణు, తుషార్ సునీల్, కార్తీక్ శ్రీకర్, సుమిత్ సునీల్ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని అక్కడి నుండి >>2

## ప్రధానిమోడీకి బ్రెజిల్
# అత్యున్నత పురస్కారం
### 'గ్రాండ్‌కాలర్ ఆఫ్‌ది నేషనల్ ఆర్డర్ ఆఫ్‌ది సదరన్ క్రాస్' ప్రదానం చేసిన అధ్యక్షుడు లులా డీసిల్వా



**రియోడీజెనీరో, జులై 8:** భారత ప్రధాని నరేంద్రమోడీని బ్రెజిల్ దేశపు అత్యున్నత పౌరపురస్కారంతో సత్కరించింది. 'గ్రాండ్‌కాలర్ ఆఫ్‌ది నేషనల్ ఆర్డర్ ఆఫ్‌ది సదరన్‌క్రాస్' పురస్కారంతోబ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డిసిల్వా సత్కరించారు. భారత్‌బ్రెజిల్‌ల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టపరిచేందుకు ప్రధానిమోడీ చేసిన కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం ప్రదానంచేసింది. తనకు లభించిన ఈపురస్కారంపై ప్రధాని మోడీ మాట్లాడుతూ బ్రెజిల్‌ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రధానం చేసిందని, 140కోట్లమంది భారతీయులతరపున ఈ పురస్కారాన్ని స్వీకరిస్తున్నట్లు ప్రధాని అన్నారు. బ్రెజిల్ అధ్యక్షుడు, బ్రెజిల్ ప్రభుత్వం, బ్రెజిల్‌దేశ ప్రజలకు ఈసందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 2014లో బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రధానిమోడీకి బ్రెజిల్ పురస్కారం 26వది కావడం గమనార్హం. బ్రెజిల్‌లో ఈపురస్కారాన్ని 1822లో ఆనాటి చక్రవర్తి పెడ్రో-1 ఏర్పాటుచేసారు. నేషనల్ ఆర్డర్ ఆఫ్‌ది సదరన్‌క్రాస్‌పేరిట బ్రెజిల్‌లో అత్యున్నత పురస్కారంగా ఇప్పటికే ప్రముఖులకు అందచేస్తుంటారు. గ్రాండ్‌కాలర్ బ్రెజిల్‌లో అత్యున్నత స్థాయి పురస్కారం. గతంలో అమెరికా అధ్యక్షుడు డ్వైట్ డి ఈషెన్‌హోవర్, క్వీన్ ఎలిజబెత్-2, పోప్‌జాన్‌పాల్-2, మాజీ ఫ్రెంచ్ అధ్యక్షుడు ఛార్లెస్ డి గాల్లే, అర్జంటీనా అధ్యక్షుడు జువాన్ పెరాన్, వెనిజులా మాజీ అధ్యక్షుడు హుగోచావెజ్, స్పానిష్ మాజీ రాజు జువాన్ కార్లోస్-1, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ వంటివారికి బ్రెజిల్ ప్రభుత్వం ఈ గ్రాండ్ ఆనర్‌ను ప్రధానంచేసింది.

## రొట్టెల పండుగకు
# 4 లక్షల మంది రాక
### ఎండలోనూ తగ్గని భక్తుల రద్దీ



**నెల్లూరు కలెక్టరేట్, జులై 8, ప్రభతవార్త:** నెల్లూరు బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగకు మూడో రోజు భక్తులు పోటెత్తారు. మంగళవారం సుమారు నాలుగులక్షల మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఎండ బాగా వున్నప్పటికీ భక్తుల రద్దీ కొనసాగింది. ఇప్పటివరకు 10 లక్షలకు పైగా భక్తులు రొట్టెల పండుగకు విచ్చేసినట్లు అధికారులు అంచనా వేశారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, మున్సిపల్ కమిషనర్ నందన్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులందరూ సజావుగా దర్గాను దర్శించుకుని, రొట్టెలు మార్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల >>2

9-7pg2exHMNWJQE.qxd:9-7pg2exHMNWJQE.qxd 01/01/01 9:00 AM Page 1





గేట్లు తెరచిన సందర్భంగా కృష్ణమ్మకు సారె ఇస్తున్న సిఎం చంద్రబాబు



శ్రీశైలం ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కుతున్న సిఎం చంద్రబాబు

# శ్రీశైలం క్రస్ట్‌గేట్లు తెరచిన సిఎం

>> నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా, జాయింటు కలెక్టర్ విష్ణుచరణ్, ఎస్పి ఆధిరాజ్ సింగ్ రాణా, తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుండి రోడ్డు మార్గాన శ్రీశైలం మల్లన్న ఆలయంకు 12.40 నిమిషములకు చేరుకొనగా ఆలయ రాజగోపురం వద్ద దేవదాయశాఖ సెక్రటరీ వినయ్‌చంద్, కమీషనర్ రామచ ంద్రమోహన్, శ్రీశైల దేవస్థానం ఇఒ ఎం.శ్రీనివాసరావు, అర్చకస్వా ములు ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం సిఎం ప్రత్యేక పూజలు చేసుకున్నారు. అనంతరం అక్కడి నుండి రోడ్డు మార్గంన మధ్యాహ్నం 2.10నిమిషములకు శ్రీశైలం జలాశయంకు చేరుకొన్నారు. అక్కడ జలాశయంఇంజనీర్లతో, రైతులతో ముచ్చటించారు. తదుపరి అక్కడ ఏర్పాటు చేసిన డ్యాం ఫోటో ఎగ్జిబిషన్ ప్రదర్శన, రాయలసీమ ప్రాజెక్టుల స్కీమాటిక్ రేఖాచిత్రం మ్యాపును తిలకించి డ్యాం ఎస్ఇ శ్రీరామచ ంద్రమూర్తిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ డ్యాంపైన గంగమ్మ తల్లికి వేదమంత్రోచ్ఛారణల నడుమ పూజలందించి సంప్రదాయబద్ధంగా కొబ్బరికాయలు కొట్టి జలహారతులు అందించారు. అనంతరం గంగమ్మకు సారె, రవిక, పసుపు, గాజులు, కుంకుమ, పూలు తదితర వాటితో డ్యాంకు ఇరు వైపుల గంగమ్మకు వాయనం అందించారు. అనంతరం జలాశయం స్థితిగతులపై ఇంజనీర్లతో సమీక్షించి పలుసూచనలు చేసారు. తదుపరి శ్రీశైలండ్యాం నాలుగు రెడియల్ క్రస్ట్‌గేట్ల 6,7, 8,11 నెంబర్లు గల క్రస్ట్‌గేట్లను 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేయడం జరిగింది. తదుపరి అక్కడి నుండి సుండిపెంటలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్దకు చేరుకోని జలహారతి విషయంపై రైతులతో, స్థానికులతో సమావేశంలో మాట్లాడారు. ముగింపు అనంతరం తిరుగుపయానం అయ్యారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించిన సిఎం

**శ్రీశైలంప్రాజెక్టు, జులై 8, ప్రభాతవార్త:** అష్టదశ శక్తిపీఠం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలక్షేత్రంను మంగళవారం సిఎం చంద్రబాబు నాయుడు శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. ముందుగా ఆయన హెలిక్యాప్టర్‌లో సుండిపెంట హెలిప్యాడ్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. అక్కడ బారినీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, బి.సి జనార్దన్‌రెడ్డి, ఎన్ఎండి ఫరూక్, ఎంపి బైరెడ్డి శబారి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజాకుమారి ఘనియా, దేవదాయశాఖ సెక్రటరి వినయ్‌చంద్, కమిషనర్ రామచంద్రమోహన్, జిల్లా ఎస్పి ఆధిరాజ్‌సింగ్ రాణా, జెసి విష్ణుచరణ్, తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. తదుపరి అక్కడి నుండి రోడ్డు మార్గం గుండా శ్రీశైలం మల్లన్న ఆలయం వద్దకు 12.40గంటలకు చేరుకున్నారు. అక్కడ రాష్ట్ర ముఖ్య మంత్రికి ఆలయ సంప్రదాయంను అనుసరించి ఆలయ ఇఒ ఎం.శ్రీనివాసరావు సాదర స్వాగతం పలికారు. తదుపరి అర్చకస్వాములు పూర్ణకుంభంతో, వేదమంత్రాలతో స్వామివారి దర్శనార్థం ఆలయంలోకి తీసుకుపోయారు. ఆలయంలోని ప్రథమంగా రత్నగర్భగణపతిని ముఖ్య మంత్రి దర్శించుకున్నారు. తదుపరి శ్రీశైల మల్లికార్జునస్వామిని, భ్రమరాంబాదేవిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈక్రమంలోనే ఆలయంలోని రుద్రహోమం, పూర్ణహుతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండితులు వేధాశీర్వచనాలు వల్లించగా అలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేసారు. తదుపరి శ్రీశైలం ఏమ్మేల్యే బుడ్డారాజశేఖర్ రెడ్డి, దేవదాయశాఖ సెక్రటరి వినయ్‌చంద్, కమీషనర్ రామచంద్రమోహన్, శ్రీశైల దేవస్థానం ఇఒ ఎం.శ్రీనివాసరావు శ్రీస్వామివార్ల శేషవస్త్రంతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు.

## ప్రాణాలు తీసిన నిద్ర మత్తు!

>> స్వస్థలానికి బయలుదేరినట్లు తెలుస్తోంది. వారి కారు మంగళవారం తెల్లవారుజామున దాదాపు 2 గంటల సమయంలో ఉరవకొండ మండలం బూదగవి గ్రామంవద్దకు రాగానే ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఎగిరిపడింది. దీంతో అందులో ప్రమాణిస్తున్న సౌరబ్ విష్ణు, తుషార్ సునీల్, కార్తిక్ శ్రీకర్ కారులో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందగా సుమిత్ సునీల్ తీవ్రంగా గాయపడ్డారు. ఘటన జరిగిన చాలా సమయం తరువాత సమాచారం అందగా ఉరవకొండ పోలీసులు ఘటనా స్థలానికి తీవ్రంగా గాయపడిన సుమిత్ సునీల్‌ను 108లో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఉదయం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

**వాహనం ఢీకొని వెళ్లడంతోనే కారు బోల్తా పడిందా..?!**

కాగా కారు వేగంగా వెళుతూ బోల్తాపడిన ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎదురుగా వచ్చిన ఏదైనా వాహనం బలంగా ఢీకొట్టి వెళ్లిపోవడంతోనే కారు ఒక్కసారిగా గాల్లోకి ఎగిరి రోడ్డుకు చాలా దూరంలో పడి ముగ్గురు మృతి చెందినట్లు తెలుస్తోంది. కారు ముందు భాగం మొత్తం నుజ్జునుజ్జు కావడం కూడా ఇందుకు బాలాన్ని చేకూరుస్తోంది. సాధారణంగా అదుపుతప్పి బోల్తా పడిన వాహనం ఇంతగా దెబ్బతినడం జరుగదని కచ్చితంగా ఏదైనా వాహనం ఢీకొని వెళ్లింటుందని స్థానికులు చెబుతున్నారు. లేదా కారే ముందు వెళుతున్న ఏదైనా వాహనాన్ని బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగివుండే అవకాశం లేకపోలేదని తెలుస్తోంది.

## అండగా నేనున్నా

>> పునర్నిర్మాణ పనులు 95 శాతం పూర్తి అయ్యాయని మిగిలిన ఐదు శాతం పనులు నిలిచిపోవడం జరిగిందని ఆలయ మాజీ చైర్మన్ కృష్ణ తేజ వైఎస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి, సతీష్ కుమార్ రెడ్డి వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

**జ్వరంలోనూ చిరునవ్వుతో సమస్యలు తెలుసుకొన్న జగన్..**

ప్రజా దర్బార్‌కు వచ్చిన ప్రజల, వైఎస్సార్సీ శ్రేణుల సమస్యలను తీవ్ర జ్వరంలోనూ అలుపు లేకుండా ఓపిగ్గా వింటూ, చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ తోడుగా నేనుంటానని వారికి భరోసా ఇచ్చారు.

ప్రజలు ఈ సందర్భంగా సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తానని, మనకు అన్యాయం జరిగితే న్యాయ పరంగా ముందుకు వెళ్దామని, ఎవరు అధైర్య పడకుండా ముందుకు వెళ్లాలన్నారు. సాయంత్రం మూడు గంటలకు హెలికాప్టర్ ద్వారా బెంగళూరుకి బయలుదేరి వెళ్లిపోయారు.

## నిర్మాణాల్లో జాప్యాన్ని సహించం

>> నేరుగా తనను సంప్రదించాలన్నారు. రాజధానిలో స్థలాలు పొంది నవాళ్లు నిర్దేశించిన సమయంలో నిర్మాణాలు మొదలు పెట్టి పూర్తి చేయాల్సిందేనని సిఎం తేల్చి చెప్పారు. ఏ సందర్భంలోనూ, ఏ కారణంతోనూ జాప్యాన్ని అంగీకరించేది లేదని సిఎం స్పష్టం చేశారు. నెలలో నిర్మాణాలు ప్రారంభిస్తామని చెప్పిన 3 సంస్థలు, రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామన్న15 సంస్థలు, 5 నెలల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామన్న13 సంస్థలు, 6 నెలల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామన్నారు. ప్రతి కంపెనీ, సంస్థ ప్రతినిధుల నుంచి ప్రణాళిక తెలుసుకుని, స్పష్టమైన హామీ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో జనవరి 1 నుంచి అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు కొనసాగుతాయని సిఎం చంద్రబాబు తెలిపారు. అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఎలాగో, అమరావతికి క్వాంటం వ్యాలీ అలాగని స్పష్టం చేశారు. క్వాంటం శాటిలైట్ ఆవిష్కరణలతో సరికొత్త సాంకేతిక విప్లవానికి నాంది పలుకుతామని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేసేందుకు తాను ముందుంటానని హామీ ఇచ్చారు. మన రాష్ట్రానికి ప్రధాని మోడీ పూర్తి సహకారం ఉందన్న సిఎం, ప్రపంచానికి మేలు జరిగేందుకు భారత్, అమెరికా కలిసి పనిచేయాలని కోరారు. క్వాంటంను ఐటీ మంత్రి లోకేష్ మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. గ్రీన్‌ఎనర్జీ రంగానికి ఆంధ్రప్రదేశ్ అనుకూలమని చంద్రబాబు తెలిపారు. భవిష్యత్ మొత్తం ఏఐ, డీప్‌టెక్నాలజీ రంగాలదే హవా అని, ఎపిలో సేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే అందిస్తున్నామని వెల్లడించారు. ఆగస్టు నాటికి 100 శాతం సర్వీసులు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే అందిస్తామని స్పష్టంచేశారు. ప్రజలు కార్యాలయాలకు వచ్చే అవసరం లేకుండా సర్వీసులు అందిస్తామన్న చంద్రబాబు, చాట్‌జీపీటీ ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తోందన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్‌ద్వారా శ్రమ, సమయం తగ్గుతుందని, గతంలో వినియోగదారులుగా ఉండేవాళ్లమని ప్రస్తుతం తయారీదారులుగా మారామన్నారు. సరైన సమయంలో సరైననాయకుడు దేశాన్ని పరిపాలిస్తున్నారని మోడీని కొనియాడారు. సంపద సృష్టిస్తామని, సృష్టించిన సంపాదనను ప్రజలపై ఖర్చు చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

ఆవిష్కరణలకు ఆకాశమే హద్దని అని, అమరావతిలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. గతంలో ప్రతి ఇంట్లో ఒక ఐటీ నిపుణుడు ఉండాలనేది తన నినాదమన్న చంద్రబాబు, ప్రస్తుతం ప్రతి ఇంట్లో ఒక ఆవిష్కర్త ఉండాలనేదే తమ లక్ష్యమని చెప్పారు. ఏవైనా అడ్డంకులు ఉంటే తన దృష్టికి తీసుకురండని, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అమరావతి రూ.లక్షకోట్లు పెట్టుబడులు వస్తున్నాయని గమ నించాలన్నారు. పెట్టుబడులకు ముందుకు వచ్చిన సంస్థల గ్రౌండింగ్ అధికా రులు సహకరించాలన్నారు. ఎపిలో అన్ని ప్రాంతాలను సమతుల్యత అభివృద్ధి చేస్తున్నామన్నారు. అన్ని ప్రాంతాల నుంచి అమరావతికి రవాణా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. జాతీయ రహదారులను అమరావతి ఓఆర్ఆర్‌కు అనుసంధానం చేస్తున్నామన్నారు.

## తోతాపురి మామిడి రైతుకు చేయూత ఇవ్వండి

>> చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్తూరు జిల్లా తోతాపూరి మామిడిని పండించిన రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలబడాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను ఏపీ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. రాష్ట్రంలో రైతుల సమస్యలపై కేంద్ర మంత్రితో మంత్రి అచ్చెన్నాయుడు చర్చించారు. వ్యవసాయ రంగ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కేంద్ర మంత్రిని కోరారు. ముఖ్యంగా రాష్ట్రంలో తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తౌతాపురి మామిడి ధర తగ్గడంతో రైతులకు వచ్చే నష్టాన్ని ముందు గానే గ్రహించి, ధర రూ.8 కన్నా తక్కువకు పడిపోవడంతో ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ధరల లోటు చెల్లింపు పథకం కింద మద్దతు ధరగా రూ.12 నిర్ణయించినట్లు వివరించారు. 6.5 లక్షల మెట్రిక్ టన్నుల తౌతాపురి మామిడి పంట కొనుగోలు చేయాల్సి ఉంటుందని కేంద్ర మంత్రికి అచ్చెన్నాయుడు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం రూ.260 కోట్లు ఖర్చు చేస్తుందని.. కేంద్ర ప్రభుత్వం తగిన తోడ్పాటును అందచేయాలని కోరారు. మార్కెట్ మద్దతు పథకం క్రింద తౌతాపూరి మామిడిపండ్లను ఫ్యాక్టరీలు లేదా వ్యాపారుల ద్వారా ప్రతి కిలో రూ.12/ ఇందులో రూ.8/ ను ఫ్యాక్టరీలు / వ్యాపారులు చెల్లించగా, మిగిలిన రూ.4/ను రైతుల ప్రయోజనార్థం ప్రభుత్వం భరించనుందని, ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు అందించాలని కేంద్ర మంత్రికి వివరించారు. ప్రతి పాదిత పంట కోసం క్రింద ధర లోటు చెల్లింపు అమలులో కనీస మద్దతు ధరలో 50శాతంను రాష్ట్ర ప్రభుత్వం భరించనున్నట్లు, కేంద్ర ప్రభుత్వం 100 భరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా వెనుకబడిన జిల్లాల కోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంచాలని కోరారు. ఉత్తర్ ప్రదేశ్ల లోని బుందేల్ ఖండ్ తరహాలో ఏపీకి కేంద్రం అదనపు సాయం చేయాలన్నారు. గుంటూరులో చిల్లీ బోర్డ్, శ్రీకాకుళంలో జీడిపప్పు బోర్డ్, చిత్తూరు లో మామిడి బోర్డ్ లను ఏర్పాటు చేస్తే రైతులకు ఎంతో ప్రయోజనకరమైన ఫలితాలను రాబట్టవచ్చని వివరించారు. విభజన చట్టం ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సంవత్సరంలో మామిడిపండు గుజ్జు ఫ్యాక్టరీల్లో నిల్వలు పెరగడం మరియు ఉత్పత్తి అధికంగా ఉండటం వల్ల, ధరలు గణనీయంగా పడిపోవడాన్ని దృష్టిలో ఉంచుకుని, రైతులకు న్యాయమైన ధర లభించేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు అవసరం ఉందన్నారు. రూ.12/ కిలో ధరకు, మొత్తం అంచనా వ్యయం రూ.780 కోట్లు అవుతుందని, ఇందులో ఫ్యాక్టరీలు/వ్యాపారులు ప్రతి కిలోకు రూ.8/ చెల్లించగా, అంచనా వ్యయం రూ.520 కోట్లు, మిగిలిన రూ.260 కోట్లు (రూ.4/ కిలోకు) ప్రభుత్వ భాగస్వామ్యంగా ఉంటుందన్నారు.

పై అంశాలను దృష్టిలో ఉంచుకొని, కేంద్ర ప్రభుత్వం, రైతుల ప్రయోజనాన్ని కాపాడటానికి, ధర పతనం అయిన నేపథ్యంలో మార్కెట్ మద్దతు పథకం కింద ఆర్థిక సహాయం రూ.260 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. మైక్రో ఇరిగేషన్ అమలు ద్వారా వ్యవసాయ స్థాయిలో నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, ఎరువుల వినియోగం, కూలీ ఖర్చులు మరియు ఇతర పెట్టుబడులను తగ్గించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుం దన్నారు. రైతులలో 78 మంది చిన్న మరియు అతి చిన్న రైతులే కాగా, మైక్రో ఇరిగేషన్ వ్యవస్థల ఏర్పాటుకు అవసరమైన 45 రైతుల వాటాను భరించలేని స్థితిలో ఉన్నారని, వ్యవసాయ రంగంలో సుస్థిరత కోసం మైక్రో ఇరిగేషన్ ప్రాధాన్యతను గుర్తించి, ఈ ఎనిమిది వెనుకబడిన జిల్లాల్లో మైక్రో ఇరిగేషన్ విస్తరణను లక్ష్యంగా పెట్టుకొ న్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. 2025-26 సంవత్సరంలో సుమారు 3 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ విస్తరణతో పాటు, తదుపరి ఐదు సంవత్సరాలలో మొత్తం 15 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ విస్తరణను లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 15 వృద్ధి సాధించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ పథకాలను ప్రోత్సహిస్తోందని అన్నారు. ఈ పథకం కింద, చిన్న మరియు అతి చిన్న రైతులకు 90 సబ్సిడీతో, అలాగే ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 సబ్సిడీతో మైక్రో ఇరిగేషన్ అమలు చేస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 09-07-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
చతుర్దశి రా.1.35
మూల తె.4.49
వర్జ్యం : 2.52-4.32
దు.ఉ.11.47-12.39
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** సంతానం నుండి కీలక సమాచారం అందుతుంది. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**వృషభం :** ఉద్యోగాలలో స్థానచలనం వుంటుంది. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఆనందం కలుగుతుంది.

**మిథునం:** బంధువులతో అనవసరంగా మాటపడాల్సిన సమయం, జాగ్రత్త అవసరం.

**కర్కాటకం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆచితూచి అడుగువేయండి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**సింహం:** విలువైన ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. వివాహ, ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి.

**కన్య :** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** ఊహించని బాధ్యతలు పెరుగుతాయి. వాటిని సమర్థవంతంగా వ్యాపిస్తారు.

**వృశ్చికం:** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి.

**ధనుస్సు:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వం నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సాయం అందుతుంది.

**కుంభం:** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెట్టినా అధిగమిస్తారు. అనుకున్న దొకటి జరిగేది వేరొకటిగా ఉంటుంది.

**మీనం :** రాజకీయ, కళారంగాల వారికి కొంత అనుకూలంగా వుండును. పనులు నత్తనడకన సాగుతాయి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరం

## మహిళలను అవమానపరిచే లక్ష్యం మీ డిఎన్ఎలోనే ఉంది: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూలై8, ప్రభాతవార్తప్రతినిధి:** కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వైఎస్సార్సీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మహిళలను అవమానపరచడం, వ్యక్తిత్వ హననానికి పాల్పడటం ఆ పార్టీ డిఎన్ఎలోనే ఉందంటూ వైసీపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అమరావతిలో సిఎం చంద్రబాబు నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రశాంతి రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. వైఎస్సార్సీ నేతల తీరులో మార్పు రావడం లేదని ఆయన మండిపడ్డారు. మహిళలను దూషించడం, బూతులు తిట్టడం, కించపరచడం అనేది ఆ పార్టీ రాజకీయ సిద్ధాంతంగా పెట్టుకుందని విమర్శించారు. పార్టీ ఘోర ఓటమికి ఇలాంటి పోకడలు ఒక కారణమని తెలిసినా.. వారి సహజ గుణంలో మాత్రం మార్పు రావడం లేదన్నారు. చెల్లి పుట్టుకపైనా వ్యాఖ్యలు చేసిన వారి నాయకత్వంలో పని చేస్తోన్న నేతలు అంతే దారుణంగా, అసహ్యంగా మాట్లాడుతూ వారి నీచ సంస్కృతిని చాటుకుంటున్నారని వైఎస్సార్సీ నేతలపై సిఎం చంద్రబాబు మండిపడ్డారు.

మహిళలపై వ్యక్తిగత విమర్శలు చేసి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న వీరు మనుషులేనా? అని ప్రశ్నించారు. ఇది రాజకీయమా? అంటూ వైసీపీ నేతల వ్యవహరిస్తున్న తీరుపై సందేహం వ్యక్తం చేశారు. ఇంత కండ కావరం పనికిరాదు, ఇంత సంస్కారం హీనంగా వ్యవహరిస్తారా ?మహిళలు, మహిళా నాయకుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రణాళికా బద్ధంగా వైసీపీ చేస్తున్న కుట్రలను ప్రతి పౌరుడు గమనించాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

## విశాఖలో జిజిసి ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటుకు ఒప్పందం!

### 10వేల ఉద్యోగాలు కల్పించేలా ఎఎన్ఎస్ఆర్ సంస్థతో మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంఒయు

**విజయవాడ, జులై8, ప్రభాతవార్తప్రతినిధి:** గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ (జిసిసి ) స్థాపన, నిర్వహణలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న ఎఎన్ఎస్ఆర్ సంస్థ విశాఖపట్నంలో బిదిద్బి కోసం ఒక ప్రత్యేకమైన ఇన్నోవేషన్ క్యాంపస్‌ను స్థాపించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం (ఎంఒయు)పై సంతకం చేసింది. రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఈ మేరకు కుదిరిన ఒప్పందం ప్రకారం ఎఎన్ఎస్ఆర్ సంస్థ మధురవాడ ఐటి క్లస్టర్‌లో అత్యాధునిక జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టనుంది. ఈ క్యాంపస్ ద్వారా రాబోయే ఐదు సంవత్సరాల్లో 10వేలమందికి పైగా ఉద్యోగాలు కల్పించనుంది. ఆంధ్రప్రదేశ్‌లోని అత్యుత్తమ ప్రతిభ గల పర్యావరణ వ్యవస్థను ఉపయోగించుకోవడంలో ప్రపంచస్థాయి సంస్థలకు తివిళిళి మద్దతునిస్తుంది. తివిళిళి సంస్థ సిఇఒ లలిత్ అహూజా మాట్లాడుతూ... ప్రపంచస్థాయి ప్రతిభ, బలమైన మౌలిక సదుపాయాలు, విజనరీ లీడర్ షిప్ మేలు కలయికగా ఉన్న విశాఖ మహానగరం అద్భుతాలను సృష్టిస్తుంది, విశాఖలో తాము ఏర్పాటుచేసే ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రపంచస్థాయి ప్రతిష్టాత్మక సంస్థలకు గమ్యస్థానంగా మారబోతోందని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... రాబోయే నాలుగేళ్లలో ఎపిలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది మా లక్ష్యం, ఇందులో ఐటి, జిసిసి రంగాల్లోనే 5లక్షల ఉద్యోగాలు కల్పించబోతున్నాం. ఇందుకోసం విశాఖ మహానగరం నుంచే మా ప్రయాణం ప్రారంభించాం. దీనిని మేం టార్గెట్ గా మాత్రమేగాక ఒక ఉద్యమంలా స్వీకరించాం. బెంగుళూరు, గోవా నగరాల మేలు కలయిక విశాఖ నగరం. వ్యాపారానికి అనుకూలమైన నగరంగానే గాక ప్రతిభను ఆకర్షించే ప్రాంతంగా విశాఖను తయారుచేయాలన్నది మా విధానం. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. మా ఆర్థిక వృద్ధి వ్యూహంలో జిసిసిలదే కీలకపాత్ర, కొద్దినెలల్లోనే మేము ఈ రంగంలో గ్లోబల్ ప్లేయర్లను ఆకర్షించడం మా తొలి విజయం. జిసిసిలను స్ట్రాటజిక్ హబ్ లుగా మార్చేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టాం. ఇందులో భాగంగా టిసిఎస్, కాగ్నిజెంట్‌లకు ఎకరా 99 పైసలకే భూములను కేటాయించా మన్నారు.

## శ్రీవారి 'పుస్తకప్రసాదం'!

>> సనాతన ధర్మంయొక్క ప్రాధాన్యత, శ్రీవారి వైభవం, హిందూ సాంప్రదాయం, మహాపురుషుల చరిత్రకు సంబంధించిన పుస్తకాలను ముద్రించిన టిటిడి పంపిణీ చేయబోతోంది. అలాగే తిరుమలకొండపై వైకుంఠం క్యూకాంప్లెక్స్ లలోని కంపార్టుమెంట్లలో స్వామివారి దర్శనంకోసం వేచివుండే భక్తులకు నిరంత రంగా పుస్తకాలను వితరణచేయనున్నారు. పుస్తకప్రసాదంగా 1.శ్రీవేంకటేశ్వరవైభవం, 2.విష్ణు సహస్ర నామం, 3.వేంకటేశ్వర సుప్రభాతం, 4.భజగోవిందం, 5.లలితా సహస్రనామం, 6.శివస్తోత్రం, 7.భగవ ద్గీత, 8.మహనీయులుచరిత్ర తదితరపుస్తకాలను చైర్మన్ నాయుడు ధర్మప్రచారపరిషత్ అధికారులకు అందజేశారు.

## మరో 6 నెలల్లోనే క్వాంటమ్ వ్యాలీ

>> వైపు చూస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయం. టిసిఎస్, ఐబిఎం, ఎల్ అండ్ టి వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో దేశంలోనే తొలిసారిగా ఎపి రాజధాని అమరావతిలో మరో ఆరునెలల్లోనే క్వాంటమ్ వ్యాలీ ఆవిష్కృతం కాబోతోంది. ఇది భారత్ సాంకేతిక విప్లవంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుంది. విశాఖ మహానగరం ఐటి హబ్‌గా తయారవుతోంది. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ప్రస్తుతం ఎపిలో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు అమలు చేస్తున్నాం. దేశంలో మరే రాష్ట్రం ఇవ్వని విధంగా రాయితీలు అందజేస్తున్నాం. అధునాతన సాంకేతికతలకు నిలయంగా మారుతున్న ఎపిలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. ఈ రోడ్ షోలో లోవ్స్ ఇండియా ఎండి అంకుర్ మిట్టల్, రోల్స్ రాయ్స్ వైస్ ప్రెసిడెంట్ హరిహరన్ గణేశన్, శాక్స్ గ్లోబల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మధు నటేశన్, జెసి పెన్నీ ఇండియా ఎండి కౌశిక్ దాస్, లులూ లెమన్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ మైసూర్, డెల్టా ఎయిర్ లైన్స్ డైరక్టర్ సైఫ్ అహమ్మద్ షరీఫ్, విక్టోరియా సీక్రెట్ వైస్ ప్రెసిడెంట్ వసుధారిణి శ్రీనివాసన్, నసుని ఇండియా సీనియర్ డైరక్టర్ పెద్దరెడ్డెప్ప, ఎఎన్ జె సిఎఫ్ఓ కవితా రమేష్, ఆస్ట్రల్ ల్యాబ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శివానంద ఆర్. కోటేశ్వర్, జాగ్వర్ ల్యాండ్ రోవర్ సిఇఒ లలితా ఇంద్రకంటి, ఐటి శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు.

## 4 లక్షల మంది రాక

>> అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. కోర్కెలు తీరిన వారు రొట్టెలను వదలడం. కోర్కెలతో వచ్చిన వారు ఆ రొట్టెలను స్వీకరించడం వంటి దృశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. ఉద్యోగం వివాహం సంతాన రొట్టెల కు డిమాండ్ పెరిగింది. జిల్లా యంత్రాంగం పటిష్టంగా చేపట్టిన ఏర్పాట్ల పట్ల సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దర్గా ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, క్యూలైన్లు సజావుగా సాగేలా, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్ కంట్రోల్ రూం 24 గంటలూ అనౌన్స్‌మెంట్ చేస్తూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. తప్పిపోయిన చిన్నారులను, వృద్ధులను వెంటనే సంబంధికులకు అప్పగిస్తున్నారు. భక్తులు పోగొట్టుకున్న పర్సులను అందిస్తున్నారు. ఈ మూడు రోజుల్లో సుమారు 100 మందికి పైగా తప్పిపోయిన వారిని గుర్తించి వారి సంబంధికులను అప్పగించారు. దీంతో పోలీసు కంట్రోల్ రూం సేవలను అందరూ శభాష్ అని మెచ్చుకుంటున్నారు.

## కార్పొరేషన్ ఏర్పాటు

>> ఏర్పాటు తర్వాత రూ.80 వేల కోట్లతో పునర్వ్యస్థీకరించిన జల్‌జీవన్ పనులకు కేంద్రం నుంచి ఆమోదం వచ్చేలోపు గత ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం కేటాయించిన రూ.26 వేల కోట్లలో మిగిలిపోయిన రూ.22 వేల కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా రూ.13 వేల కోట్లతో సింగిల్, మల్టీ విలేజ్ తాగునీటి పథకాల పనులకు ఇటీవల టెండర్లు పిలిపి కాంట్రాక్టు ఏజెన్సీలను ఖరారు చేసింది. మరో రూ.9 వేల కోట్ల పనులకు ఇంకా టెండర్లు పిలవాల్సి ఉంది. ఇప్పుడీ పనుల్లో ముందడుగు పడాలంటే రాష్ట్ర ప్రభుత్వం వాటాకింద రూ.11 వేల కోట్లు మొదట సమకూర్చాలి. అప్పుడు గానీ కేంద్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదలయ్యే అవకాశంలేదు. ఈ నేపథ్యంలోనే కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి బ్యాంకులనుంచి నిధులు సమీకరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ నిర్ణయించింది. దీనికి రాష్ట్ర ఆర్థికశాఖ కూడా అనుమతి ఇవ్వడంతో మంత్రివర్గం ఆమోదం కోసం ప్రతిపాదిస్తున్నారు. జల్‌జీవన్‌మిషన్ రుణం మంజూరు చేసేందుకు రెండు, మూడు జాతీయ బ్యాంకులు ముందుకొచ్చాయి. వడ్డీ వాయిదాల చెల్లింపు తదితర అంశాల్లో తుది నిర్ణయం తీసుకోవలసి ఉందని తెలుస్తోంది. వైఎస్సార్సీ హయాంలో కేంద్ర ప్రభుత్వం రూ.26వేల కోట్లకు పైగా విలువైన జల్‌జీవన్ ప్రాజెక్టులు మంజూరు చేసింది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50% చొప్పున నిధులు సమకూర్చాలన్నది ఒప్పందం. అయితే జగన్ ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు సమకూర్చని కారణంగా కేంద్రం కేటాయించిన నిధుల్లో నుంచి రూ.4 వేల కోట్లకు మించిఖర్చు చేయలేకపోయారు. దాంతో చేసిన కొద్దిపాటి పనులూ ప్రయోజనం లేకుండా పోయాయి. నీటి లభ్యత లేకుండానే గ్రామాల్లో ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇవ్వడంతో అవి అలంకారప్రాయంగా మిగిలాయి. ఈ నేపథ్యంలోనే సమీపంలోని నదులు, జలాశయాలు నుంచి నీరు సేకరించి ప్రజలకు అన్ని సీజన్లలోనూ కుళాయిల ద్వారా నీరు అందించేలా కూటమి ప్రభుత్వం జలజీవన్ పనులను పునర్వ్యవస్థీకరించింది. ప్రతి ఇంటికి తమ ప్రభుత్వం మంచినీటిని అందిస్తుందని ఇప్పటికే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేసారు.

3rd VJA .qxd:09-07Pg3exHMNWJQEC.qxd 01/01/01 10:22 AM Page 1



# నిబంధనలు అతిక్రమిస్తే కేసులు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ మణికంఠ చందోలు

## - వైఎస్ జగన్ పర్యటనపై ఆంక్షలు - ఎస్పీ మణికంఠ చందోలు

**బంగారుపాళ్యం, జులై 8 ప్రభాతవార్త:** మామిడి రైతులను పరామర్శించడానికి బుధవారం ఉదయం మాజీ సిఎం, వైకాపా అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బంగారుపాళ్యంకు వస్తున్నారని ఎస్పీ మణికంఠ చందోలు అన్నారు. నిబంధనల ప్రకారం వైఎస్ జగన్ పర్యటన కొనసాగాలని, నిబంధనలు అతిక్రమిస్తే కేసులు పెడ్తామని ఎస్పీ స్పష్టం చేశారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వైఎస్ జగన్ పర్యటనపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల మేరకు వైఎస్ జగన్ పర్యటన బంగారుపాళ్యంలో కొనసాగేలా వైకాపా నాయకులు, కార్యకర్తలు చూడాలన్నారు. నిర్ణయించిన ప్రదేశాల వరకే వైఎస్ జగన్‌కు ప్రభుత్వం పరంగా అనుమతి వుందని, ఇష్టానుసారంగా ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించడానికి అనుమతులు లేవన్నారు. ప్రభుత్వ అనుమతులను బేఖాతరు చేసి ఇష్టానుసారంగా ర్యాలీలు చేపడితే చట్టపరంగా పోలీసు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి కొత్తపల్లి వద్ద వైఎస్ జగన్ పర్యటన కోసం హెలిప్యాడ్ ఏర్పాటు చేశారని, అక్కడి నుండి రోడ్డు మార్గంలో తిమ్మోజిపల్లి-నలగాంపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి మాధవనగర్ మీదుగా వ్యవసాయ మార్కెట్ యార్డుకు వైఎస్ జగన్ చేరుకోవాల్సి వుందన్నారు. అలా కాకుండా ర్యాలీలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే వైఎస్ జగన్ పర్యటనకు వివిధ వాహనాల్లో జన సమీకరణ చేయరాదని, వైఎస్ జగన్ పర్యటనకు కేవలం 500 మందికి మాత్రమే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. హెలిప్యాడ్ వద్ద 30 మందికి మాత్రమే అనుమతులు వున్నాయని చెప్పారు. మార్కెట్ యార్డుకు చేరుకున్న వైఎస్ జగన్ మామిడి రైతులతో ముఖాముఖి చర్చించి వారి సమస్యలను తెలుసుకోవచ్చునని చెప్పారు. అలాగే వైఎస్ జగన్ పర్యటించే రోడ్డు మార్గంలో కొందరు మామిడికాయల కుప్పలు వేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలపడానికి ప్రయత్నిస్తే వారిపై పోలీసు కేసులతో పాటు రౌడీ షీట్లు నమోదు చేస్తామని హెచ్చరించారు. వైఎస్ జగన్ పర్యటన కోసం 500 మందితో పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పలమనేరు డిఎస్పీ ప్రభాకర్, బంగారుపాళ్యం సిఐ కత్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై నల్లపురెడ్డి వ్యాఖ్యలు అభ్యంతరకరం : డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,జులై 8,ప్రభాతవార్త ప్రతినిధి:** నెల్లూరు జిల్లా కోవూరు ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైకాంగ్రెస్‌పార్టీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తీవ్రంగా ఖండించారు. ఎంఎల్ఏ ప్రశాంతిరెడ్డిపై నల్లపు రెడ్డి కొన్ని వివాదస్పద వ్యాఖ్యలు చేసారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం పవన్"ఎక్స్' సామాజిక మాధ్యమం వేదిక తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైకాంగ్రెస్ నాయకుల్లో రాను.రాను విలువలు దిగజారుతున్నా యన్నారు. మహిళలపై సభ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డి మహిళల వ్యక్తిత్వాన్ని అవహేళన చేస్తూ కించపరిచేలా మాట్లాడారని మండిపడ్డారు. 'మహిళలపై అసభ్యకరంగా మాట్లాడటం వైకాంగ్రెస్‌పార్టీ నేతలకు అల వాటుగా మారింది. ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకర మైనవి. వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేస్తారా? మహిళలను కించపర చడాన్ని ప్రజాస్వామికవాదులంతా ఖండించాలి. మహిళల గౌరవానికి భంగం కల్గిస్తే చట్టప్రకారం చర్యలుంటాయి. శాసనసభలోనూ ఇలాంటి వ్యాఖ్యలే చేయడంతో ప్రజలు సరైన తీర్పు ఇచ్చారు. మహిళా సమాజం మరోసారి ఆ పార్టీకి తగిన విధంగా సమాధానం చెబుతుంది' అని వ్యాఖ్యానించారు.

# తిరుమల సమాచారం

## కవచ సమర్పణతో ముగిసిన గోవిందరాజుని జ్యేష్టాభిషేకాలు

**తిరుమల, జూలై 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యం లోని తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయంలో ఉత్సవమూ ర్తులకు జరిపించిన జ్యేష్టాభిషేకాలు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా ముగిశాయి. చివరిరోజు ఉత్సవ మూర్తులకు కవచసమర్పణతో భక్తు లకు దర్శనమిచ్చారు. ఉదయం ఆల యంలో నిత్యకైంకర్యాలు ముగిసిన



తరువాత ఆలయంలోని కల్యాణమండపంలో శ్రీదేవిభూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు ఆలయ అర్చకులు వేదోక్తంగా శతకలశస్నపనం, మహాశాంతిహోమం, తిరుమంజనం, సమర్పణ, కవచప్రతిష్ట, ఆరగింపు,అక్షతారోహణం నిర్వహించి బ్రహ్మఘోష వినిపించారు. ఆ తరువాత శాత్తుమొర, ఆస్థానం వేడుకగా జరిగాంది. మధ్యాహ్నం స్వామిఅమ్మవార్లకు కవచ సమర్పణ చేశారు. అంతకుముందు పాలు,పెరుగు, తేనె,చందనం, కొబ్బరిజలంతో ,పండ్లరసాలతో ఉత్సవర్లను అభిషేకించారు. సాయంత్రం ఉభయనాంచారులతో కలసి గోవిందరాజస్వామి ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగి భక్తులకు అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఓ విఆర్ శాంతి, ఏఇఓ మునికృష్ణారెడ్డి, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# పాల ట్యాంకర్‌ను ఢీ కొట్టిన కారు, తల్లి, కుమారుడు మృతి .. మరొకరికి పరిస్థితి విషమం

**చంద్రగిరి, జూలై 8 ప్రభాతవార్త:** పాల ట్యాంకర్‌ను కారు ఢీ కొట్టిన ప్రమాదంలో తల్లి తనయుడు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా వున్నది. తిరుపతి జిల్లా చంద్రగిరి మండల పరిధిలోని తొండవాడ వద్ద మంగళవారం ముందు వెళుతున్న పాల ట్యాంకర్‌ను కారు ఢీకొట్టింది. విజయవాడకు చెందిన కోటేశ్వర్ రావు తన భార్య పద్మావతి, అక్క హేమలత, కుమారుడు జస్వంత్ సాయితో కలసి తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చారు. తిరుమల శ్రీవారి దర్శనం ముగించుకుని తమిళనాడులోని తిరువణ్ణామలై (అరుణాచలం) వెళుతుండగా తొండవాడ వద్ద ప్రమాదవశాత్తూ ముందు వెళుతున్న వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన కోటేశ్వర్ రావు భార్య పద్మావతి (38) అక్కడికక్కడే మృతి చెందినది. తీవ్రంగా గాయపడిన జస్వంత్ సాయిని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. అదేవిధంగా హేమలత పరిస్థితి విషమంగా వున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం దెబ్బతినగా, డ్రైవింగ్ సీట్‌లో వున్న కోటేశ్వర్ రావుకు ఎయిర్ బెలూన్ ఓపెన్ కావడంతో ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడ్డారు. కాగా కోటేశ్వర్ రావు విజయవాడలోని చిట్టినగర్, పెనుబాక వారి వీధికి చెందిన వారుగా గుర్తించారు. సమాచారం అందుకున్న ఇన్‌చార్జ్ సిఐ ఇమ్రాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## సిఆర్డిఏ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

**విజయవాడ,జూలై 8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజారాజధాని అమరావతిలో ఏపీ సిఆర్డిఏ సౌజన్యంతో బసవతారకం ఇండో అమెరికన్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దాంతో పాటు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు జరగనున్నాయి. ఈ మేరకు సిఆర్డిఏ ఒక ప్రకటన జారీ చేసింది. ఈ నెల 10వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు తుళ్లూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో, ఈ నెల 11వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు యర్రబాలెంలోని అర్బన్ హెల్త్ సెంటర్(గీబీది) లో ఈ శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ శిబిరాలలో బసవతారకం ఇండో అమెరికన్ ఆసుపత్రికి చెందిన అనుభవజ్ఞులైన వైద్య బృందం మరియు సిబ్బంది సేవలందిస్తుంది. కావున అమరావతి పరిసర ప్రాంతవాసులు ఈ శిబిరానికి హాజరై వైద్య బృందం సేవలను వినియోగించుకోవలసినదిగా విజ్ఞప్తి చేసింది

## భక్తులకు మంచి సేవలుఅందుతున్నాయి తెలంగాణ ఎస్సీ, ఎస్టీకమిషన్ ఛైర్మన్

**తిరుమల,జూలై 8ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని, ప్రజలంతా అన్ని విధాలా సంతో షంగా ఉన్నారని తెలంగాణ ఎస్సీ ఎస్టీకమిషన్ ఛైర్మన్ బక్కివెంకటయయ్య, సభ్యులు నవీన్, రాంబాబునాయుడు, దేవి తెలిపారు. తిరుమ లేశుని దర్శనాలలో తెలంగాణ ప్రజలకు టిటిడి మంచి అవకాశం కల్పించి దేవుని దర్శనాలు చేయి స్తుండటం అభినందనీయమన్నారు. రెండు తెలుగురాష్ట్రాలు అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖసంతోషాలతోఉండాలని దేవుని ప్రార్థించినట్లు వెంకటయ్య తెలిపారు. సభ్యులతో కలసి ఆయన తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకు న్నారు. స్వామివారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# భక్తుల అభిప్రాయాలకు మరింత ప్రాధాన్యత

## - సాంకేతికత సహాయంతో సకాలంలో శ్రీవారి దర్శనం - కదిలిన టిటిడి యంత్రాంగం

**తిరుమల, జూలై 8ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదమొక్కులవాడా గోవిందా...అనాధరక్షక గోవింద నినాదాలతో తిరుమలకు చేరుకుంటున్న సామాన్యభక్తులకు సాంకేతికత సాయంతో నిర్ధేశించిన సమయానికి దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు సూచించారు. తిరుమలేశుని దర్శనార్థం టిటిడి జారీచేస్తున్న పలు రకాల దర్శనాల్లో సర్వదర్శనం, సమయ నిర్దేశిత దర్శనం(ఎస్ఎస్‌డి),ప్రత్యేక ప్రవేశ దర్శనం(ఎస్ఇడి) దివ్యదర్శనం మార్గాల ద్వారా తిరుమలకు భక్తులు వస్తుంటారని, ఆయా భక్తులకు సాంకేతికత (టెక్నాలజీ)సాయంతో సకాలంలో దర్శనం చేయించడంపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మంగళవారం "వార్త" పత్రిక ప్రధానపేజీలోఅభిప్రాయసేకరణతో రుమలలో మెరుగైన సేవలు -తిరుమలేశుని దర్శనంలో మార్పులు రావాలి"అనే కథనంపై టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్పందించారు. భక్తుల సమస్యలు, వారి అభిప్రాయాలను టిటిడి అధికారులకు ప్రత్యక్షంగా తెలుసుకున్న అనుభూతి కలిగించిన 'వార్త'పత్రిక అంశంపై మంగళవారం ఇఒ ,అదనపు ఇఒ ఇతర ముఖ్య అధికారులతో సమావేశమయ్యారు. టిటిడిలో ఐటి విభాగం నిర్వహణలో కీలకంగా ఉన్న టిసిఎస్ ప్రతినిధులు, ఐటి అధికారులతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. తిరుమలకు వచ్చిన భక్తులు దేవదేవుని దర్శనానికి క్యూలైన్లలో చేరుకున్నప్పటి నుండి దర్శనం అయ్యేవరకు సాంకేతికత ఉపయోగించి స్వామివారి దర్శనం సులభతరం చేయించే అంశానికి పంబంధించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశంపై నిర్దిష్ట నిర్ణయానికి వచ్చేందుకు టిసిఎస్ ప్రతినిధులు, ఐటి విభాగం ప్రతినిధులు తరచూ సమావేశాలు నిర్వహించి, ప్రణాళికా బద్దంగా చర్యలు చేపట్టాలని కోరారు. టిటిడిలో ఇప్పటివరకు ఉన్న విధానంలో టిటిడి సిబ్బందితో భక్తులను ధృవీకరించడం జరుగుతోందని, సాంకేతిక రంగంలో వేగంగా మారుతున్న మార్పులకు అనుగుణంగా క్యూఆర్ కోడ్, ముఖగుర్తింపు పద్ధతి ద్వారా భక్తులను నిర్ధారించే మరింత సమయాన్ని ఆదాచేసే విషయంపై పరిశీలిం చాలన్నారు. భక్తులు క్యూలైన్లో ప్రవేశించనప్పటి నుండి కంపార్టుమెంట్లలో ఎంతసయం ఉంటున్నారని, క్యూలైన్లలో భక్తులు చేరినప్పటి నుండి శ్రీవారి దర్శనానికి ఎంత సమయం అవుతోందని, ఆలయం నుండి వెలుపలకు రావ డానికి ఎంత సమయం పడుతోందన్నారు.



## అన్యమత ఆచరణ ఆధారాల ఎఫెక్ట్ !

### టిటిడిలో ఎఇఒ రాజశేఖర్‌బాబుపై వేటు

**తిరుమల, జూలై 8ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానంలో హిందూ మతం ఆచరిస్తానని ఉద్యోగంలో చేరి అన్యమత ఆచారాలు, ప్రార్థనలు చేసుకుంటున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి(ఎఇఒ)ఏ.రాజశేఖర్‌బాబుపై టిటిడి వేటువేసింది. ఆయనను సస్పెండ్ చేస్తూ మంగళవారం టిటిడి ఇఒ శ్యామలరావు ఉత్తర్వులిచ్చారు. శ్రీవారి భక్తులు సమర్పిం చుకుంటున్న కానుకల రూపంలో దేవుని ఖజానానుండి జీతాలు తీసుకుని ఆయన ప్రతి ఆదివారం తిరుపతి జిల్లా పుత్తూరులోని స్థానిక చర్చి ప్రార్థనల్లో పాల్గొంటున్నారు. టిటిడికి అందిన సమాచారంతో టిటిడి ఉద్యోగిగా ఉన్న ఆయన సంస్థ ప్రవర్తనానియమావళి పాటించలేదని భావించడమేగాక హిందూ ధార్మికసంస్థకు ప్రాతినిధ్యం వహించే అధికారిగా ఉండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని తేల్చారు. అన్యమత ప్రార్థనల్లో పాల్గొంటున్నారనే ఆరోపణలపై టిటిడి విజిలెన్స్ విచారణ చేపట్టి సమగ్ర నివేదికను, ఇతర ఆధారాలను సేకరించారు. పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం ఆయనపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతోబాటు ఆయనను తక్షణమే సస్పెండ్ చేసినట్లు టిటిడి వెల్లడించింది.

## 11న చిక్ జాజూర్ ప్యాసింజర్ రద్దు

**గుంతకల్లు రైల్వే, జూలై 8,ప్రభాతవార్త** గుంతకల్లు-చిక్ జాజూర్-గుంతకల్లు మధ్య తిరిగే పాసింజర్‌తో పాటు తిరుపతి-కదిరి దేవరపల్లి- తిరుపతి మధ్య తిరిగే పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 11న రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే, హుబ్లీ డివిజన్ పరిధిలోని సోమలాపురం- రాయ దుర్గంల మధ్య కి.మీ 38.803వద్ద కొత్తగా ఏర్పాటు చేస్తున్న బడ్నాహాళ్ళు క్రాసింగ్ స్టేషన్‌లో ఈ నెల 11న ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు యుద్ధ ప్రాతిపదికన ఇంజనీరింగ్ పనులు చేపట నున న్నందున ఈ నెల 11న గుంతకల్లు-చిక్ జాజూర్-గుంతకల్లు పాసింజర్ రైలు సర్వీసులతో పాటు ఈ నెల 10న తిరుపతి నుంచి కదిరిదేవరపల్లికి బయలుదేరే నెంబర్ 57405పాసింజర్ రైలును ఈ నెల 11న గుంతకల్లు వరకు మాత్రమే నడుపుతున్నట్లు తెలిపారు. 57405/06 గుంతకల్లు-కదిరిదేవరపల్లి- గుంతకల్లు మధ్య తిరిగే 57405/06 రైలుసర్వీసులను పాక్షికంగా రద్దు చేయడంతో ఈ రైళ్లు ఈ నెల 11న గుంతకల్లు-తిరుపతి-గుంతకల్లు మధ్య మాత్రమే రాకపోకలు సాగిస్తాయి.

## తిరుమలలో డిజిటల్ చెల్లింపులు సులభతరం చేయాలి

### - కౌంటర్‌ల తనిఖీల్లో ఇఒ శ్యామలరావు

**తిరుమల,జూలై 8ప్రభాత వార్తప్రతినిధి:** దేశ విదేశాల నుండి దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం వస్తున్న భక్తులకు సౌకర్యవంతంగా సేవలందుకునే విషయంలో డిజిటల్ చెల్లింపులు అమల య్యేలా చూడాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. ఆలయానికి ఎదు రుగాఉన్న బంగారు.వెండి డాలర్ల విక్రయ కేంద్రాల్లోని కౌంటర్లలో జరుగుతున్న అమ్మకాలు, భక్తులు డిజిటల్ చెల్లింపులను ఆయన పరిశీలించారు. డిజిటల్ చెల్లింపులను టిటిడి పెద్దఎత్తునప్రోత్సాహమిస్తోందని, ఈ చెల్లింపులు భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఆలయానికి ఎదురుగా ఉన్న కొబ్బరికాయల కౌంటర్‌వద్ద డిజిటల్ చెల్లింపులకు నెట్‌వర్క్ సక్రమంగా లేదనే ఫిర్యాదుఅఉఉన్నాయన్నారు. దీన్ని సరిచేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవికి ఆదేశించారు. డాలర్ల విక్రయ కౌంటర్ వద్ద భక్తులు సాఫీగా,సులభంగా కొనుగోలుచేసేలా చూడాలన్నారు. తిరుమలకు వచ్చిన భక్తుల రద్దీ పెరిగిన సమయంలో సేవలను సులభంగా అందించాలని ఇఒ శ్యామలరావు అధి కారులను ఆదేశించారు. తిరుమలలో లడ్డూవితరణశాలతోబాటు ఆలయానికి ఎదురుగా ఉన్న బం గారు. వెండి డాలర్ల విక్రయాలు కేంద్రాన్ని, అగరబత్తీలు, పుస్తకవిక్రయ కేంద్రాన్ని ఇఒ తనిఖీ చేశారు. భక్తులకు అందిస్తున్న సేవలు గమనించారు. మెరుగ్గాసేవలందించాలని ఆదేశించారు.



# క్వాష్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

## - ముందస్తు బెయిలు పిటిషన్ దాఖలు - హైకోర్టులో నేడు విచారణ

**విజయవాడ,జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో దాఖలు చేసిన క్వాష పిటీషన్‌ను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి(ఏ39) ఉపసంహరించుకున్నారు. సిఐడీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని, నిందితుల జాబితా నుంచి తన పేరును తొలగించాలని, కేసులో తనను నిందితుడిగా పేర్కొంటూ సాక్షిగా విచారణకు రావాలని దర్యాప్తు అధికారి నోటీసు ఇవ్వడం చెల్లదంటూ హైకోర్టులో మోహిత్‌రెడ్డి క్వాష్ పిటీషన్ దాఖలు చేసారు. ఈ వ్యాజ్యంపై ఇటీవల జరిగిన విచారణలో అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని అతని తరపు సీనియర్ న్యాయవాది పి.నాగేశ్వరారవు అభ్యర్థించగా, ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డి నిరాకరించారు. అరెస్ట్‌పై ఆందోళన ఉంటే ముందస్తు బెయిలు పిటీషన్ వేసుకోవాలన్నారు. వైకాంగ్రెస్ పార్టీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి కుమారుడు మోహిత్‌రెడ్డి మద్యం కుంభకోణం కేసులో ముందస్తు బెయిలు కోసం హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు.

## ఆంధ్రప్రదేశ్ రియాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టండి :మంత్రి లోకేష్

**విజయవాడ,జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టాలని ప్రెస్టేజ్ గ్రూపు ప్రతినిధులకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. ప్రెస్టేజ్ గ్రూప్ ఛైర్మన్ ఇర్ఫాన్ రజాక్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ జాయాద్ నోమాన్ లతో మంత్రి లోకేష్ బెంగుళూరులో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు పూర్తి అనుకూల వాతావరణం నెలకొని ఉంది, సుమారు రూ.65వేల కోట్ల రూపాయలతో అమరావతి రాజధాని పనులు శరవేగంగా కొనసాగు తున్నాయి, గూగుల్, టిసిఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థల రాకతో విశాఖపట్నం ఐటి హబ్ గా మారుతోంది. రిలయన్స్, రెన్యూ వంటి సంస్థలు రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్, గ్రీన్ ఎనర్జీ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టబోతున్నాయి. ఏడాది కాలంలోనే రాష్ట్రంలో వివిధ సంస్థలు 9.5లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన ఎపి రియాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టండి. ప్లగ్ అండ్ ప్లే మోడల్ ప్రిబిల్ట్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సహకారం అందించాలని లోకేష్ విజ్ఞప్తిచేశారు దేశంలో ప్రఖ్యాత రియల్ ఎస్టేట్ డెవలపర్స్ కంపెనీల్లో ప్రెస్టేజ్ గ్రూప్ ఒకటి. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కొచ్చి, ముంబై, మంగళూరు, గోవా, ఢిల్లీవిదిళి సహా 13 ప్రధాన భారతీయ నగరాల్లో ప్రెస్టేజ్ గ్రూప్ బలమైన ఉనికిని కలిగి ఉంది. ఈ కంపెనీ సుమారు 180 మిలియన్ చదరపు అడుగుల అభివృద్ధి చెందిన ప్రాంతాన్ని కవర్ చేస్తూ 350 కి పైగా ప్రాజెక్టులను పూర్తి చేసింది. ప్రస్తుతం 56 ప్రాజెక్టులు భవిష్యత్ అభివృద్ధికి పైప్ లైన్ లో ఉన్నాయి. భారతదేశంలో సీఆర్ఐఎస్ఐఎల్ డిఎ 1+ రేటింగ్‌ను అందుకున్న ఏకైక రియల్ ఎస్టేట్ డెవలపర్ సంస్థ ప్రెస్టీజ్. మంత్రి లోకేష్ వినతిపై ప్రెస్టేజ్ ఛైర్మన్ ఇర్ఫాన్ రజాక్ స్పందిస్తూ... ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.

# హైదరాబాదులో వైయస్సార్ మెమోరియల్ ఏర్పాటు చేయాలి

## కోట్ల మంది జీవితాలలో వెలుగు నింపిన వైయస్సార్, సోనియా, రాహుల్, రేవంత్ లకు లేఖల ద్వారా విజ్ఞపి : ఎపి పిసిసి చీఫ్ వైయస్ షర్మిలా రెడ్డి

**పులివెందుల,జూలై 8,ప్రభాత వార్త:** హైదరాబాద్ లో వైయస్సార్ అభిమానుల కోసం వైయస్సార్ మెమోరియల్ పార్క్ ఏర్పాటు చేయాలని ఏపీ సీపీపీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి కోరారు.మహానేత వైయస్సార్ 76 వ జయంతి సందర్భంగా ఇడుపుల పాయలోని వైయస్సార్ సమాధి వద్ద ఆమె కాంగ్రెస్ నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్ షర్మిల మీడియా తో మాట్లాడుతూ వైయస్సార్ ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్య మంత్రిగా రెండు సార్లు పని చేశారనీ రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కీలకమయ్యారు అని, పరిపాలన, పథకాలతో కోట్ల మందిని అభిమానులుగా చేసుకున్నారు అని ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్, జలయజ్ఞం లాంటి పథకాలు మార్క్ పథకాలను ఆయన ప్రవేశ పెట్టారని,మాట తప్పక పోవడం ,మడిమ తిప్పక పోవడం ఆయన నైజం అని అందుకే వైయస్సార్ చనిపోతే ఆయన వెనకాలే 700 మంది ప్రాణాలు వదిలారనీ వైయస్సార్ మరణం తరువాత అభిమానులు ఆకాంక్ష కోసం హైదరాబాద్ లో మెమోరియల్ పార్క్ ఏర్పాటు కలగానే మిగిలింది అన్నారు. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది అని అందుకే సోనియాగాంధీ,రాహుల్ లకు , సీఎం రేవంత్ రెడ్డి లకులేఖ ద్వారా హైదరాబాద్ లో మెమోరియల్ ఉండాలని విజ్ఞప్తి చేశా అన్నారు. వైయస్సార్ జయంతులకు, వర్ధంతులకు అభిమానులు నివాళులు అర్పించేందుకు మెమోరియల్ పార్క్ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్ విజయమ్మ,పి సి సి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసి రెడ్డి, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి ప్రొద్దుటూరు నియోజకవర్గం సమన్వయకర్త ఇర్ఫాన్, అలాగే జమ్మలమడుగు మరియు కమలాపురం మరియు మదనపల్లి, పీలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## భగవంతుని ఆశీస్సులు అందరికీ ఉండాలి

### - రేమాండ్స్‌అధినేత గౌతమ్‌సింఘానియా

**తిరుమల,జూలై 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో సేవాకార్యక్రమాలకు శక్తిని చ్చారని, దేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు రేమాండ్స్ అధినేత గౌతమ్ సింఘా నియా తెలిపారు. తిరుమలలో టిటిడి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

సాంస్కృతిక మంత్రిత్వశాఖ
భారత ప్రభుత్వం

**టెండరు ప్రకటన**

పనియొక్క పరిధిలో ప్రత్యేకంగా సూచించబడిన ఇతర కర్తవ్యాలతో సహా వినియోగ - స్నేహపూరిత డిజిటల్ పదిలంగా వుండే చోట మరియు వెబ్-కమ్-మొబైల్ అప్లికేషన్‌తో డిజిటల్ డేటా స్టోరేజ్ నిమిత్తం సమగ్ర సొల్యూషన్ కొరకు RFP.

సాంస్కృతిక మంత్రిత్వశాఖ అధికారయుత వెబ్‌సైట్ indiaculture.gov.in మరియు సెంట్రల్ పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్: eprocure.gov.in/eprocure/app నుండి టెండర్ డాక్యుమెంట్‌లు డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.

బిడ్ దాఖలు కొరకు చివరి తేదీ: 28వ జూలై 2025

cbc 09101/11/0009/2526

వార్త

ప్రతి మనిషి ఎంత గొప్పవాడైనప్పటికీ, అతని మెదడుకున్న శక్తిలో శతకోటి భాగం కూడా తన జీవిత కాలంలో ఉపయోగించుకోలేడనేది యథార్థం.

-ఎన్. దుబినిన్

# వారసుడెవరు?

కుటుంబ వ్యవస్థలో ఔరసపుత్రుడే వారసుడిగా మనగలుగుతాడు. సామాజిక వ్యవస్థలోమాత్రం ఒకరి ఆశయాలు ఆకాంక్షలను ముందుకు తీసు కెళ్లగలిగినవాడే వారసుడు కాగలుగుతాడు. అలాంటి అంశాలలో సరైన వారసుడిని ఎంపికచేయడంలో నిబద్ధత కలిగినవారు దొరకడం దుర్లభం. తొంభైయేళ్లు నిండిన దలైలామా మరో 30,40 ఏళ్ల ప్రజాసేవలో ఉండాలని ఆకాంక్షిస్తున్నా వారసునికోసం అన్వేషణ తప్పలేదు. టిబెట్ బౌద్ధమత గురు దలైలామా ఇప్పటికే వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని ప్రకటించారు. బుద్ధుడి బోధనల వ్యాప్తికి విశేషకృషి చేస్తున్న ఆయన 15వ దలైలామా ఎంపిక గురించి ప్రస్తావించగానే భారత్, చైనాల మధ్య ఈ ఎంపిక ప్రక్రియ తమదంటే తమదన్నట్లుగా వాదించుకుంటున్నారు. కరుణ, జాలి కలిగిన సుహృదయంతో జీవించగలిగితే మనశ్శాంతిని పొందగలమని మనసా, వాచా, కర్మణా, ఆయన విశ్వసిస్తారు. టిబెటన్ బౌద్ధానికి దలైలామాయే గురువు. హిమాలయ పరిసర ప్రాంతాల్లో టిబెటన్ బౌద్ధం బాగావ్యాపించి ఉంది. స్థానిక సంస్కృతీ, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ఆకళింపు చేసుకోవడం ద్వారా టిబెటన్ బౌద్ధం రూపుదిద్దుకొంది. బుద్ధుడు బోధించిన తత్వాలను విస్తృత ప్రాతిపదిక మీద జనబాహుళ్యానికి దగ్గర చేయడమే లక్ష్యంగా పర్వతసానువుల్లో దలైలామా నేతృత్వంలో బౌద్ధమత వ్యాప్తి జరుగుతోంది. టిబెట్‌ను పాలించిన ఎంతో శక్తివంతమైన మంగోళులు సైతం దలైలామా పీఠాధిపత్యాన్ని గౌరవించేవారు. ప్రస్తుత దలైలామా ఎంపిక సమయంలో అప్పటి చైనా ప్రభుత్వం తగినంత ప్రాధాన్యత నివ్వలేదు. టిబెట్ తమ ఆధిపత్యం నుంచిఎక్కడ జారిపోతుందోనని ఆనాటి చైనా పాలకులు దలైలామాను ఇబ్బందుల పాలు చేసినా జంకలేదు. గొంకు లేకుండా నిబ్బరంగా నిలబడ్డారు. 1959లో దలైలామా ఎంపికను చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం చిక్కుల పాల్జేసింది. సాధారణంగానైతే ప్రతిపాదిత పేర్లను ఓ బంగారు పాత్రలో వేసి లాటరీ తీయడంద్వారా ఎన్నుకోవడం ఆనవాయితీ. తమ అనుమతి పర్యవేక్షణ లేకుండా పీఠాధిపతిని ఎన్నుకోరాదని చైనా లింకుపెట్టింది. లేకుంటే తొలగించే అధికారాన్ని చేజిక్కించుకుంది. ప్రస్తుత దలైలామా విషయంలో అభద్రతా భావం ఏర్పడిన చైనా ప్రభుత్వం 66ఏళ్ల క్రితం ఆయనను అపహరించాలని వ్యూహం పన్నగా టిబెట్‌లో తిరుగుబాటు జరిగింది. ఎంతోమంది టిబెటన్లు ఊచకోతకు గురయ్యారు. అదే సమయంలో టిబెటన్లు దలైలామాను మిలటరీ సైనికుడిలా మారు వేషంలో భారత్‌కు పంపేశారు. చాలామంది టిబెటన్లకు భారత్ ఆశ్రయమిచ్చింది. టిబెట్ విషయంలో దలైలామా చైనాకు కొరకరాని కొయ్యగా మారాడు. భారత్‌లో టిబెట్ శరణార్థులకు ప్రత్యేక పునరావాస కేంద్రాలున్నాయి. వాటికి పలు సౌకర్యాలు కోవాలని భారత ఎంపీలు ఫోరమ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది. దలైలామా 90వ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా వారసుని ఎంపికలో ఆయన అంతరార్థం బయట పడింది. పుట్టిన రోజు వేడుకలు తనకిష్టం లేదని, పలు సమూహాలకు కరుణ, పరోపకారాన్ని గురించి సందేశాలు చేరతాయన్న ఆలోచనలను అభినందించారు. బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో ఉన్న భారత ప్రధాని నరేంద్రమోడీ దలైలామాను అభినందిస్తూ 1.4బిలియన్ల భారతీయుల తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఇదే సమయంలో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో కూడా పుట్టిన రోజు శుభాకాంక్షలు అందచేశారు. ఇవే చైనాకు కంటకప్రాయమయ్యాయి. సరిగ్గా దలైలామా వారసుడి ఎంపిక సమయంలో టిబెటన్ బౌద్ధానికి ఆ బౌద్ధపీఠానికి అందుతున్న ప్రశంసల వెల్లువ నేపథ్యంలో టిబెట్ మీద తమ పట్టు కోల్పోతామన్న ఆందోళన చైనాలో బయలుదేరింది. ఇలా వారసుడి ఎంపికలో భారత్, చైనాలమధ్య వ్యాఖ్యలు, వ్యాఖ్యానాల యుద్ధం మొదలైంది. ఆది నుంచీ దలైలామా టిబెట్‌కు సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్నారని చైనా ఆరోపణ. ఇలా అనుకున్నప్పుడు దలైలామా గుర్తింపు రద్దు చేయచ్చుననే నిబంధన తన వద్దనే ఉంచుకున్న చైనా ప్రభుత్వం అలాంటి ప్రయత్నాలేమీ చేయడం లేదు. కానీ అడుగడుగునా దలైలామాకు ఆటంకాలు ఏర్పరచడమే పనిగాపెట్టుకుంది. దలైలామా వారసుడిని బీజింగ్ ఆమోదించిన పద్ధతుల ప్రకారమే ఎంపిక జరగాలని, టిబెట్ సంబంధిత విషయాల్లో భారత్ జాగ్రత్తగా వ్యవహరించాలని ఇటీవల చైనా విదేశాంగ శాఖహెచ్చరించింది. టిబెటన్ బౌద్ధమతంలో లివింగ్ బుద్ధాపునర్జన్మ 700ఏళ్లకు పైగా కొనసాగుతున్న ఒక చారిత్రిక, సంప్రదాయమని దానిని కొనసాగించే విషయమై నిర్ణయాధికారం దలైలామాకు లేదని భారత్‌లో చైనా రాయబారి జు ఫెయిహాంగ్ వివరించారు. కాగా చైనా చట్టాలు, మతపరమైన ఆచార వ్యవహారాల ప్రకారమే పునర్జన్మ ప్రక్రియ జరుగుతుందని కూడా వారి వాదనలో భాగం. చైనా ఆస్థిత్వ రీత్యా వారి వాదన వారిది. మత విశ్వాసాలు, నమ్మకాలకు సంబంధించిన విషయాల్లో జోక్యం చేసుకునేందుకు భారత ప్రభుత్వం సిద్ధంగా లేదు. పైగా పునర్జన్మ పూర్తిగా మతపరమైన అంశమైనందున ఇతరుల జోక్యం సరికాదంది. మరోపక్క చైనా వ్యాఖ్యలను టిబెట్ ప్రవాస ప్రభుత్వం ఖండిస్తూ టిబెట్ల గుర్తింపును మటుమాయం చేసేందుకు చైనా సాంస్కృతిక మారణహోమానికి పాల్పడుతోందని ప్రవాస ప్రభుత్వ అధ్యక్షుడు పెన్పా త్సెరింగ్ ఆరోపించారు. పుట్టిన రోజు నాటి ప్రసంగంలో దలైలామా సవివరంగా కొన్ని అంశాలను స్పష్టం చేశారు. భారత్‌లో ప్రవాస జీవితం గడుపుతున్నప్పటికీ, తాను స్థాపించిన భారత్ ఆధారిత 'గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్' మాత్రమే తన వారసుడిని ఎంపిక చేయగలదని తేల్చిచెప్పారు.

ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే ఆకాంక్ష మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.



బెర్ట్రండ్ రస్సెల్

బంగారంలోని ప్రతి కణానికి విలువ ఉన్నట్లే జీవితంలోని ప్రతిక్షణానికి విలువ ఉంది.



జార్జి ఎలియట్

# ప్రజావాక్కు



### నత్తనడకన సాగుతున్న రోడ్డు పనులు

హైదరాబాద్ ఘట్కేసర్ నుండి నాగారం వెళ్లే పది కిలోమీటర్లదూరం ఉన్న రోడ్డుపనులు నత్తనడకన సాగడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతూ వున్నారు. గుత్తేదారుపనిప్రారంభించి ఏడాదిగడిచి నెమ్మదిగా పనులు చేస్తుండంతో ఈ రహదారి గుండా వెళ్లే వారు దుమ్ము ధూళితో అవస్థలుపడుతూ వున్నారు. నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులు మృత్యు వాత పడుతూ వున్నారు. వంద ఫీట్స్ వెడల్పుతో రోడ్ ఘట్కేసర్ నుండి యమన్ పేట రాంపల్లి ఎక్స్‌రోడ్ సత్యనారాయణ కాలనీ ఆర్‌ఎల్ నగర్‌మీదుగా నాగారం వెళుతుంది. వివిధ ప్రాంతాలలో ఉద్యోగాలు చేసి వారు కార్మికులు వివిధ పనుల నిమిత్తం వెళ్లే వారు ఆలస్యంగా పోతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు మరమ్మతు పనుల లో వేగం పెంచాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### ఇతర డిపార్ట్మెంట్ జోక్యం తగదు

జులై పదో తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని స్కూళ్ళలో జరుగబోవు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కొరకు లీప్‌యాప్‌లో విట్నెస్ రిజిస్ట్రేషన్ అన్నిస్కూల్స్‌లో చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. విట్నెస్‌గా విద్యాశాఖలో పని చేస్తున్న ఉద్యోగులు కాకుండా వేరే ఏదో ఒక డిపార్ట్ మెంట్‌కు చెందిన ప్రభుత్వ ఉద్యోగిని రిజిస్ట్రేషన్ చెయ్యాలని చెబుతున్నారు. ఈవిట్నెస్‌గా ఉన్న వ్యక్తి సమావేశం రోజున 30 సెకండ్ల వీడియో4 ఫోటోలను అప్లోడ్ చెయ్యాల్సి ఉంటుంది. స్కూళ్లలో జరిగే తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలలో స్కూళ్ళలో వేరే డిపార్ట్మెంట్ వారి జోక్యం తగదు. దీనికి స్కూళ్లలోని టీచర్లనే వాడాలి. దీన్ని పూర్తిగా ప్రభుత్వం విరమించుకోవాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### ఆదాయ మార్గాలను సృష్టించాలి

ఇటీవల కాలంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సంక్షేమ పథకాలకు విపరీతంగా ఖర్చు చేస్తున్నాయి. ఇది దీర్ఘకాలంలో ఆర్థిక అస్థిరతకు దారితీస్తుంది. వీలైనంత త్వరగా ప్రభుత్వాలు సంక్షేమ పథకాలకు కోత విధించి ఆదాయ మార్గాలను సృష్టించాలి. ఉచిత పథకాలను ఎత్తివేసి ఆదాయ మార్గాలను సృష్టించి ఉపాధి అవకాశాలు కల్పించాలి .

- టి.ముత్యం, సిద్దిపేట జిల్లా

### ఫీజు రిఫండ్ పథకం

ప్రైవేటు విద్యాసంస్థలు ఒకపద్ధతిలేకుండా ఇష్టారాజ్యంగా ముందుచూపు లేకుండా ఫీజులు పెంచుతున్నందున మధ్య తరగతి, పేద కుటుంబాలపై భారంగా మారింది. ఒక్కో విద్యార్థి వార్షిక ఫీజు లక్షల్లో వుండగా అడ్మిషన్ ఫీ, ల్యాబ్ ఫీ, యాక్టివిటీచార్జ్, ట్రాన్స్‌పోర్ట్ ఫీవంటి అదనపు ఖర్చులు తల్లిదండ్రుల ఆర్థిక స్థిరత్వాన్ని కుప్పకూలుస్తున్నాయి. ఈనేపథ్యంలో ప్రభుత్వం ఐదుదశలలో చర్యలు చేపట్టాలి. ఫీజు నియంత్రణ సంఘాన్ని జిల్లాల స్థాయికి విస్తరించి, ప్రతి స్కూల్ తమ ఫీజు నిర్మాణాన్ని సంవత్సరంముందే ఆన్‌లైన్‌లో ఉంచే విధానాన్ని తప్పనిసరి చేయాలి. అనుమతి లేకుండా 10శాతం కంటే ఎక్కువ పెంచిన విద్యాసంస్థలపై లైసెన్సు రద్దు వరకు చర్యలు పాటించాలి. పేద విద్యార్థు లకు ఫీజు రీఫండ్ పథకం విస్తరించి, డిబిటి పద్ధతిలో ప్రత్యక్షంగా ఖాతాల్లోజమచేయాలి. పారదర్శకత కోసం మొబైల్‌యాప్ తల్లిదండ్రులు ఫీజుల వివరాలు, ఫిర్యాదులు ఒకే ప్లాట్‌ఫాంలో నమోదు చేసేలా రూపొందించాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### రిటైర్డ్ ఉద్యోగులకు ఆరోగ్య భిక్ష పెట్టండి

పవిత్ర గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో ఉద్భవించినది సింగరేణిబొగ్గుగనుల సిరులతల్లి గోదావరి. తెలంగాణకు సాగు, త్రాగు, పరిశ్రమలకు ఇతరత్రా ఉపయోగపడుతున్న విధంగా సింగరేణి కూడా అదేవిధంగా బృహత్తర విస్తృత స్థాయిలో నిధులు అందించి దాదాపు ప్రతి ఒక్క రంగానికి నిధులు సమకురుస్తూ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతున్నది. ప్రతి సంవత్సరం గణనీయమైన లాభాలుగడుస్తున్నది. కానీ బొగ్గును ఉత్పత్తి చేసి లాభాలు గడించుటకు సర్వశక్తులు ధార పోసిన రిటైర్డ్ ఉద్యోగుల పట్ల సింగరేణి తల్లి కనికరం చూపడం లేదు. వైద్యసౌకర్యాలు అందక ఆచేతన స్థితిలో బతుకుతున్నారు.

- దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

### నిరుపేదలకు పథకాల ఫలాలు అందాలి

ఐర్లాండ్ రాజ్యాంగం నుండి గ్రహించిన ఆదేశికములకు చాలా ప్రాశస్తంఉంది. బహుశా రాజ్యం తనపరిపాలన ఎలా కొనసాగించాలి అనేది అందులోఉంటుంది. కానీ రాజ్యం ఆవైపుగా ప్రయత్నం చేస్తుందా, ఆ దిశగా పోతోందా అన్నదే అసలు ప్రశ్న. నిరుపేదలకు ప్రభుత్వ ఫలాలు అందాలి అని ప్రభుత్వం పథకాలు నిర్దేశన చేస్తుంది. కానీ అమలులో ఆవైపుగా ప్రయాణం చేస్తున్నామ అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.

-భారత అవినాష్, జనగామ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రైతుకు భరోసా కాగితాల్లోనేనా?

**రాష్ట్ర రెవెన్యూ శాఖలు, భూనమోదిత శాఖలు, వ్యవసాయ శాఖల మధ్య సమన్వయంతో రైతుల ఖతా వివరాలు, సాగు స్థితి వంటి సమాచారం కేంద్రానికి అందేలా వ్యవస్థను రూపొందించాలి. అలాగే గ్రామీణ స్థాయిలో పథకం వివరాలపై అవగాహన కల్పించి, అర్హత కలిగిన ప్రతి రైతుకు లబ్ధి చేకూరేలా చూడాలి. ఇన్ని విషయాలపై కేంద్రం తక్షణ నిర్ణయం తీసుకుని పథకాన్ని సమర్థవంతంగా రూపురేఖలు మార్చాలి. మార్గదర్శకాల్లో మార్పులు చేయడం, పథకం లబ్ధిని పెంచడం ద్వారానే నిజమైన రైతు సంక్షేమం సాధ్యమవుతుంది. రైతు ఓటువేస్తాడు -కానీ అంత కంటే ముందు పంట వేస్తాడు. ఆపంట నిలదొక్కుకుంటేనే దేశ ఆహార భద్రత నిలబడుతుంది. అలాంటి రైతుకు తక్షణ భరోసా కల్పించడమే ప్రభుత్వం కర్తవ్యంగా తీసుకోవాలి. ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం గతంలో రైతుల కోసం అనేక సంకల్పాలు చేసింది. ఇప్పుడు ఆ సంకల్పాన్ని నిజంగా కార్యరూపంలోకి తేవాలంటే, పీఎం కిసాన్ పథకాన్ని నూతనంగా ఆవిష్కరించాలి. లక్షలాది మంది రైతులను నిబంధనల పేరుతో పక్కన పెట్టకుండా, వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని పెంచుతూ ముందుకు తీసుకెళ్లాలి.**

అప్పన్న గొనప

దేశంలోని రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం 2019లో ప్రవేశపెట్టిన ప్రధాని కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) పథకం, ప్రారంభంలో ఎంతో ఆశాజనకంగా కనిపించింది. అర్హత కలిగిన రైతు కుటుంబానికి ఏటా రూ.6,000 నేరుగా వారి ఖాతాల్లో జమ చేసే విధంగా రూపొందిన ఈ పథకం, రైతులకు సీజనల్ ఖర్చులకు కొంత ఉపశమనం కలిగించేలా రూపొందించబడింది. పథకం తొలి నిబంధనల ప్రకారం, 2019 ఫిబ్రవరి 1 నాటికి ఎవరి పేరున భూమి ఉందో వారే ఈ పథకానికి అర్హులు. అయితే, తర్వాత భూమిని కొనుగోలు చేసినవారు, గిఫ్ట్ డీడ్, పార్టీషన్ లేదా వారసత్వంగా భూమి పొందిన రైతులు పథకానికి అనర్హులుగా ప్రకటించబడ్డారు. ఈ మార్గదర్శకాలు 2020 మార్చి 29న కేంద్రం జారీ చేసి, ఐదేళ్లపాటు అమల్లో ఉంటాయని ప్రకటించింది. ఇది వేలాది మంది చిన్న, సన్నకారు రైతులకు న్యాయం జరగకుండా అడ్డుపడుతోంది. ఈ 'కట్‌ఆఫ్' నిబంధన వాస్తవిక పరిస్థితులకు పూర్తిగా విరుద్ధం. రైతు జీవితంలో భూమి కొనడం, అమ్మడం, పంచుకోవడం సహజం. వాటిని ఆధారంగా తీసుకుని, నేడు సాగు చేస్తున్న రైతును మద్దతుకు అనర్హుడిగా ప్రకటించడం అన్యాయం. 2019 తర్వాత భూమిని సొంతం చేసుకున్న రైతు కూడా అదే విధంగా సాగు చేస్తుంటే, అతనిని ఎందుకు పథకం బయట ఉంచాలి? ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఈ విషయాన్ని పునః సమీక్షించి, మార్గదర్శకాలను రైతు ప్రయోజనాలకు అనుగుణంగా సవరించాలి. ప్రస్తుతం ఎవరి పేరు మీద భూమి ఉందో, ఎవరు నెరిసి సాగు చేస్తున్నారు అనే అంశాల ఆధారంగా అర్హతను నిర్ధారించాలి. ప్రస్తుతం కొనసాగుతున్న నిబంధనల వల్ల వేలాది మంది చిన్న రైతులు కేంద్రం ఇచ్చే సహాయాన్ని కోల్పోతున్నారు. ఇది కేవలం నిబంధనల సమస్య కాదు - రైతుల జీవితాల్లో నేరుగా ప్రభావం చూపే మానవీయ సమస్య. ఇక ఇదే తరుణంలో మరొక కీలక అంశం - ఈ పథకం ద్వారా ఇచ్చే ఆర్థిక సహాయం మొత్తాన్ని పెంచాల్సిన అవసరం. 2019లో పథకం ప్రారంభమైనప్పుడు, సంవత్సరానికి రూ.6,000 ఇవ్వడం రైతులకు కొంత ఉపశమనం కలిగించేది. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయం రెండింతలైంది. ఎరువుల ధరలు పెరిగాయి, విత్తనాలు ఖరీదయ్యాయి, కూలీలకి మజ్దూరులు ఇవ్వాల్సిన ఖర్చుపెరిగింది.



వాతావరణ మార్పుల ప్రభావంతో పంటలకు నష్టాలు కూడా ఎక్కువయ్యాయి. ఇలాంటి సమయంలో ఒక రైతు కుటుంబానికి ఏడాదికి కేవలం రూ.6,000 ఇవ్వడం ద్వారా ఎలాంటి ఉపశమనం కలుగుతుంది? నెలకు 500 రూపాయలు మాత్రమే వస్తున్నాయంటే, అది సాగు అవసరాలే కాదు, నిత్యవసరాల కోసం కూడా సరిపోదు. కనీసం ఈ పథకం ద్వారా అందే మొత్తాన్ని రూ.10,000కి పెంచాలని కేంద్రం పునరాలోచించాలి. అంటే మూడు విడతల్లో రూ. 3,333 చొప్పున ఇవ్వడం ద్వారా రైతుకు కొంత మెరుగైన భద్రత కలిగించవచ్చు. ఈ మొత్తాన్ని పెంచడం వల్ల ప్రభుత్వంపై కొంత భారం పడవచ్చు. కానీ దీన్ని వ్యయంగా కాక, పెట్టుబడిగా చూడాలి. రైతు చేతిలో డబ్బు ఉంటేనే ఆయన ఖర్చులు చేస్తారు. ఖర్చులు చేస్తేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కదులుతుంది. అది కేవలం రైతులే కాదు, కూలీలకు, వ్యవసాయ ఉపకరణాల విక్రేతలకు, చిన్న వ్యాపారులకు లబ్ధి చేకూర్చుతుంది. అంటే ఈ చర్య దేశ ఆర్థిక వ్యవస్థకే లాభకరమైనదిగా మారుతుంది. ఇప్పటి పరిస్థితుల్లో రైతుల స్థితిగతులు గణనీయంగా మారాయి. పాత గణాంకాల ఆధారంగా తీసుకున్న నిర్ణయాలను ఇక కొనసాగించడంసరికాదు. భూమి యాజమాన్యం ఆధారంగా అర్హతను నిర్ణయించడమే కాదు -వారి ప్రస్తుత పరిస్థితిని పరిగణలోకి తీసుకుని, రైతు నిజంగా సాగుచేస్తున్నాడా, అసలైన లబ్ధిదారుడా అనే దానిని గుర్తించాలి. ఆధార్, భూమి నమోదు, బ్యాంక్ లింకింగ్ వంటి ఆధారాల ద్వారా ఈ ప్రక్రియను మరింత సులభంగా చేయొచ్చు. ఇక రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర కూడా ఇందులో ముఖ్యమైనది. రాష్ట్ర రెవెన్యూశాఖలు, భూనమోదితశాఖలు, వ్యవసాయ శాఖల మధ్య సమన్వయంతో రైతుల ఖతా వివరాలు, సాగు స్థితి వంటి సమాచారం కేంద్రానికి అందేలా వ్యవస్థను రూపొందించాలి. అలాగే గ్రామీణ స్థాయిలో పథకం వివరాలపై అవగాహన కల్పించి, అర్హతకలిగిన ప్రతి రైతుకు లబ్ధి చేకూరేలా చూడాలి. ఇన్ని విషయాలపై కేంద్రం తక్షణ నిర్ణయం తీసుకుని పథకాన్ని సమర్థవంతంగా రూపురేఖలు మార్చాలి. మార్గదర్శకాల్లో మార్పులు చేయడం, పథకం లబ్ధినిపెంచడం ద్వారానే నిజమైన రైతు సంక్షేమం సాధ్యమవుతుంది. రైతు ఓటువేస్తాడు -కానీ అంత కంటే ముందు పంట వేస్తాడు. ఆపంట నిలదొక్కుకుంటేనే దేశ ఆహారభద్రతనిలబడుతుంది. అలాంటి రైతుకు తక్షణ భరోసా కల్పించడమే ప్రభుత్వం కర్తవ్యంగా తీసుకోవాలి. ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం గతంలో రైతుల కోసం అనేక సంకల్పాలు చేసింది. ఇప్పుడు ఆ సంకల్పాన్ని నిజంగా కార్యరూపంలోకి తేవాలంటే, పీఎం కిసాన్ పథకాన్ని నూతనంగా ఆవిష్కరించాలి. లక్షలాది మంది రైతులను నిబంధనల పేరుతో పక్కన పెట్టకుండా, వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని పెంచుతూ ముందుకు తీసుకెళ్లాలి. ●

# 'మండలి'లో చేరికకు ఎన్ని మెట్లెక్కాలి?

కనుమ ఎల్లారెడ్డి

ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్ చేరిక ఊరిస్తోంది. భారత్ ప్రధాని మోడీ ఏ దేశ పర్యటనకు వెళ్ళినా భారత్‌కు భద్రతా మండలిలో శాశ్వత సభ్య స్థానం ఉండాల్సిందే అని ఆయా దేశాలు నొక్కి చెప్పడం గమనార్హం. మోడీ ఇటీవల బ్రిక్స్ సమావేశానికి వెళ్ళినప్పుడు ఐక్యరాజ్య సమితిలో భారత్‌కు శాశ్వత సభ్యస్థానం ప్రస్తావించారు. శాశ్వత స్థానం భారత్ పొందిన కొన్ని రాజకీయ కారణాల వల్ల కొన్ని దేశాలు అడ్డుపడుతున్నాయి అనేది నగ్న సత్యం. ముఖ్యంగా చైనా, పాక్ దేశాలకు భారత్ భద్రతా మండలిలో చేరడం సుతరాము ఇష్టం లేదు. పాక్, చైనా రాజకీయాల వలన భారత్ చేరిక ఉండటం లేదు. ఒక దశలో అమెరికా కూడా భారత్ చేరికపై అసంతృప్తి వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆసియా ఖండంలో భారత్ చేరితే చైనా 'ప్రభ' తగ్గుముఖం పట్టడం ఖాయం. ముందు పాక్ ఎట్టి పరిస్థితిలోను ఒప్పుకోదు. పాక్ భద్రత మండలిలో శాశ్వత సభ్య దేశం కాకున్నా భారత్ చేరికను చైనాతో లేక అమెరికాతో అడ్డుకునే ప్రయత్నాలు చేస్తుంది. భారత్‌ను ధైర్యంగా ఎదుర్కొనే సాహసం చేయక శిఖరాగ్ర సమావేశాలలో భారత్‌ను దోషిగా చూపెట్టి తను లాభపడాలని చూసి భంగపడినా తన వైఖరి మార్చుకోవడం లేదు. భారత్ ప్రధాని సందర్శించిన పలు దేశాలలో భద్రతా మండలిలో భారత్‌కు మా మద్దతు ఉంటుంది అని చెప్పినా ప్రయోజనం శూన్యం. రష్యా, ఫ్రాన్స్ దేశాలు భారత్‌కు మద్దతు తెలిపినా చైనా వీటో చేస్తుంది. అమెరికా బ్రిటన్ దేశాలు చైనా ఆ పని చేస్తుందని తెలిసి మౌనంగా ఉంటాయి. రాజకీయం అంటే అదే. విశ్వంలో భారత్‌కు ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలిలో పాక్, చైనా తప్పితే దాదాపు ప్రతి దేశం భద్రతా మండలిలో స్థానం ఉండాల్సిందే అని చెప్పినా ఆ దిశలో చర్యలు లేవు. ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలిలో అమెరికా పెత్తనం ఉంది. ఎందుకంటే సమితికి భారీ నిధులు ఒక్క అమెరికా నుంచే అందుతున్నాయి. ఆరవ శాశ్వత సభ్య దేశం చేరాలంటే ముందు ఆయా దేశాల కున్న 'వీటో' పవర్ రద్దు చేయాలి. 'వీటో' పవర్ ఎట్టి పరిస్థితులలోనూ రద్దు కాదు. ఎన్నో సంస్కరణలతో అమెరికాను నడిపిస్తున్న డోనాల్డ్ ట్రంప్ భద్రతా మండలిలో ఆరవ దేశంగా భారత్‌ను చేర్చుకోవాలి. ఏ తీర్మానంచేయకనే



అమెరికా, భారత్‌ను ఆహ్వానించాలి. భారత్‌తో పాటు జర్మనీ, దక్షిణ ఆఫ్రికా, బ్రెజిల్ మొదలగు దేశాలు కూడా ముందు వరుసలో ఉన్నాయి. ఒకవేళ భారత్ చేరకుండా మిగతా దేశాలు చేరితే మాత్రం భద్రతా మండలికి అంత హంగు ఉండదు. భారత్ చేరితేనే సమితికి కళ. భారత్ అతి త్వరలో భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశంగా చేరాలి. యుద్ధాలకు ఒక దేశానికి ఒకదేశం మద్దతు ఎలా ఇస్తున్నాయో అలాగే భారత్ సభ్యదేశంగా చేరడానికి కూడా అన్ని దేశాలు మద్దతు ఇవ్వాలి. ప్రస్తుత కాలంలో జరుగుతున్న వివిధ దేశాల యుద్ధాలు ప్రతి దేశంపై ప్రభావం చూపుతున్నాయి. రష్యా, ఉక్రైన్ యుద్ధం రోజు రోజుకు ఉధృతం అవుతోంది. ఈ యుద్ధం ఇలాగే దీర్ఘకాలం కొనసాగినా ఆశ్చర్యపోనవసరం లేదు. శాంతికి కృషి చేయాలనే ఆలోచన ఏ దేశానికి లేదు. మొన్నటికి మొన్న రష్యా దాదాపు 400పైనే డ్రోన్‌ల దాడి చేసింది. ఇది రష్యా చరిత్రలోనే అతి పెద్దదాడి. ఇంతకు మునుపు ఎప్పుడు రష్యా అలా చేసింది లేదు. ఉక్రెయిన్ కూడా కొన్నింటిని కూల్చేశామని చెబుతోంది. జరిగిన నష్టం రెండు దేశాలకు అపారం. నిజానికి అక్కడి పౌరులు బిక్కుబిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. శాంతికి అడుగు పడకపోవడం శోచనీయం. ఇదిఇలా ఉంటే యుద్ధాన్ని మరో కోణంలోకి రష్యా తీసుకుపోవడం భయభ్రాంతులను చేస్తోంది. అదేమిటంటే తాజాగా రష్యాకు ఉత్తర కొరియా పూర్తిగా మద్దతు ఇస్తోంది. రష్యాకు సహకారాన్ని ఇస్తోంది. ఉక్రైన్ చెప్పినట్లు రష్యా, ఉత్తర కొరియా సైన్యాన్ని వినియోగిస్తోం దని భోగట్టా. ఉత్తర కొరియా సేనలు రష్యాకు అండగా నిలబడటం చూస్తే యుద్ధం ఇప్పట్లో ముగిసేలా లేదు. 30వేల మంది ఉత్తర కొరియా సేనలు రష్యా సైన్యంలో చేరితే మాత్రం ఉక్రెయిన్ కొత్త చిక్కులను ఎదుర్కోవాల్సి వస్తుంది. శాంతిని కాంక్షించాలని టర్కీ ప్రయత్నం విఫలమైంది. ఇప్పుడు ఏ దేశం కూడా రష్యా, ఉక్రైన్ యుద్ధం ఆపటానికి ముందుకు రావడంలేదు. కారణంరెండు దేశాల నేతలకు శాంతి అనే మాటగిట్టడం లేదేమో అనిపిస్తోంది. లేకపోతే యుద్ధం పురిట్లోనే ఆగిపోయి ఉండేది. యుద్ధాన్ని ఆపుతానన్న ట్రంప్ కూడా ఏమిచేయలేని స్థితి. రష్యాకు, ట్రంప్ గట్టిగా చెప్పలేదు. కారణంరష్యా, అమెరికా దేశాలు భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాలు. చెప్పినా రష్యా ఏమేరకు వింటుందో లేదో అనే అనుమానం. ఉక్రెయిన్‌కు మాత్రం అమెరికా తగిన సహాయం చేస్తోంది. అది కొన్ని షరతులకు లోబడి. యుద్ధం ఆగిపోవాలంటే ఉక్రెయిన్‌ను ట్రంప్ గట్టిగా హెచ్చరిస్తే ఆగిపోతుంది. మరి ఎందుకు ట్రంప్ ఉక్రెయిన్ ను వారించలేదో అర్థం కాలేదు. రష్యా మాత్రం తన పని తాను చేస్తోంది. భీకర దాడులతో ఉక్రెయిను బెంబేలు ఎత్తి స్తోంది. ఇలా ఈ రెండు దేశాల పోరులో నలిగి పోయేది మాత్రం ప్రజలే. ●

# రహదారి భద్రతా విభాగాలు గణాంకాల సేకరణకే పరిమితం!




మేకిరి దామోదర్

మన దేశంలోని రాష్ట్రాల్లో రోడ్డు రవాణా మార్గాలైన జాతీయ, రాష్ట్ర, జిల్లా రహదారులన్నీ చాలా వరకు అభివృద్ధి చెందాయి. ప్రజలను, వస్తువులను గమ్యస్థానాలకు (ప్రయాణాలు)చేరవేయడంలో వేగం, కాలం, దూరాలు తగ్గినాయి. ఇలా సౌకర్యాలు పెరగడంతో వీటిపై ప్రయాణించే అన్నిరకాల వాహనాలు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ (నియంత్రణ) సూచనలు పాటించకపోవడంతో మద్యపానం తాగడం, మితిమీరిన వేగం వల్ల ఆక్సిడెంట్ల రోడ్డు ప్రమాదాలు నానాటికీ పెరుగుతున్నాయి. ఇలా గత ఏడాది రోజుకు సరాసరిన 71 రోడ్డు ప్రమాదాలు, 19 మరణాలు జరిగినాయి. రాష్ట్ర రవాణా శాఖలెక్కల ప్రకారమే 2015 నుంచి 2024 వరకు చనిపోయిన వారి సంఖ్య 71,052. రోడ్డు ఎక్కితే క్షేమంగా ఇంటికి తిరిగి వస్తామో, రామో తెలియని పరిస్థితికి ఈ గణాంకాలే నిదర్శనం. నానాటికీ సమస్య తీవ్రమోతుంది తప్ప చక్కదిద్దే చొరవ కనిపించడం లేదు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన దశాబ్దకాలంగా సహకారం కాకపోవడం అందుకు దర్పణం పడుతుంది. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై ఆరునెలలకోసారి సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించాల్సి ఉన్నా, కొన్నేళ్లుగా నిర్వహించడం లేదు. గత ఏడాది (2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు) రాష్ట్రంలో 25,934 రోడ్డు ప్రమాదాలు జరగగా, 7,281 మంది మరణించారు. జాతీయ ఉపరితల రవాణా శాఖ గణాంకాల ప్రకారం జాతీయ రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో తెలంగాణ 8వ స్థానంలో, మరణాల్లో 9వ,స్థానంలో ఉంది. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల తీవ్రత ఏస్థాయిలో ఉందో తెలిపే గణాంకాలివి. 2002లో ప్రత్యేకంగా రహదారి భద్రత విభాగాన్ని ఏర్పాటు చేసింది. సాధారణ పరిపాలన శాఖ (జీఏడి)ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ విభాగం అప్పటి నుంచి ఉత్సవ విగ్రంగానే మిగిలింది. తర్వాత కాలంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక రహదారి భద్రత విభాగం ఏర్పాటు చేశారు. దీని ద్వారా ఎప్పటికప్పుడు రోడ్డు ప్రమాదాలు, మరణాలు, క్షతగాత్రులు ఎందరో లెక్కల సేకరిస్తుంటారు తప్ప, నియంత్రణకు అవసరమైన చర్యలు అందుకు అవసరమైన వసతులు మాత్రం సమకూర్చడం లేదు. రాష్ట్ర పరిధిలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గించే లక్ష్యంతో అన్ని జాతీయ,రాష్ట్ర రహదారుల వెంట ప్రతి 50 కిలోమీటర్ల ఒక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రతిపాదించారు. ప్రతి ఠానాకు ఓ వాహనం, ఒక ఎస్సై, నలుగురు హెడ్ కానిస్టేబుళ్లు, 12 మంది కానిస్టేబుళ్లు, 8 మంది హోంగార్డులు ఉండాలని ప్రతిపాదించారు. సిబ్బందికి బ్రీత్ ఎనలైజర్లు, వేగాన్ని యంత్రించే స్పీడ్‌గన్లు అందించి, హైవేలపై నిరంతరం తనిఖీలు నిర్వహించడం ద్వారాప్రమాదాలను నియంత్రించాలని నిర్ణయానికి వచ్చారు. ఎక్కడైనా



ప్రమాదం జరిగినప్పుడు గంటలోపే (గోల్డెన్ అవర్) అక్కడికి చేరుకొని చికిత్స అందించడం ద్వారా బాధితుల ప్రాణాలు కాపాడేందుకు ప్రణాళిక రూపొందించారు. ఖర్చులను అంచనా వేశారు. ఈ ప్రతిపాదన ఇప్పటికీ కార్యరూపం దాల్చ లేదు. ప్రతి ఆరు నెలలకోసారి పోలీసు, రవాణా, రోడ్డు భవనాలు, ఆరోగ్యశాఖలతో ఉన్నతస్థాయి సమీక్షనిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాలి. మూడేళ్లుగా ఈ సమావేశం కూడా నిర్వహించకపోవడం గమనార్హం. రాష్ట్రాంలో ప్రమాదాలు, మరణాలు పెరగడానికి ఈ నిర్లిప్తత ప్రధాన కారణమని విమర్శలున్నాయి. దీనికి తోడు జీవితకాల ముగిసినా వాహనాలు రోడ్లపై (ఫిట్నెస్ లేనివి)పరుగులు పెడుతున్నాయి. మన రాష్ట్రంలో కాలం చెల్లిన వాహనాల సంఖ్య భారీగా పెరుగుతోంది. రిజిస్ట్రేషన్ జరిగిన ఏడాది బట్టి చూస్తే మొత్తం 42.78 లక్షల వాహనాలకు జీవితకాలం ముగిసినా రోడ్లపై నడిపిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. వీటిలో మూడో వంతు బైకులు కాగా, మిగతావి కార్లు, బస్సులు, సరకు రవాణా వాహనాలు ఉన్నాయి. డ్రైవింగ్ చేసేవారు ఎంత జాగ్రత్తగా ఉన్నా, బండికి ఫిట్నెస్ లేకపోతే ప్రమాదాలకు ఆస్కారం అధికం. అంతేకాదు వీటితో కాలుష్యమూ ఎక్కువే, కండిషన్ లేని సరుకు రవాణా వాహనాల్ని డ్రైవర్ అతివేగంగా నడిపే క్రమంలో అధిక ప్రమాదాలు జరుగుచున్నాయి. మరణాలు సంభవిస్తున్నాయి. నిబంధనలు, తనిఖీల్లో ఉదాసీనత. రాష్ట్రంలో కాలం చెల్లిన వ్యక్తిగత వాహనాలు 38,97,695 ఉన్నాయి. రిజిస్ట్రేషన్ తేదీ నుంచి 15 ఏళ్ల దాటిన వాటికాలం చెల్లినవిగా పరిగణిస్తారు. బండి ఫిట్నెస్ పరీక్షల్లో పాసై గ్రీన్ టాక్స్ కడితే మరో ఐదేళ్ల నడిపేందుకు అనుమతిస్తారు. రవాణా వాహనాలు 4,16,961 ఉండగా ఇవి ఎనిమిదేళ్లే ఫిట్‌గా ఉంటాయి. అందుకే ప్రైవేట్ యాజమాన్యాలు బస్సుల అద్దె ఒప్పందాన్ని ఆర్టీసీ ఎనిమిదేళ్లకే పరిమితం చేస్తోంది. ఎనిమిదేళ్ల నిండిన రవాణా వాహనాల్లో అనుమతి తీసుకుని పన్ను కట్టినవి 36,054 మాత్రమే ఉన్నాయి. 42,78,602 కాలం చెల్లిన వాహనాలు ఇలాంటి అనుమతులు లేకుండా రోడ్లపై తిరుగుతున్నా రవాణా శాఖ ఎలాంటి తనిఖీలు చర్యలు చేపడుతున్న దాఖలాలు కనిపించట్లేదు. రహదారి భద్రతను మెరుగుపరచడం, కాలుష్య నియంత్రణకు వాహనాల్ని స్క్రాప్ చేయడానికి ప్రభుత్వ పాలసీ తెచ్చినా ఇంకా ఫలితాలు రావట్లేదు. బడులు, కళాశాలలు ప్రారంభమైన కొన్నాళ్ళు రవాణా శాఖ అధికారులు హడావుడి చేసి ఆ తర్వాత తనిఖీలు ఆపేస్తారు. దేశంలో రహదారి ప్రమాదాలు అధికంగా జరిగే టాప్10 రాష్ట్రాలలో తెలంగాణ ఉంది. ఏది ఏమైనా రోడ్లపై ఫిట్నెస్ లేని వాహనాలు రహదారుల వెంట పరుగులు తీయడంతో ప్రమాదాలు పెరుగుతున్నాయి. ఆధునిక రవాణా వసతులతో ట్రాఫిక్ పెరిగి కంట్రోల్ తప్పుతుంది. వాహనదారు (డ్రైవరు)లు ప్రయాణికులుట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు తూ.చ తప్పక పాటిస్తేనే ప్రయాణాలు క్షేమంగా గమ్యానికి చేరుతాయి. రెప్పపాటు నిర్లక్ష్యం వల్ల ఘోర యాక్సిడెంట్లతో ప్రమాదాలు, ప్రాణ నష్టాలకు దారితీస్తున్నాయి. జాతీయ, రాష్ట్ర, జిల్లా అన్నిరకాల రోడ్ల నాణ్యత ప్రమాణాలు ఎప్పటికప్పుడు గుర్తించాలి. దెబ్బతిన్నచోట రోడ్డు నిర్మాణాలు చేపడితే, యాక్సిడెంట్లు తగ్గుతాయి. అలాగే వివిధ రకాల రహదారుల వెంట బ్రాండ్ షాపులు తొలగించాలని కోర్టు హెచ్చరికలను ప్రభుత్వాలు అమలు చేయాలి. వాహనదారులు, ప్రయాణికులు రోడ్డు పన్ను చెల్లిస్తున్నందున నాణ్యమైన ప్రయాణాలకు బాధ్యతతో కూడిన హామీ అమలు ప్రభుత్వాలపైనే ఉంది. ఏది ఏమైనా వాహన యజమానులు, డ్రైవర్లు, ప్రయాణదారులు, ప్రభుత్వాలు ఉమ్మడి బాధ్యతతో రోడ్డు ప్రమాదాలు తగ్గించుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. ●



## శ్రీసాయినాధ సన్నిధానంలో 5వ రోజు గురు పూర్ణిమ ఉత్సవాలు



**గుంటూరు కల్చరల్,జూలై 8,ప్రభాతవార్త :** స్థానిక విద్యానగర్ 3వ లైన్‌లోని శ్రీసాయినాధ సన్నిదానంలో గురుపూర్ణిమ ఉత్సవాల 5వ రోజు సందర్భంగా శ్రీసాయి నాధునికి విశేషాభిషేకాలు ,అర్చనలు జరిగాయి. సాయి నాధునికి విశేషంగా నాగవల్లీ దళార్చన నిర్వహించారు. పలువురు మహిళా భక్తులు తమల పాకులతో స్వామి పూజల్లో పాల్గొన్నారు.వందలాది భక్తులు సాయినాధుని దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు.సాయినామ సప్తాహం 5వ రోజు కొనసాగింది.కార్యక్రమాలను ఆలయ గౌరవాధ్యక్షులు యడ్లపాటి అశోక్‌కుమార్,అధ్యక్షులు వడ్లమూడి శివరామకృష్ణయ్య,స్వరూపారాణి పర్యవేక్షించారు.బుధవారం ఉదయం 10.30గంటలకు గురు పూజోత్సవం,సాయంత్రం 6.30గంటలకు గ్రామోత్సవం నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.

## వినుకొండలో ఇష్టారాజ్యంగా

# ఫీజులు వసూళ్ళు



**-ఎల్‌కేజీ చదువులకే ఆస్తులు అమ్మే పరిస్థితి**
**-ఫీజుల దోపిడితో ఏ మూలకు సరిపోని తల్లికి వందనం**
**-అర్హత లేని ఉపాధ్యాయులు,అరకొర వసతులు**
**-విద్యాహక్కు చట్టం నిర్వీర్యం**
**-కళ్ళప్పగించి చోద్యం చూస్తున్న విద్యాశాఖ**



వినుకొండ,జులై8,ప్రభాతవార్త: వినుకొండ నియోజకవర్గంలో ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు బరితెగించి విద్యను అంగడి సరుకులా మార్చేశాయి. అడ్డు అదుపు లేకుండా వేలకు వేలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల జేబులు గుల్ల చేస్తున్నారు. తమ స్కూల్లో మంచి ర్యాంకులు వస్తున్నాయని నాణ్యమైన విద్య అందిస్తున్నామని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు బురిడీ మాయ మాటలు చెప్పి ఆకర్షిస్తున్నారు. కనీస మౌలిక వసతులు,అర్హులైన ఉపాధ్యాయులు లేకుండానే ఎన్నికల ప్రచారం తలపించే విధంగా రంగు,రంగుల కరపత్రాలు,బ్యానర్లతో ర్యాంకులు మా వంటే మావే అంటూ అసత్య ప్రచారాలతో దోపిడి చేయడంలో ఏ మాత్రం తగ్గేదేలే అని రెచ్చిపోతున్నారు. ఇవేమి తెలియని అమాయక పేద,మధ్య తరగతి తల్లిదండ్రులు వీరి మాయలో పడి నమ్మి తమ పిల్లలను ఇంగ్లీష్ మీడియంలో చదివిస్తే వారి భవిష్యత్ బాగుంటుందని తమ ఆస్తులను అమ్ముకునైనా చదివించాలని భావించి నిత్యం అప్పులతో సతమతమవుతున్నారు. పట్టణంలోని వెల్లటూరు రోడ్డు నందు గల పేరు గడించిన ప్రైవేటు స్కూల్స్ నందు ఈ ఏడాది ఎల్‌కేజీ చదువుకే ఏకంగా రూ.30వేలు వరకు వసూలు చేస్తుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడు తోంది. ఈ స్కూల్స్ నందు పెన్సిల్ దగ్గర నుంచి పుస్తకాలు ,యూనిఫాం, టీ షర్టులు,టై,బెల్టులు ఆఖరుకు విద్యార్థికి గుండుసూది అవసరమైనప్పటికీ ఖచ్చితంగా తమ పాఠశాలలోనే తాము నిర్ణయించిన ధరలకే కొనాలంటూ అడిగేవారేలేరన్నట్లు అనధికార నిబంధనలు పెట్టి మరి అమ్ముకుంటూ దోచుకుంటున్నారు. విద్యాహక్కు చట్టం ద్వారా ఉచిత సీట్లు పొందిన పిల్లలు,వారి తల్లిదండ్రులకు కూడా ఈ వేధింపులు తప్పడం లేదు. వినుకొండ పట్టణంతోపాటు నూజెండ్ల,శావల్యాపురం,ఈపూరు మండల కేంద్రాల్లోని ప్రైవేటు విద్యాసంస్థ లన్నింటిల్లో దాదాపు ఈ ఫీజుల దోపిడి వసూళ్ళు మూడు పువ్వులు,ఆరుకాయలు అన్నచందంగా యథేచ్ఛగానే జరుగుతున్న ప్పటికీ అధికారులు మాత్రం కళ్ళప్పగించి చోద్యం చూస్తున్నారు. రూపాయికి వంద రూపాయలు వసూలు చేయాలని టార్గెట్‌గా పెట్టుకొని మరీ యాజమాన్యాలు ఒకరిని మించి మరొకరు రెట్టింపు ధరలకు విక్రయిస్తు తల్లిదండ్రుల నడ్డివిరుస్తున్నా రు. వీరి విచ్చలవిడి దోపిడికి ఇటీవల కూటమి ప్రభుత్వం అందించిన తల్లికి వందనం పథకం డబ్బులు కూడా వారికే చెల్లించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. తల్లిదండ్రుల కష్టాలు,ఆర్థిక స్థితిగతులతో తమకు ఎలాంటి సంబంధం లేదని కేవలం ధనార్జనే ధ్యేయంగా యాజమాన్యాలు వ్యవహరిస్తూ మేము నిర్ణయించిందే ఫీజు,ప్రభుత్వ నిబంధనలు మా దగ్గర పని చేయవని బాహాటంగానే చెబుతూ లక్షలాది రూపాయలను ఆడ్మిషన్ ఫీజుల రూపేనా వసూలు చేస్తూ అందినకాడికి లాగేసుకుంటున్నారు. ధనార్జనే ధ్యేయంగా సాగుతున్న ఈ అక్రమ వ్యాపార దందాను అరికట్టాల్సిన అధికార యంత్రాంగం మాత్రం తమకు ఏమీ తెలియదు,తమ దృష్టికి ఎటువంటి ఫిర్యాదులు రావడం లేదని కుంటి సాకులు చెబుతూ తప్పించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖాధికారులు స్పందించి వినుకొండలో అక్రమ ఫీజుల దోపిడిని అరికట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# పేదల సేవలో ఆర్టీసీని బలోపేతం

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**బాపట్ల,జులై8,ప్రభాతవార్త:** పేదల సేవలో ఆర్టీసీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం అద్దంకి బస్టాండ్ లో నూతన బస్సుల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రజలకు సులువైన ప్రయాణ సౌకర్యార్థం అద్దంకి బస్టాండ్ నుండి తిరుపతికి ఒక ఎక్స్ ప్రెస్ సర్వీస్, శ్రీశైలం కు 2 ఎక్స్ ప్రెస్ సర్వీస్ లు, హైదరాబాద్ కు 2 సూపర్ లగ్జరీ బస్సులను



రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తేనేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కలసి శాస్త్రోక్తంగా పూజలు జరిపి పచ్చజెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అద్దంకి బస్టాండ్ లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని రానున్న కాలంలో ప్రయాణికులకు మెరుగైన సేవలందించుటకు నూతన బస్టాండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అద్దంకి డిపో నుండి 28 రూట్లలో ప్రయాణికులకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని ఆయన అన్నారు. డిపో నుండి 71 బస్సులు నడుస్తున్నాయన్నారు. డిపో నుండి హైదరాబాద్,శ్రీశైలం, బ్రహ్మం గారి మఠం మరియు విజయవాడ దుర ప్రాంతాలకు సర్వీసులు నడుపుతున్నామన్నారు. గత సంవత్సర కాలంలో అద్దంకి డిపోకు 12 ఆర్ టి సి బస్సులు, 8 హయ్యర్ బస్సులు మొత్తం 20 కొత్త బస్సులను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అద్దంకి డిపో నుండి హైదరాబాదుకు 15,శ్రీశైలం కు 7, బెంగళూరు 1, షాపుకు 1 సర్వీస్ నడుపుతున్నామన్నారు. నారా చంద్రబాబు నాయుడు నాలుగవ పర్యాయం ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని శాఖలను గాడిలో పెట్టే ప్రయత్నంలో భాగంగా ఆర్టీసీని కూడా ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో జరిగిన తప్పులు దొర్లకుండ గతంలో ఆర్టీసీ పనితనం ఎలా ఉందో ఆ విధంగా తీసుకురావడానికి ఆయన తపన పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సంవత్సర కాలంలో రాష్ట్రంలో 1470 కొత్త బస్సులను రోడ్ల పైకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి పల్లె బస్సు నుండి హైటెక్ బస్సు వరకు ఇప్పించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సేవలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని ఆయన అన్నారు. ప్రతి డిపోలో ఎక్కువ కిలోమీటర్లు తిరిగిన బస్సులను రద్దు చేస్తూ వాటి స్థానంలో కొత్త బస్సులను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలో 2000 కొత్త బస్సులు అవసరం ఉందన్నారు. వాటిని త్వరలో అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు, స్కూలు పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం కొత్త బస్సులు ఇస్తుందన్నారు. అద్దంకి బస్టాండు ఆధునీకరణకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్



మాట్లాడుతూ ఆర్టీసీకి, వారికి అనుబంధ సంబంధాలు ఉన్నాయని తెలిపారు. 2006 సంవత్సరంలో ఆర్టీసీ సంచాలకులుగా పని చేశారని అన్నారు. వారు సంచాలకులగా పనిచేసిన కాలంలో పల్లె వెలుగు అనే సర్వీసులను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం, మంచి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్టాండ్లను ఆధునీకరణ చేయడం జరుగుతుందన్నారు. అద్దంకి నుండి నేరుగా బెంగళూరు, హైదరాబాద్ విశాఖపట్నం లకు రూట్ వేయాలని ఆయన రవాణా శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా రవాణా శాఖ అధికారి పందామరెడ్డి, చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## 12 పంచాయితీలకు భవనాలు మంజూరు

**రాష్ట్ర ప్రభుత్వానికి, పంచాయితీరాజ్ శాఖకు ధన్యవాదాలు తెలిపిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని**

**గుంటూరు తూర్పు, జులై 8 (ప్రభాతవార్త) :** గ్రామీణ పాలన బలోపేతం దిశగా ఏపీ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. గుంటూరు జిల్లాలోని 14 పంచాయితీలకు నూతన భవనాలు కావాలని, మేము చేసిన వినతలకు స్పందిస్తూ 12 పంచాయితీలకు భవనాలు మంజూరు చేసినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి, పంచాయితీరాజ్ శాఖకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాని గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలియజేశారు. చేబ్రోలు, దుగ్గిరాల, తెనాలి, కొల్లిపర, పొన్నూరు, మేడికొండూరు, పెదనందిపాడు, పెదకాకాని, ప్రత్తిపాడు 9 మండలాలలోని 14 గ్రామ పంచాయి తీలకు నూతన భవనాలు కావాలని కోరుతూ మార్చి 16వ తేదిన పంచాయితీరాజ్, రూరల్ డెవలప్మెంట్ కమీషనర్ అండ్ డైరెక్టర్ వి.ఆర్.కృష్ణ తేజకు లేఖ రాయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీలకు కావాల్సిన భవనాలపై కూడా ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా 417 నూతన భవన నిర్మాణాలకు అనుమతులను మంజూరు గ్రామీణాభివృద్ధి కమీషనర్, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి విభాగానికి ఉత్తర్వులను జారీ చేసిందని ఆయన వివరించారు. అందులో భాగంగా గుంటూరు జిల్లాకు కూడా 12 నూతన భవనాలను మంజూరు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయితీ భవనానికి రూ.32లక్షలు నిధులు మంజూరయ్యాయని, ఇందులో రూ.25లక్షలు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథక నుండి మిగిలిన రూ.7లక్షలు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి విడుదల చేయనున్నారని పెమ్మసాని పేర్కొన్నారు. ఈ రెండు పథకాల నిధుల సమన్వ యంతో గ్రామీణ అభి వృద్ధికి గట్టి బలం చేకూరనుందని వివరిస్తూ ప్రజా



సంక్షేమానికి మౌలిక వసతులు కల్పనకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని చెప్పారు. ఈ నూతన భవన నిర్మాణాలకు అనుమతులు, నిధులను కేటాయిస్తూ సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కమీషనర్ అండ్ డైరెక్టర్ విఆర్ కృష్ణతేజలకు పెమ్మసాని చంద్రశేఖర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పీజీ పరీక్షలకు 33 కేంద్రాలు : ఆచార్య సుబ్బారావు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై8, ప్రభాతవార్త:** వర్సిటీ పరిధిలో మంగళవారం నుంచి ప్రారంభమైన పీజీ రెండవ సెమిస్టర్ పరీక్షలకు 33 పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పీజీ పరీక్షల తాత్కాలిక కోఆర్డినేటర్



ఆచార్య యం.సుబ్బారావు తెలిపారు ఉమ్మడి గుంటూరు జిల్లాలో 31, ప్రకాశం జిల్లాలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరిశీలకులను, స్క్వాడ్ బృందాలను నియమించినట్లు పేర్కొన్నారు. వర్సిటీలో జరుగుతున్న పరీక్షలను ఆయన పరిశీలించారు. పరిక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు.

**4వ సెమిస్టర్ ఫలితాలు విడుదల**

వర్సిటీ పరిధిలో పీజీ 4వ సెమిస్టర్ కు మే నెలలో జరిగిన పరీక్షల ఫలితాలను సిఇ ఆలపాటి శివప్రసాదరావు మంగళవారం విడుదల చేశారు. యం.యస్సీ ఆక్వాకల్చర్‌లో 52మందికి 52మంది, బయోకెమిస్ట్రీలో 28కి 24మంది, జువాలజీలో 76కు 75మంది ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. రీవాల్యుయేషన్‌కు ఈనెల 18లోగా ఒక్కో పేపర్‌కు రూ.1860, పర్సనల్ వెరిఫికేషన్‌కు రూ.2190 లు చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## దేశానికే ఆదర్శవంతమైన పాలన అందించిన వ్యక్తి వైఎస్ఆర్

**మంగళగిరి జూలై 8, ప్రభాతవార్త :** దివంగత మహానేత వైయస్ రాజశేఖర రెడ్డి విశ్వసనీయతకు మారు పేరుగా నిలిచారని, ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇచ్చిన వైయస్సార్ ఎప్పటికీ ప్రజల మనసుల్లో కొలువై ఉంటారని వైసీపీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దొంతి రెడ్డి వేమారెడ్డి పేర్కొన్నారు.దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా మంగళగిరి వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మంగళగిరి నియోజవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి కేక్ కటింగ్ చేసారు. ఈసందర్భంగా దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధి అంటే ఏమిటో తన పాలనలో చేసి చూపించి సిసలైన ప్రజానాయకుడిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు.ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ ఇచ్చినమాటకు కట్టుబడి ప్రజా సంక్షేమానికి.అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇచ్చిన వైయస్సార్ ఎప్పటికీ ప్రజల



మనసుల్లో కొలువై ఉంటారన్నారు.108 అంబులెన్సులను తీసుకొచ్చి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎందరినో బతికించి, వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తిగా కొనియాడారు. ఈ. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజవర్గ, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు, మంగళగిరి మండల వైసిపి అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## తాగునీటి రిజర్వాయర్లను నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తూ శుభ్రం చేయాలి : నగర కమిషనర్

**గుంటూరు తూర్పు, జులై 8 (ప్రభాతవార్త) :** నగరపాలక సంస్థ పరిధిలోని త్రాగునీటి రిజర్వాయర్లను నిర్ధేశిత ప్రమాణాలు పాటిస్తూ



షెడ్యూల్ మేరకు శుభ్రం చేయాలని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం లాడ్జి సెంటర్‌లోని హెచ్‌ఎల్‌ఆర్‌ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఇంజనీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలోని త్రాగునీటి రిజర్వాయర్లను షెడ్యూల్ ప్రకారం శుభ్రం చేయాలని, శుభ్రం చేయడానికి ముందు తర్వాత ఫోటోలను తీయాలన్నారు. ప్రస్తుతం శుభ్రం చేసిన తేది, తదుపరి శుభ్రం చేయాల్సిన తేదీలను బోర్డుల మీద ఏర్పాటు చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో ఏ విధమైన సమస్యలు రాకుండా ఏఈల వారీగా బాధ్యత వహించాలన్నారు. రిజర్వాయర్ దగ్గర నుండి నీటిని సరఫరా చేసే సమయం, రిజర్వాయర్ పరిధిలోని టయిల్ ఎండ్ ప్రాంతాల్లో త్రాగునీటి శ్యాంపిల్స్ తీయాలని, ఎమినిటి కార్యదర్శులను ఆదేశించారు. హెచ్‌ఎల్‌ఆర్ పరిసరాల్లో పిచ్చి మొక్కలు ఉండడం, స్క్రాప్ అడ్డదిడ్డంగా ఉండడం గమనించి రిజర్వాయర్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పర్యటనలో ఈఈ కోటేశ్వరరావు, ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వినగడప కట్టలేరు ఏరుపై త్వరలో బ్రిడ్జి నిర్మాణం చేపడతాం



**ఎ కొండూరు, జులై 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలం వినగడప కట్టలేరు వాగు శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జిని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పార్టీ శ్రేణులతో నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపి నాని ప్రభాతవార్తకు మాట్లాడుతూ ఆంధ్రా తెలంగాణ రాష్ట్రాలకు అనుసంధానంగా శిథిలావస్థలో ఉన్న ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరలో చేపతామని, దీనివల్ల ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రాలకు ప్రజా సౌకర్యం రవాణా సౌకర్యాలు సులభతరంగా ఉండి ప్రజా జీవనానికి ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా రెండు రాష్ట్రాల ప్రజల వ్యాపారుల విద్యార్థుల ఉద్యోగుల కష్టాలను తొలగిస్తామని ఈ సందర్భంగా ఎంపి కేశినేని చిన్ని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ప్రభాతవార్తకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చెరుకూరి రాజేశ్వరరావు, చెంచురెడ్డి, షేక్ అబ్దుల్ హుస్సేన్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైడ్ డ్రైన్‌ల్లో ఎటువంటి వ్యర్థాలు లేకుండా చూసుకోవాలి : విజయవాడ కమిషనర్

**విజయవాడ కార్పొరేషన్,జులై 8,ప్రభాతవార్త :** సైడ్ కాల్వల్లో ఎటువంటి వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని,వర్షపు నీటి ప్రవాహంలో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం పర్యటనలో భాగంగా ఆయన నైజాం గేట్,సిఎస్ఐ చర్చ్,వించిపేట, పంజా సెంటర్,గొల్లపాలెం గుట్ట ప్రాంతాలను



పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికి రోడ్డుపైన వర్షపు నీటి నిల్వలు ఉంటే వాటిపై ప్రధానంగా దృష్టి సారించాలని, నీటి నిలువలు ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవలన్నారు. నైజాం గేట్ మేజర్ ఔట్‌పాల్ డ్రైన్ వద్ద జరుగుతున్న డీసిల్టింగ్ పనులను పరిశీలించి రోడ్డు పైన నీటి నిల్వలు ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా నగరం మొత్తం డీ సిల్టింగ్ పనులు శరవేగంగా జరగాలని, సైడ్ కాల్వలో ఎటువంటి వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని, వర్షపు నీటి ప్రవాహంలో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వించిపే కొండ ప్రాంతాలను పర్యటించి అక్కడ నివసిస్తున్న ప్రజలతో మాట్లాడి వారికి త్రాగునీటి సరఫరా ఎలా వస్తుంది,పారిశుద్ధ్య నిర్వహణ ప్రతి రోజు జరుగుతుందా వంటి విషయాలపై ఆరా తీశారు. పంజా సెంటర్ వద్ద గల తృప్తి కాంటీన్‌ను పరిశీలించారు. తృప్తి కాంటీన్‌కు కేటాయించిన సభ్యులతో తృప్తి క్యాంటీన్ ప్రారంభోత్సవానికి కావాల్సిన రుణ సదుపాయం అందిందా లేదా అని ఆరా తీశారు. ప్రారంభోత్సవానికి ముందు తృప్తి కాంటీన్ నిర్మాణ ఏర్పాట్లలో లోపం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు,ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి)పి.వెంకటనారాయణ,డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.శ్రీనివాస్,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## నూటా ఎన్నికలు వాయిదా

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జులై8, ప్రభాతవార్త:** వర్సిటీ అధ్యాపక సంఘం నూతన కమిటీ ఎంపికకు సంబందించిన బుధవారం నిర్వహించాల్సిన నూటా (2025-26) ఎన్నికలు వాయిదా వేశామని ఎన్నికల అధికారి ఆచార్య యస్.మురళీమోహన్ తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణ వాయిదా వేశామని వివరించారు. తదుపరి షెడ్యూల్‌ను తరువాత ప్రకటిస్తామని వెల్లడించారు. కాగా, అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి పోస్టులకు ఎన్నికలు జరగాల్సి ఉంది. మిగిలిన పోస్టులకు ఒక సెట్ నామినేషన్లు రావడంతో ఎన్నికలు అవసరం లేదు. ఎన్నికలు వాయిదా వేయాలని కొందరు అధ్యాపకులు హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు ఎన్నికలు వాయిదా వేయాలని వర్సిటీని ఆదేశించింది. అయితే హైకోర్టు నిర్ణయం రాకముందు నూటా ఎన్నికల్లో పోటీ చేస్తున్న కొందరు అధ్యాపకులు వారి ప్రచారాన్ని కొనసాగించారు.

## మిస్సింగ్ కేసులో పదిమంది వ్యక్తుల ఆచూకీ గుర్తింపు

**గుంటూరు క్రైమ్,జూలై 8,ప్రభాతవార్త :** స్థానిక కోబాల్డ్‌పేట 6వ లైన్‌లో నివాసం ఉండే సయ్యద్ సందానీ,భార్య కరీమూన్‌కు గత కొంత కాలంగా ఇంటిలో మనస్పర్థలు వచ్చి చిన్నచిన్న గొడవలు జరుగుచున్నవి.అలాగే అదే బిల్డింగ్‌లో పైన పోర్షన్‌లో నివాసం ఉండే షేక్ చిన్న బాజీ



కి భార్య రజియా కు కూడా గత కొంతకాలంగా ఇంటిలో చిన్న చిన్న గొడవలు జరుగుచున్నవి. రజీయా చెల్లెలు కూడా తన భర్తతో మనస్పర్థలు ఉండి వచ్చి ఇక్కడే తన కుమార్తెతో కలసి కొద్ది రోజులుగా ఉంటుంది. కరీమూన్,రజియా మరియు సైదాభిలు తమ భర్తలతో మనస్పర్థలు ఉండడంతో ఎక్కడికైనా వెళ్లిపోయి పని చేసుకుంటూ బ్రతుకుదాము అని నిర్ణయించుకొని 2వ తేదిన మధ్యాహ్నం సుమారు 12.40గంటల సమయంలో కోబాల్ట్ పేట నుంచి కరీమూన్ తన యొక్క ముగ్గురు మగపిల్లలను,రజీయా తన యొక్క ముగ్గురు పిల్లలను మరియు సైదాబీ తన ఒక కుమార్తెను వెంట బెట్టుకొని వెళ్ళి పోయారు.అయితే పై వ్యక్తులు కనిపించడం లేదని కరీమూన్,రజీయాల భర్తలు జూలై 2వ తేది రాత్రి పట్టాభిపురం పోలీస్టేషన్‌లో రిపోర్టు ఇవ్వగా పట్టాభిపురం సిఐ గంగా వేంకటేశ్వర్లు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.సిఐ గంగా వెంకటేశ్వర్లు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తన సిబ్బంది ఏఎస్సై అంథోని,హెడ్‌కానిస్టేబుల్స్ ప్రసాదరావు, కోటేశ్వరరావు,నరసింహారావు,కానిస్టేబుల్ మాణిక్యరావుల సహాయంతో హైదరాబాద్ చర్లపల్లి ఏరియా లోఉన్న మిస్సింగ్ పర్సన్స్ సయ్యద్ కరీమూన్ ను ఆమె ముగ్గురు మగ పిల్లలు,మొహమ్మద్ షాహిద్ వయస్సు 9, అబ్దుల్ సలీం-7, అబ్దుల్ హాఫీజ్ 5, షేక్ రాజీయాను ఆమె ఇద్దరు మగ పిల్లలు ముస్తాఖాన్-8, ముజాంబీర్ -7, ఒక అమ్మాయి మెహరీన్ ఫిర్దోస్ 4, మరియు షేక్ సైదాబీ,ఆమె కుమార్తె సమీరా వయస్సు 12, లను మొత్తం 10మంది వ్యక్తులను ట్రేస్‌చేసి పట్టాభిపురం పోలీస్టేషన్‌కు తీసుకొచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడమైంది.

## ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు



**తిరువూరు, జులై 8, ప్రభాతవార్త :** తిరువూరు మండలం ఎర్రమాడు గ్రామంలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు సందర్భముగా మంగళవారం ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కార్యకర్తలు, పార్టీ నాయకుల సమక్షంలో సీనియర్ నాయకులు బొర్రా మోహన్‌రావు కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.

# ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యన్ని ఖండించకుండా మహిళలపై తనకున్న చులకన భావానికి జగన్ కట్టుబడ్డారు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, జులై8, ప్రభాతవార్త:** గత ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టినా కొందరు వైసిపి నేతల ప్రవర్తనలో ఏమాత్రం మార్పురాలేదని, స్త్రీలను పూజించే సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమైన భూమిలో పుట్టామనే విషయం మరిచి అత్యంత హేయంగా వైసిపి నేతలు మాట్లాడుతున్నారని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మండిపడ్డారు. మంగళవారం ప్రత్తిపాటి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోదరి వరసయ్యే టిడిపి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై వైసిపి నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అతని మానసిక స్థితికి అద్దం పడుతున్నాయని అన్నారు. తన ఓటమికి కారణమయ్యా రన్న అక్కసుతోనే వేమిరెడ్డి కుటుంబంపై ప్రసన్నకుమార్ రెడ్డి అసూయ, ఆవు చేలో మేస్తుంటే దూడ గట్టున మేస్తుందా అన్నట్లు జగన్ తల్లిని, చెల్లిని అవమానించి కక్షతీర్చుకుంటే ఆయన అనునాయులు మహిళలను గౌరవిస్తారా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ప్రసన్నకుమార్ వ్యాఖ్యలను జగన్మోహన్‌రెడ్డి ఖండించకుండా ఆడవాళ్లపై తనకున్న చులకన భావనకు జగన్ కట్టుబడ్డాడని, తన ప్రభుత్వంలో తన పార్టీవారు మహిళలను తూలనాడినప్పుడు ముఖ్యమంత్రిగా ఉండికూడా జగన్ స్పందించలేదని ప్రత్తిపాటి విమర్శించారు. అమరావతి మహిళలు తన సాక్షి ఛానల్‌లో అనరాని మాటలు అన్నప్పుడు ఆయన నోరెత్తలేదని అన్నారు. ఇవన్నీ జగన్ నరనరాల్లో గూడుకట్టుకున్న మహిళా వ్యతిరేకతకు నిదర్శనాలు కావా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పేరులో ఉన్న ప్రసన్నత వైసిపి నేత ప్రవర్తనలో లేకుండా పోయిందని, ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన కుటుంబంలోని మహిళలు కూడా సహించరని అన్నారు. మహిళలను గౌరవించని వారు, వారికి ఏ న్యాయం చేస్తారో, ప్రజలకు ఏం సహాయం చేస్తారో ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలని అన్నారు. జగన్ అసమర్ధత, చేతగాని తనం, డబ్బుపిచ్చితో సాగించిన కల్తీమద్యం వ్యాపారం ఎందరో ఆడబిడ్డలకు పసుపు,కుంకుమలు లేకుండా చేసిందన్నారు. ఆయన పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై దాడులు, హత్యాచారాలు నిత్యకృత్యమైపోయాయని అన్నారు. వైసిపి ప్రభుత్వ మహిళల ఉసురు పోసుకుంది కాబట్టే, చిత్తుచిత్తుగా ఓడిపోయి పతనం అంచులకు చేరిందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి



**బాపట్ల, జులై8, ప్రభాతవార్త:** వర్షాకాలంలో సీజనల్ అంటువ్యాధులు, జ్వరాలు ప్రభలకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఏపీ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణపై అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయంలో రాజధాని అమరావతి నుంచి సిఎస్ మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో అధికంగా జ్వరాల కేసులు నమోదైతే ఆ ప్రాంతాలలో తక్షణమే పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని దిగువ ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. దోమల నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వైరల్ ఫీవర్ వచ్చే ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనుబంధ శాఖలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు.

**సీజనల్ వ్యాధులు నమోదైతే తక్షణమే స్పందించాలి:**

డెంగ్యూ చికెన్ గునియా, మలేరియా, వైరల్ ఫీవర్ లు నమోదైతే తక్షణమే స్పందించి నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణపై వివిధ శాఖల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, చికెన్ గునియా, మలేరియా, వైరల్ ఫీవర్ లు నమోదైతే పరిసర ప్రాంతాలలో అత్యవసరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వైరల్ ఫీవర్స్ కేసులు నమోదైతే అత్యవసరంగా సమీప ప్రాంతాలన్నీ పరిశుభ్రం చేయాలన్నారు. వ్యాధులు ప్రభలకుండా నివారించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. సాధారణం కంటే జ్వరాల కేసులు ఏ ప్రాంతంలోనైనా అధికమైతే వెంటనే సమాచారం పంపాలన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన ఔషధాలను నిల్వ చేసుకోవాలన్నారు. ఔషధాల కొరత లేకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. కాల్వల పూడికతీత పనులు వేగంగా చేపట్టాలన్నారు. వర్షాకాలంలో ఖాళీ ప్రదేశాలు, గృహాల మధ్య నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. నిర్లిప్తంగా ఉంటే చర్యలు తప్పవన్నారు. ప్రతి ఇంటి వద్దనే తడి, పొడి చెత్తను వేరు చేయాలన్నారు. భూమిలో కుళ్ళిపోయే స్వభావం ఉన్న వ్యర్ధాలను పచ్చ కుండీలు, ప్లాస్టిక్ తదితరమైన వ్యర్ధ పదార్ధాలను ఎరుపు చెత్తకుండిలో వేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా, సాగర్ కాల్వల నుంచి నీరు విడుదలవుతున్నందున జిల్లాలోని ఆర్డబ్ల్యూఎస్ చెరువులన్నిటిని నింపాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిఓ ప్రభాకర్ రావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్స్‌ల రెన్యూవల్ పేరుతో వ్యాపారస్థులు మోసపోవద్దు : మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు



**చిలకలూరిపేట, జులై8, ప్రభాతవార్త:** వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్‌లు రెన్యువల్ పేరుతో జరిగే మోసాలకు గురికావద్దని మున్సిపల్ కమీషనర్ వ్యాపారస్తులను కోరారు. మంగళవారం కమీషనర్ శ్రీహరిబాబు ఛాంబర్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్స్‌లు రెన్యువల్ చేసుకోవాలని, లేని పక్షంలో దుకాణాలను సీజ్ చేస్తామని చెప్పి వ్యాపారస్తులను భయపెట్టి, బెదిరించడంతో పాటు అధికారుల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు. వారు సూచించిన ఫోన్‌పే నెంబర్లకు డబ్బులు పంపించి మోసపోతున్నారని కమీషనర్ అన్నారు. ట్రేడ్ లైసెన్స్‌లు చెల్లించాలని 9192097923 నెంబర్‌నుంచి వచ్చే ఫోన్‌కాల్స్‌ను నమ్మవద్దని, సూచించారు. ఇలా ఎవరైనా మోసాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

# మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానిని సత్కరించి అభినందించిన పలువురు నాయకులు




**చిలకలూరిపేటటౌన్, జులై8, ప్రభాతవార్త:** మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఇటీవల హర్యానా రాష్ట్రంలో జరిగిన నేషనల్ లెవల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొని మున్సిపాలిటీలో ప్రజల భాగస్వామ్యం, అభివృద్ధి, మెరుగైన సేవలు అనే అంశంపై ప్రసంగించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణానికి చెందిన టిడిపి నాయకులు అందెలకోటి, లోకేష్‌నాయకుడు మాదాసు భానుప్రసాద్, నాయకులు అచ్చుకోల మురళీకృష్ణ, తన్నీరు శ్రీనివాసరావులు చైర్మన్‌ను మంగళవారం ఆయన ఛాంబర్‌లో కలిసి శాలువాతో సత్కరించి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ పట్టణ పౌరుల అభిప్రాయాలను ఆ వేదికద్వారా దేశవ్యాప్త చర్చకు అవకాశం కల్పించడం హర్షణీయమని అన్నారు. పౌరుల ప్రశాంతమైన జీవనంలో ప్రజలు జరుపుకునే వేడుకలలో 200 డెసిబుల్స్‌కు పైగా శబ్ద కాలుష్యం వస్తుందని, ఇది మారాలి అని ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ సహకరించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# కావూరు హైస్కూల్‌ని సందర్శించి మధ్యాహ్న భోజనపధకాన్ని పరిశీలించిన డిఈఒ చంద్రకళ, ఫుడ్ కార్పొరేషన్ సభ్యురాలు జి దేవి

**చిలకలూరిపేట, జులై8, ప్రభాతవార్త:** మండలంలోని కావూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఫుడ్ కార్పొరేషన్ సభ్యురాలు జి దేవి మంగళవారం పరిశీలించారు. విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం నిర్వాహకులు సరిగా నిర్వహించడంలేదని ఆమె వెల్లడించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి సరైన సదుపాయాలు అందుతున్నాయా అని ఆరా తీసారు. రాగి జావ రుచిగా ఉండటంలేదని, అన్నం కూడా సరిగా ఉడకటం లేదని, విద్యార్థులు ఆమెకు తెలియచేశారు. తక్షణమే స్పందించిన ఆమె ఈ కార్యక్రమంలో తనతో పాటు ఈ తనిఖీలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళకు మధ్యాహ్న భోజనం తయారీలో పాఠశాలలో సరిగా లేదని, భవిష్యత్‌లో ఇలాంటి ఫిర్యాదులు వస్తే మెమో జారీ చేయవలసి ఉంటుందని హెచ్చరించారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**చిలకలూరిపేట, జులై8, ప్రభాతవార్త:** సంక్షేమపథకాల అమలులోకానీ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడం కానీ, రాజన్నా నీకు సాటి మరెవరూ లేరన్నా అని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త యం రాధాకృష్ణ కొనియాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్, పార్టీ నాయకులు షేక్ సలాం, షేక్ నసిరుద్దిన్, షేక్ బాజీ, అద్దంకి అనిల్‌కుమార్, చేరెడ్డి శ్రీరాంరెడ్డి, కోవూరి శ్రీధర్, యర్రగళ్ల రవి, నర్సి రెడ్డి, బి రామకోటేశ్వరరావు, కారుచోల స్వప్నకుమార్, జె రాజశేఖరరెడ్డి, మిరియాల వెంకటరత్నం, పి రాజు, దాసరి శ్యాంబాబు, షేక్ బాజీ, షేక్ హుస్సేన్, షేక్ ఖాజాబుడే, షేక్ ముజీబ్, కొండెబోయిన శ్రీనివాసరావు, పి వెంకటేశ్వర్లు, కాసయ్య, షేక్ భాషా, నాగులపాటి శ్రీనివాస్, పేరం చందు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# ఎన్‌ఆర్‌జిఎస్ అధ్వర్యంలో రైతు పొలంలో గులాబి తోటల పెంపకం ప్రారంభం




**యడ్లపాడు, జులై 8, ప్రభాతవార్త :** జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా ఉత్సాహ వంతమైన రైతులు తమ పొలంలో తోటల పెంపకానికి అవకాశం కల్పించటం జరిగిందని ఎంపీడివో హేమలతాదేవి తెలిపారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని సొలస గ్రామానికి చెందిన రైతు అంజమ్మ పొలంలో ఎకరంలో రెండు వేల గులాబి మొక్కల సాగుకు సంబంధించి మంగళవారం గులాబి మొక్కలు నాటడం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్‌అర్‌జీఎస్ అధ్వర్యంలో రైతులకు తోటల పెంపకానికి అవకాశం ఉందని దీనిని రైతులు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దావల వెంకయ్య, ఎంపీటీసి శ్రీనివాసరెడ్డి, ఎపివో సుందరావు, రైతులు, ఉపాది శ్రామికులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ 76వ జయంతి వేడుకలు



**యడ్లపాడు, జులై 8, ప్రభాతవార్త :** మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలో మహానేత మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి 76వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు వడ్డేపల్లి నరసింహారావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అశాజ్యోతి డాక్టర్ వైయస్అర్అని, అయన తీసుకు వచ్చిన అనేక సంక్షేమ పధకాలు నేటికి పేదప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని అన్నారు. అదేవిధంగా యడ్లపాడు, కారుచోల, బోయపాలెం, పుట్టకోట, ఉప్పరపాలెం తదితర గ్రామాలలో దివంగత నేత వైయస్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వడ్డేపల్లి నరసింహారావు, యజ్ఞేశ్వరరెడ్డి, పిడతల సాగర్, షేక్ సుభాని, పాల్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైకాపా ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు

**చిలకలూరిపేట, జులై8, ప్రభాతవార్త:** వైసిపి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలను పార్టీ



శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాజశేఖరరెడ్డి జయంతి పురస్కరించుకొని మాజీ మంత్రి విడదల రజిని ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు షేక్ దరియావలి ఆధ్వర్యంలో మాజీ మంత్రి విడదల రజిని నివాసంలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ దరియావలి కట్‌చేసి, పార్టీ శ్రేణులకు అందచేశారు. అనంతరం వైసిపి పల్నాడు జిల్లా యూత్ ప్రెసిడెంట్ కందుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైసిపి అభిమానులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. పట్టణంలోని భాస్కర్ సెంటర్ వద్దనున్న డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ దరియావలి, పార్టీ నాయకులు టి అంజిరెడ్డి, జయకుమార్, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు దేవినేని శంకరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ సుభాని, షేక్ సైదావలి, కొప్పురావూరి నాగేశ్వరరావు, ఆర్‌టిసి అంజిరెడ్డి, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని రాజశేఖరరెడ్డికి నివాళులు అర్పించారు.

# 10న అవగాహనలో మనమూ పాడుదాం రండి

**గుంటూరు కల్చరల్, జులై 8, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 20సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న మనమూ పాడుదాం రండి కార్యక్రమం జులై 10వ తేది గురువారం సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించబడు తుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. ఔత్సాహిక గాయనీ గాయకుల కోసం నిర్వహించబడే ఈ కార్యక్రమంలో సినిమా, ప్రైవేటు గీతాలు, పద్యాలతో పాల్గొన్న వారు అందర్ని అలరింపచేస్తారు. కొత్తగా పాడుతున్న వారికి సీనియర్ గాయనీ గాయకులు సలహాలు, సూచనలు ఇస్తారు. అనుభవం, వయస్సుతో సంబంధం లేకుండా ఎవరైన వచ్చి పాటలు పాడవచ్చని తెలియ జేస్తున్నారు. సీనియర్ గాయనీ గాయకులు మొగిలి, సాయి బాబు, యార్లగడ్డ లక్ష్మీలు ఈ 335వ మనమూ పాడుదాం రండి కార్యక్రమంలో అతిధులుగా పాల్గొంటారన్నారు.

# విద్యార్థుల విద్యాభివృద్ధికి మిషన్ ఫర్ ది యూత్ చేయూత

**గుంటూరు విద్య, జులై 8, ప్రభాతవార్త :** విద్యార్థుల విద్యాభివృద్ధికి యువత సామాజిక సాంఘీక ఆర్థికాభివృద్ధికి మిషన్ ఫర్ ద యూత్ ఎంతగానో కృషి చేయడం అభినందనీయమని మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద్‌బాబు పేర్కొన్నారు. స్థానికంగా జరిగిన విశ్రాంత పంచాయితీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ బుస్సా రత్నప్రసాద్ మాట్లాడుతూ అన్ని వర్గాల్లో ఉన్న పేద యువతను ఉద్యోగ వ్యాపార రంగాల్లో ప్రోత్సహించడానికి ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగస్తులందరూ భాగ స్వాములు కావాలని రత్నప్రసాద్ పిలుపునిచ్చారు .కార్యక్రమానికి



మిషన్ ఫర్ ది యూత్ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో నక్క ఆనంద్‌బాబుతో పాటు మాజీమంత్రి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ కూడా పాల్గొన్నారు. ఇరువురి చేతుల మీదుగా లోగో ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి మిషన్‌ఫర్‌దియూత్ చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ఈ తరహా కార్యక్రమాల్లో ఉద్యోగస్తులందరూ కూడా భాగస్వాములు కావాని పిలుపునిచ్చారు. హాజరైన గౌరవాధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ రత్నప్రసాద్ 1986 పిఆర్‌సి లో నష్టపోయిన అసిస్టెంట్ ఇంజనీర్లకు రూ.60కోట్లు సాధించడంలో, ఇంజనీర్లపై న్యాయంగా మోప బడిన విజిలెన్స్ కేసులు ఎత్తివేయ బడడానికి రత న్నప్రసాద్ కృషి ఎనలేనిద న్నారు. కార్యక్ర మంలో పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు జి.బ్రహ్మయ్య, కె.శివకుమార్, జి.అశోక్, జెడ్ రమేష్, కొరివి వినయ్‌కుమార్, ఆలా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# దినసరి వేతన ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింపచేయాలి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జులై8, ప్రభాతవార్త:** వర్సిటీలో ఏన్నో ఏళ్ళుగా దినసరి వేతన ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి టైం స్కేల్ కేటగిరి వర్తింప చేయాలని ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయూస్ అండ్ వర్కర్స్ యూనియన్ దినసరి ఉద్యోగుల కమిటీ మంగళవారం తాత్కాలిక వీసి ఆచార్య కె.గంగాధరరావు, తాత్కాలిక రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం లను కలిసి వినతిపత్రాలు అందజేశారు. తెలుగు అకాడమీలో పనిచేస్తున్న దినసరి వేతన ఉద్యోగులకు ఏపి హైకోర్టు ఆదేశాల మేరకు టైం స్కేల్ కేటగిరి వర్తింప చేస్తున్నారని నాగార్జున యూనివర్సిటీలో కూడా ఆ విధానం అమలు చేయాలని కోరారు. ఈమేరకు అధికారులు సానుకూలంగా స్పందించారని అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సి.హెచ్.గోపాలకృష్ణలు పేర్కొన్నారు.



# మాతృ అరోగ్యాన్ని ప్రోత్సహించటం చాలా ఉపయోగం

**యడ్లపాడు, జులై 8, ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ భార్య కస్తూరిబాయి గాంధీ జయంతి సందర్భ ముగా జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం ఏప్రిల్ 11వ తేది 2003లో అధికారికంగా గుర్తించిందని, వైట్ రిబ్బన్, వైట్ రిబ్బన్ అలయన్స్ ఇండియా, నేషనల్ సేఫ్ మదర్ వుడ్ డేగా దినోత్సవాన్ని జరుపుకుంటు



న్నామని, మాతృ అరోగ్య సురక్షితమైన ప్రసవ పద్దతులను నిర్దారించటము, మాతృ మరణాల రేటును తగ్గించటం కోసం వాదించటానికి ఒక వేదికగా పనిచేస్తుంది నరేంద్ర సువర్ణకుమారి పౌండేషన్ నిర్వహకురాలు నరేంద్ర సువర్ణ కుమారి పేర్కొన్నారు. యడ్లపాడు ప్రాథమిక వైద్యశాలలో మాతృ అరోగ్యాన్ని ప్రోత్సహించటం సంబంధించిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె వివరిస్తూ మానసిక అరోగ్య మద్దతును నొక్కి చెప్పే ఫ్రీ నేటల్ నుండి ప్రసవానంతరం దశ వరకు వివిధ ధశలు కలిగి ఉంటుందని, 1987 నుండి ప్రసూతి మరణాల రేటు 43శాతానికి తగ్గుదలకు దారితీసాయని, ప్రపంచవ్యాప్తంగా 800మంది మహిళలు ఇప్పటికి గర్భధారణ సంబంధిత సమస్యలకు గురి అవుతున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసూతి మరణాలలో 15శాతం భారతదేశం వాటా కలిగి ఉన్నదని, తగినంత ఫ్రీ నేటల్ కేర్ లేకపోవడం వలన ఏటా 44వేల మంది మహిళలు మరణాలను ఎదుర్కొంటున్నారన్నారు. తల్లి అరోగ్యం ప్రసవ భద్రత గురించి అవగాహన పెంచటం, సురక్షితమైన గర్భధారణ మరియు ప్రసవ పద్ధతుల కోసం న్యాయవాధి, విద్య మరియు మద్దతు ద్వారా ప్రసూతి మరణాలను రేటు తగ్గించటం, గర్భిణీ స్రీలకు ప్రసవానంతరం శ్రేయస్సుతో సహా సమగ్ర సంరక్షణను నిర్ధారించటం, మాతృత్వ సంక్షేమాన్ని పెంపొం దించడానికి ఎన్జీవోలు మరియు ప్రభుత్వ సంస్థల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి ప్రోత్స హించడం వంటివి చేయవల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంకు విచ్చేసిన వారికి పండ్లు, బిస్కెట్లు పంచడం జరిగింది.

# రాధికకు ఆర్థిక సహాయం అందించిన హైదరాబాద్ వాసి చంద్రకాంత్‌కు అభినందనలు : నగర కమిషనర్



**గుంటూరు తూర్పు, జులై 8 (ప్రభాతవార్త) :** నగరపాలక సంస్థ పరిధిలోని జిజిహెచ్ ఎదుట జీవనోపాధి కోసం టిఫిన్ బండి పెట్టుకోవాలని కలెక్టర్‌ని కోరిన అలవాల రాధికకు నగరపాలక సంస్థ కమీషనర్ స్థలం కేటాయించడంపై వివిధ మీడియా కథనాలకు స్పందించిన హైదరాబాద్ నివాసి సిహెచ్ చంద్రకాంత్ మంగళవారం నగర కమీషనర్ ఛాంబర్‌లో రాధిక, తన కుమారుడు యశ్వంత్‌కు రూ.5వేలు నగదు, నూతన బట్టలు అందించారు. ఈ సందర్భంగా కమీషనర్ తొలుత రాధికకు జిజిహెచ్ వద్ద పెట్టుకున్న టిఫిన్ బండి దగ్గర ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, రోజువారీ వ్యాపారం ఎలా ఉంది, యశ్వంత్ ఆరోగ్యంపై వివరాలు అడిగి తెలుసుకుని మాట్లాడుతూ రాధికకు ఏ సమస్య ఎదురైనా తమ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. రాధిక సమస్యను మీడియా కథనాల ద్వారా తెలుసుకొని గుంటూరు వచ్చి ఆర్థిక సహాయం అందించిన చంద్రకాంత్‌ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.

# గాజులంక, పోతార్లంక గ్రామాల్లో పొలం పిలుస్తుంది

**కొల్లూరు, జులై 8 (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని గాజులంక, పోతార్లంక గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి నరేంద్రబాబు అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామసభ నిర్వహించి గ్రామసభ నందు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంటను ముందుపై రైతులకు అవగాహన కల్పించారు. పంట నమోదు రైతులు చేయించుకోవడం వల్ల ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వం నుండి వచ్చు ఇన్‌పుట్ సబ్సిడీని పొందటానికి మరియు క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవడానికి రైతులు పండించిన పంటను అమ్మటం కొరకు ఈ పంట నమోదు చేసుకోవడం వలన రైతులకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. గ్రామంలోని కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు అందించారు. కౌలు గుర్తింపు కార్డులు పొందాలని సూచించారు. కౌలు గుర్తింపు కార్డులు పొందిన రైతులు జేఎల్‌జి గ్రూపులుగా ఏర్పడి బ్యాంకు నందు క్రాప్‌లోన్ పొందుటకు వినియోగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పిహెచ్ఎలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# శానిటేషన్ పనులపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది

## -మున్సిపల్ ఛైర్మన్ రాధిక



**తెనాలి, జులై 8 (ప్రభాతవార్త) :** పట్టణంలో శానిటేషన్ పనులపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని మున్సిపల్ ఛైర్మన్ తాడిబోయిన రాధిక పేర్కొన్నారు. మంగళవారం పురపాలక సంఘ పరిధిలోని 23, 24వార్డు నందు నిర్వహించిన మెయిన్ డ్రైవ్/ స్పెషల్ శానిటేషన్ వర్క్ పనులను పర్యవేక్షణ చేసి మున్సిపల్ అధికారులకు శానిటేషన్ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. స్వచ్ఛ తెనాలికి అధికారులు సమన్వయంతో పని చేయాలని, అందుకు ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని, మూడు బుట్టల విధానం పాటించాలని, తడిచెత్త, పొడిచెత్త వేర్వేరుగా ఉంచి పారిశుద్ధ్య కార్మికులకి అందించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ పెదలంక లక్ష్మీలావణ్య, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ముప్వా ఏసుబాబు, టౌన్ ప్లానింగ్ అధికారి సాంబశివరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జీవితాంతం కాంగ్రెస్ వాది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి : డాక్టర్ సాంబశివుడు

**తెనాలి, జులై 8, (ప్రభాతవార్త) :** తన జీవితం మొత్తం కాంగ్రెస్ పార్టీకి ధారపోసిన వైఎస్ జగన్మోహనరెడ్డి పేదల మనస్సులో చిరస్థాయిగా నిలిచారని తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకుడిగా తన ప్రస్థానం ప్రారంభించి ముఖ్యమంత్రిగా ఎదిగారని, తన జీవితాంతం కాంగ్రెస్ పార్టీకి సేవ చేశారని, అంతే కాకుండా ముఖ్యమంత్రిగా అనేక ప్రజాపయోగ పథకాలు ప్రవేశపెట్టారని, ముఖ్యంగా ఇళ్ళులేని పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళు కట్టించారని, వైద్యం చేయించుకోలేని పేదవారి కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీతో ఎంతో ఖరీదైన వైద్యాన్ని పేదలకి అందేటట్టు చేశారని పేర్కొన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని కుటుంబానికి సమాజానికి అండగా నిలవాలనే సదుద్దేశ్యంతో వారికి ఫీజు రీయంబర్స్‌మెంట్ ప్రవేశపెట్టిన, మన ప్రియతమనేత రాజశేఖర్‌రెడ్డి అని, పోటీ చేసిన ప్రతి ఎన్నికల్లో ఓటమి ఎరుగని నేతని, మాజీ ప్రధాని ఇందిగాంధీ అన్నా ఒకసార ఓడిపోయింది, రాజశేఖర్‌రెడ్డి ఓటమి ఎరుగని ధీరుడని పేర్కొన్నారు. ఆయన వారసులం అని చెప్పుకునే వారు ఆయన ఆస్తికి కుటుంబానికి వారసులు, ఆయన ఆశయాలకు వారసులు కాదని, కాంగ్రెస్ వాదులే వైఎస్ఆర్‌కి నిజమైన వారసులని డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నూరు నాగసూర్యశశిధర్‌రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్లపూడి బుల్లియ్య, పెనుగొండ శివకుమార్, భీమా రమేష్, స్టీవెన్‌బాబు, కార్తీక్, అయ్యప్ప, రాయప్ప, సుబ్బారావు, వీరాస్వామి, పోలేరయ్య, వెంకటేష్, శ్రీనివాస్, ఆలా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సామూహిక షిర్డీసాయి వ్రతాలు



**గుంటూరు కల్చరల్, జులై 8, ప్రభాతవార్త :** స్థానిక వికాస్‌నగర్‌లోని షిర్డిసాయి మందిరంలో గురువారం మందిర 26వ వార్షికోత్సవ వేడుకలు పూర్ణచంద్రరావు దంపతులు మరియు పాలకమండలి ఆధ్వర్యంలో విశేషంగా నిర్వహిస్తున్న క్రమంలో మంగళవారం ఉదయం షిర్డిసాయి ని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు, సామూహిక షిర్డిసాయి సత్యవ్రతాలు సువాసినులచే ఆలయ అర్చకులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్న హారతి అనంతరం తీర్ధప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ బుధవారం ఉదయం బాబావారి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహాహారతి జరుగుతాయని తెలిపారు.

# గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ



**తిరువూరు, జులై 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మండలం ఆంజనేయపురం గ్రామంలో గొర్రెలకు నత్తలకు నత్తల నివారణ మందు వేసే కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడి కుటుంబరావు వెటర్నరీ డాక్టర్ శ్వేత, వెటర్నరీ అసిస్టెంట్ రవి, నారాయణరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పని,మడమ తిప్పని నాయకుడు వైఎస్సార్

## -మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి

**చింతలపూడి(పొన్నూరు), జూలై 8,ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఏది అవసరమో తెలుసుకొని ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలను అమలు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మాట తప్పని-మడమ తిప్పని నాయకుడిగా కీర్తి గడించారని మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో మంగళవారం వైఎస్సార్ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేసి ప్రజలకు అందించారన్నారు. అన్ని వర్గాల ప్రజలు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ పాలనలో సుఖసంతోషాలతో ఉన్నార న్నారు. వైఎస్సార్ తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కూడా తన ఐదేళ్ళ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించి పేదరిక నిర్మూలనకు కృషి చేశారన్నారు. జగన్ హయాంలో రెండు సంవత్సరాలు కరోనా మహమ్మారి తాండవం చేసినప్పటికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఎప్పుడూ విస్మరించలేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో మీన మేషాలు లెక్కిస్తుందన్నారు. వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీని వరుసగా రెండుసార్లు అధికారంలోకి తెచ్చిన ఘనత వైఎస్సార్‌దేనన్నారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకటేశ్వరరావు, దేరకొండ గోపి, చింతలపూడి మురళీకృష్ణ, మంద్రు అనిత తదితరులు పాల్గొన్నారు.



# విత్తన శుద్ధితో చీడపీడలకు దూరం

## -మండల వ్యవసాయాధికారి ఆర్.వెంకటేశ్వరరావు

**పొన్నూరు, జూలై 8,ప్రభాతవార్త:** విత్తన శుద్ధి చేయడం ద్వారా చీడ పీడలకు దూరంగా ఉండవచ్చని మండల వ్యవసాయాధికారి ఆర్.వెంకటేశ్వరరావు




సూచించారు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు, కట్టెంపూడి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కిలో వరి విత్తనాలకు మూడు గ్రాముల కార్బెండిజమ్, 10గ్రాముల సూడోమోనాస్ జీవన శిలీంధ్ర నాశనితో విత్తన శుద్ధి చేసి వరివిత్తనాలను వెదసాగు చేయడం కానీ, చల్లడం కానీ చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు నాణ్యమైన విషరహిత పంటలు పొందవచ్చున్నారు. బీజామృతముతో వరి విత్తన శుద్ధి చేయడం ద్వారా భూమి ద్వారా విత్తనముల ద్వారా వ్యాపించే తెగుళ్ళను నివారించుకోవచ్చున్నారు. దీని ద్వారా తొలిదశలో వ్యాపించే అగ్గి తెగులు, పాము పొడ తెగుళ్ళను నివారించుకోవచ్చున్నారు. వరి వెద సాగుచేయు రైతులు విత్తిన 48గంటల్లోపు పెండిమిధాలిన్ 38.7శాతం స్టాంప్ ఎకరాకు ఒక లీటరు కలిపిన మందును పిచికారి చేయాలన్నారు. కౌలు రైతులు తప్పని సరిగా సీసీఆర్సీ కార్డులను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, వ్యవసాయ సహాకులు కె.సుమజాగాంధీ, ఎంపిఈఓ ఎస్.సురేష్‌బాబు రైతులు పాల్గొన్నారు.

# పంచాయితీ పురోగతి సూచికపై పూర్తి శిక్షణ పొందాలి

## -ఎంపిడిఓ టి.ఊహారాణి

**పొన్నూరు, జూలై 8,ప్రభాతవార్త:** గ్రామ పంచాయితీల పురోగతి సూచికపై అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తహశీల్దార్ శ్రీనివాసశర్మ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమంలో శిక్షణ పొందేందుకు వచ్చిన అధికారులు, సిబ్బంది శిక్షణను





పూర్తిస్థాయి శిక్షణ పొందాలని ఎంపిడిఓ టి.ఊహారాణి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. పంచాయితీకార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, సంబంధిత శాఖల సిబ్బంది ట్రైనర్లు ఇస్తున్న శిక్షణపై పూర్తిస్థాయి పట్టు సాధించాలన్నారు. తద్వారా గ్రామ పంచాయితీలను ఏ విధంగా బలోపేతం చేయాలో ఆలోచన చేసి ప్రణాళికను రూపొందించి ముందుకు సాగు వీలుంటుందన్నారు. మొక్కుబడిగా కాకుండా పూర్తిస్థాయిలో వినియోగించుకునే విధంగా చూసుకోవాలన్నారు. శిక్షణ పొందడం ద్వారా పంచాయితీలను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవచ్చు..? ఏయే నిధులను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవచ్చు అనే విషయాలను తెలుసుకొనే వీలు కలుగుతుందన్నారు. శిక్షణ రీసోర్స్ పర్సన్, పంచాయితీ కార్యదర్శి టి.సాయి శ్రీనివాస్, డిజిటల్ అసిస్టెంట్లు ఎన్‌విఎల్ త్రివేణి, బి.ఆదినారాయణ శిక్షణా అంశాలను వివరించారు.

# వైకాపా నాయకుడు అంబటిపై కేసు నమోదు చేయాలి

## -అర్బన్ స్టేషన్‌లో టిడిపి నాయకుల ఫిర్యాదు

**పొన్నూరు, జూలై 8,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌పై అసత్య ప్రచారాలు చేసేవారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ టిడిపి నాయకులు మంగళవారం అర్బన్ సిఐ లావూరి ప్రచారాలకు దిగారన్నారు. అంతే కాకుండా గతంలో నియోజకవర్గంలో జరిగిన కొన్ని సంఘటనలను ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌పైఆపాదించి సమాజంలో ప్రజల్లో ఆయన పట్ల వ్యతిరేక



వీరానాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. విద్వేషాలు రెచ్చగొడుతున్న అంబటి మురళీకృష్ణపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అనని మాటలను అన్నట్లుగా అసత్య ప్రచారాలు చేయడమే కాకుండా ఎమ్మెల్యే మాటలను ఎడిట్‌చేసి, వీడియోలను మార్ఫింగ్ చేసి వైకాపా నాయకుడు అంబటి మురళీకృష్ణ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నార న్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన దాడిని రాజకీయ ప్రేరేపిత దాడిగా చిత్రీకరించి దురుద్దేశంతోనే ఈ అసత్య భావం తీసుకునివచ్చేలా కుట్రపూరితంగా అంబటి మురళీకృష్ణ, ఆయన బృందం గత కొన్ని రోజులుగా పథకం ప్రకారం పనిచేస్తున్నారన్నారు. అసత్య కథనాలను అభూత కల్పనల ప్రచారాలను నిలిపి వేయించాలని, సిఐకి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాదల వెంకటేశ్వరరావు, తోట ప్రసాద్, బొర్రు రామా రావు, పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ బాజి సాహెబ్, మగ్బుల్‌బేగ్, ఆకుల సాంబ శివరావు, యరసాని శ్రీరామమూర్తి, కత్తుల రవికిరణ్, చలంశెట్టి సీతా రామయ్య, తదితరులున్నారు.

# ఆర్టీసి బస్సు సర్వీస్‌లను పరిశీలించిన డిపిటిఓ అజిత కుమారి

**నరసరావుపేట, జూలై 8 ప్రభాతవార్త :** ఆర్టీసి బస్సు సర్వీస్‌లను నరసరావుపేట డిపో పరిధిలో మంగళవారం సంస్థ డిపిటిఓఅజిత కుమారి పరిశీలించారు. వారు స్థానిక గ్యారేజిని సందర్శించారు. అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. ఆగస్టు 15నుండి ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చే మహిళలకు ఉచిత బస్సు సర్వీస్‌ల



కొరకు ప్రత్యేక పరిశీలన నిర్వహించారు. బస్సు సర్వీస్‌లకు సబంధించి రోడ్డు టెస్ట్ నిర్వహించారు. ప్రత్యేకంగా ప్రభుత్వ పథకానికి సంబంధించి సర్వీస్‌లను సిద్దం చేయాలని, వాటికి అవసరమైన మెయింటైన్స్ చూసుకోవాలని సూచనలు చేసారు. ఉచిత బస్సు పథకానికి సంబంధించి రోడ్లు పై తిరిగే బస్సులు ఎటువంటి బ్రేక్ డౌన్ కాకుండా చూసుకోవాలని డిపిటిఓ అజిత కుమారి ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో డిపో మేనేజర్‌బి శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.3లక్షలతో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో మరమ్మత్తులు

**నరసరావుపేట, జూలై 8 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ రామకృష్ణ ఓరియంటల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల డైమండ్ జూబ్లీనిపురస్కరించుకుని 1990-91బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాల భవనాలకు రూ.3లక్షల వ్యయంతో మరమ్మత్తులు చేయించారు.రంగులు వేసి అందంగా ముస్తాబు చేసారు. సుమారు 20ఏళ్ల నాటి భవనానికి పెచ్చులూడి , గోడలకు పగుళ్లు రావటంతో పూర్వ విద్యార్థులు ఉత్సవాలకు తగిన విధంగా రంగులు అద్దారు. తాము చదువుకున్న పాఠశాల భవనాన్ని తీర్చిదిద్దేందుకు ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థులను పాఠశాల హెచ్ఎం బి సత్యనారాయణ సింగ్ అభినందించారు.

# నియోజకవర్గంలో మాజీ సిఎం వైఎస్ జయంతి

## సేవకార్యక్రమాలు, పట్టణంలో బైక్ ర్యాలీ

**నరసరావుపేట, జూలై 8 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో మంగళవారం ఘనంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి76వ జయంతి కార్యక్రమాన్ని జిల్లా వైఎస్సార్‌సిపి అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అదే విధంగా కార్యాలయంతో పాటు రామిరెడ్డి పేట, బైపాస్ రోడ్డు, మిట్ట బజార్, షాలెం నగర్, కేర్ పబ్లిక్ స్కూల్, బీసీ కాలనీ, క్రిస్టియన్‌పాలెం, రెడ్డి నగర్, ప్రకాష్‌నగర్ రిక్షా సెంటర్‌లలో వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి తెలిపారు. ద్విచక్రవాహనాలతో భారీ ర్యాలీ చేసారు. నాయకులు, కార్య కర్తలనుద్దేశించి డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ మరణం లేని రాజు డాక్టర్ వైఎస్ అన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో రికార్డుగా పేర్కొన్నారు. పేద వర్గాల వారి కోసం ఆరోగ్యశ్రీ, 108, 104, 4శాతం రిజర్వేషన్లు వంటివి పేదలగుండెల్లో నిలిచిపోతాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం పులిని చూసి వాతాలు పెట్టుకున్న విధంగా




ప్రజలకు ఇవ్వలేని హామీలుచెప్పి మోసం చేసారన్నారు. కూటమి ప్రభుత్వం పై ప్రజలపై తీవ్ర ఆగ్రహం ఉన్నారని పేర్కొన్నారు. ఏ రోజు ఎన్నికలు వచ్చిన ప్రజలు ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని తిరిగి చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పల్నాడు జిల్లాను వైఎస్సాం ోసిపికి కంచుకోటగా మారుస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెంట మండల, పట్టణ పార్టీ కన్వీనర్‌లు, అధ్యక్షులు, వివిధ విభాగాల నాయకులు , స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణంలో తెదేపా ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు

**నరసరావుపేట టౌన్, జూలై 8 ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదేశాల మేరకు మంగళవారంస్థానిక 3వ వార్డు పరిధిలో తెలుగుదేశం పార్టీ నాయకులు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి నాయకులువలిశెట్టి నరసింహారావు నాయకత్వం వహించారు. వార్డు పరిధిలోని నిమ్మతోటలో ప్రత్యేకంగా శానిటేషన్ చేపట్టమన్నారు. అదేవిధంగా డ్రైన్లులో ప్రత్యేకంగా సిల్ట్ తొలిగించి స్థానికుల సమస్యలు పరిష్కారించటం జరిగిందన్నారు. కార్యక్రమానికి సహకారం అందించిన నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బందికి నాయకులు నరసింహారావు కృతఘ్నుతలు తెలిపారు.

# అంజిరెడ్డి హాస్పిటల్స్‌లో విజయవంతంగా అరుదైన శస్త్ర చికిత్స

**నరసరావుపేట, జూలై 8 ప్రభాతవార్త :** పట్టణంలోని డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్స్‌లో ఆరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించారు.వివరాలను విలేకరుల సమావేశంలో ఎండి డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ నవీన్ సుంకర




మంగళవారం తెలియచేసారు. గురజాలకు చెందిన మరియమ్మ ఆటోలో ప్రయాణిస్తూ రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ సంఘటనలో ఆమె కాలు పూర్తిగా నుజ్జు-నుజ్జుగా మారింది. ప్రముఖ వైద్యశాలలో మరియమ్మకు చికిత్స చేయించారు.కాలు పూర్తిగా తొలిగించాలని అక్కడి వైద్యులు చెప్పాటంతో పాటు, సరైన ఫలితం లేక పోవటంతో నరసరావుపేట అంజిరెడ్డి హాస్పిటల్స్‌లో చేర్చారు. ఆధునిక టెక్నాలజితో క్లిష్టమైన ఆపరేషన్‌లు విజయవంతంగా చేసారు. అనంతరం ప్లాస్టిక్ సర్జన్ సహకారంతో డీబ్రిడ్మెంట్ చేసి చర్మ పునరుద్దరణ చేసారు. మొదటి సర్జరీలోరీ కన్‌స్ట్రక్షన్, రెండవ సర్జరీలో డిబ్రేట్ మెంట్, 3వ సర్జరీలో డిబ్రాయిడ్‌మెంట్, నాలుగవ సర్జరీలో మెలీలియోస్ ఫిక్సేషన్, తదితర 8సర్జరీలు నిర్వహించారు. లక్షల్లో వ్యయం అయ్యే శస్త్రచికిత్సలను ఈఎస్ఐ కార్డు పేషెంట్‌కు ఉండటంతో పూర్తి నగదు రహిత వైద్య సేవలను అందించటం జరిగింది. పల్నాడు జిల్లాతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలోనూ ఇటువంటి క్లిష్టమైన శస్త్ర చికిత్సలు ఇప్పటి వరకు నిర్వహించ లేదన్నారు. తమ అంజిరెడ్డి హాస్పిటల్స్ లో అందించే అత్యధునిక వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎండి డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ సత్యనారాయణ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీపై వైకాపా నియోజకవర్గస్థాయి సమావేశం

మాచర్ల, జులై 8 ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరు బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం మాచర్ల



పట్టణంలోని కార్యాలయంలో మంగళవారం జరిగింది. చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకుతెస్తూ జరిగిన కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ వైకాపా ముఖ్యనేతలు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి సందర్భంగా పట్టణంలోని వైకాపా కార్యాలయంలో పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు. రక్తదాన శిబిరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దళితుల ఆర్థికాభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎస్సీ కార్పొరేషన్

**మాచర్ల, జులై 8 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ఎస్సీ కాంప్లెక్సు లోన్స్ తీసుకున్న లబ్ధిదారుల అవగాహన సదస్సులో ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ పాల్గొని దళితులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి



చెందాలన్న దృఢ సంకల్పంతో పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా, ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా ఎస్సీ కుటుంబాలు, ఎస్సీ కాలనీలు, ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో దళితులకు సంబంధించి 27 సంక్షేమ పథకాలు రద్దు, ఎస్సీ సబ్ ప్లాన్, కార్పొరేషన్ నిధులు దోచుకున్న దొంగ జగన్ అని గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వంలో ఎంతోమంది దళితులు హత్యలకు, దళిత మహిళలు అత్యాచారాలకు గురయ్యారని వాపోయారు. గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు, ఎస్సీ కాంప్లెక్సు లబ్ధిదారులు పాత బకాయిలను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీల సంక్షేమానికి 20 వేల కోట్ల రూపాయలు కేటాయించిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని, దళితులందరూ చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఏఈఓలు ఈశ్వరయ్య, రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులు, వివిధ ఎస్సీ సంఘ నేతలు పాల్గొన్నారు.

# నేటి దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

## -మేకపోతుల శ్రీనివాసరెడ్డి

**మాచర్ల, జులై 8 ప్రభాతవార్త:** అనేక కార్మిక సంఘాల ఐక్యతతో ఈ నెల 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి కోరారు. స్థానికి సీపీఐ కార్యాలయంలో మంగళవారం శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో కార్మికులకు సంక్షేమం కరవైంద న్నారు. ఎన్నో ఏళ్ల పోరాటాల ఫలితంగా సాధించ ుకున్న కార్మికుల హక్కులను నేటి ప్రభుత్వాలు కాలరాస్తు న్నాయ న్నారు. కార్పొరేట్లకు



దోచి పెట్టడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం సాగుతుందన్నారు. పెంచిన పనిగంటలను తగ్గించి పాత పద్ధతిని 8 గంటలకే పరిమితం చేయాలన్నారు. కనీస వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలని, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టీకరణ నిలిపివేయాలని, ముఠా, రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలకులకు కనువిప్పు కలిగేలా కార్మికులు, ప్రజా సంఘాలు ప్రజలు భారీగా పాల్గొని దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో టౌన్ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**బాపట్ల,జులై8,ప్రభాతవార్త:** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు బాపట్ల నాయకులు శరత్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం నిర్వహిస్తున్న కార్మికులు కూడా నిరవధిక సమ్మెలోకి వెళ్లి ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు.ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్,సెమిస్కిల్డ్ వేతనాలు అమలుచేయాలన్నారు.జీవో నెంబర్ 36



వద్ద సిఐటియూ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనలు చేస్తూ నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15రోజుల నుండి వేతనాలు పెంచాలని,సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న రాష్ట్రప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు నేడు చలో విజయవాడకి తరలిరావాల న్నారు.జూలై 4నుండి అత్యవసరాలు మంచి నీళ్లు,విద్యుత్తు లాంటి విధులు ప్రకారం 24,500 వేతనం అమలు చేయాలన్నారు.తక్షణం తల్లికివందనం ఇవ్వాలిని ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమపథకాలు అమలుచేయా లన్నారు.బాపట్ల జిల్లా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు యూనియన్ నాయకులు రత్నం,నాని,అశోక్, బాపట్ల పట్టణ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మురళీకృష్ణ, హరిబాబు, సాంబి రెడ్డి,ప్రమీల,నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఫ్‌పిఓల ద్వారా రైతన్నలకు లాభసాటి

**కర్లపాలెం,జులై8,ప్రభాతవార్త:** ఎఫ్ పి ఓ ల ద్వారా రైతన్నలకు లాభసాటి అని హార్టికల్చర్ వ్యవసాయ అధికారి జె డి ఏ ముని రెడ్డి అన్నారు.మంగళవారం కర్లపాలెం మండలం యాజలి గ్రామంలోని యాజలి రైతుల ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెనీను హార్టికల్చర్ వ్యవసాయ అధికారులుసందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీసుకెళుతున్న ఇక్కుర్తి లక్ష్మీ నరసింహను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా క్లస్టర్ డెవలప్మెంట్ తో చాలా లాభాలు ఉన్నాయని ఆయన అన్నారు మన రాష్ట్రంలో 21 ప్రాజెక్టులు లోగాను మహారాష్ట్ర ముందుండగా రెండో స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉందని అన్నారు. హార్టికల్చర్ లో కూడా క్లస్టర్ డెవలప్మెంట్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు . విత్తనాలు కొనుగోలు




మైక్రోసాఫ్ట్ అధినేతలు కొనుగోలు, ఉత్పత్తిదారులను తో మీటింగ్ ఏర్పాటు ఢిల్లీ గుజరాత్, ముంబై హైదరాబాదులో ఏర్పాటు చేసి, ఎగుమతి చేయటం వల్ల నాణ్యమైన సేంద్రియ పద్ధతిలో పండించిన పసుపు ధరకు మద్దతు ధర 14000 కింటా ఉండగా ఇప్పుడు కింట 15 వేలకు రేట్ పెరిగిందని, అదేవిధంగా అనంతపురం కడపలలో పచ్చ అరటి ఎక్స్పోర్ట్ చేయటం వల్ల కిలో 12 రూపాయలు ఉన్న అరటి ఇప్పుడు 25 రూపాయలకు పెరిగిందన్నారు. ఇలా ఎక్స్పోర్ట్ చేసే కంపెనీలు 18 కంపెనీలు పోటీ పడుతున్నాయని ఎక్స్పోర్ట్ చేయటం వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎఫ్ పి ఓల ద్వారా విదేశాలకు ఎగుమతి పంపించగలిగితే రైతన్నలు ఎక్కువ ఆదాయంతో పాటు పంట దిగుబడి వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. హార్టికల్చర్ వ్యవసాయ రిటైర్ జెడి విద్యాశంకర్ మాట్లాడుతూ యువకుడిగా రైతన్నలకు అవగాహన కల్పించి ఎఫ్ పి ఓ ల ద్వారా లాభసాటిగా ముందుకు నుండి అమ్మే వరకు రైతన్నలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమస్యలు తీర్చడానికి క్లస్టర్ డెవలప్మెంట్ ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు.క్లస్టర్ ఏర్పాటు చేసుకొని మిర్చి పంటను మనమే విదేశాలకు ఎగుమతి చేసిన విధంగా ముందుకు రావాలని రైతులకు సూచించారు. మిర్చి పంటను క్లస్టర్ విధానాల ద్వారా రామకృష్ణ మిర్చి పంటను కొనుగోలు చేయుటకు ముందుకు వచ్చారన్నారు.ఇక్కుర్తి లక్ష్మీనరసింహ మాట్లాడుతూ రైతులను సభ్యులుగా చేర్చుకొని తక్కువ ధరలకు వ్యవసాయ పరికరాలు సరఫరా చేయడం ద్వారా, నిపుణుల సాంకేతిక సలహాలు, గిడ్డంగుల సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవడం రైతులు పండించిన పంటకు వారే అమ్ముకోవడం ద్వారా లాభాలు ఎలా సంపాదించాలో , ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ లో సభ్యత్వం ద్వారా అవగాహన కలోపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో డిహెచ్‌ఓ కలిం,హెచ్‌ఓ ఉష,అలైక్య,విహెచ్‌ఏ భవాని, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలో ఉన్న దుకాణాలలో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు

**పిట్టలవానిపాలెం,జులై08,ప్రభాతవార్త:** విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలో ఉన్న దుకాణాలలో సిగరెట్లు, పాన్, గుట్కా, గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని చందోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం.వి శివ కుమార్ అన్నారు.



మంగళవారం జిలా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా చందోలు పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం వి శివకుమార్ తమ పరిధిలో ఉన్న విద్యాసంస్థల సమీపంలోని దుకాణాలు, బడ్డీ కొట్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. విద్యాసంస్థలలో ఎస్ఐ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సిగరెట్లు, పాన్, గుట్కా, గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తుల వలన కలిగే అనర్థాల గురించి వివరించారు. ఈ తనిఖీలను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలో ఉన్న దుకాణాలలో సిగరెట్లు, పాన్, గుట్కా, గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదనే నిబంధన ఉన్నదని తెలిపారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమం లో భాగంగా పిట్టల వారి పాలెం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలల సమీపంలోని దుకాణాలను ముమ్మరంగా తనిఖీ చేయడం జరిగింద న్నారు. నిబంధనలను ఉల్లంఘించి పొగాకు ఉత్పత్తులు, పాన్, గుట్కా వంటి వాటిని విక్రయిస్తున్న వారి పై సిఓటిపిఏ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.మాదకద్రవ్యాలు లేని ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు లేదా టోల్ ఫ్రీ నంబర్ 1972 కు కాల్ చేయాలని తెలిపారు.

# కౌలు రైతులు కౌలు కార్డులు తప్పనిసరిగా తీసుకోవాలి

**బాపట్ల,జులై08,ప్రభాతవార్త:** కౌలు రైతులు కౌలు కార్డులు తప్పనిసరిగా తీసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు కె ధనరాజ్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని కంకటపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కౌలు రైతు కార్డులు తీసుకోవడం ద్వారా కౌలు రైతు రుణం మంజూరు చేస్తారన్నారు.పంట నమోదు ప్రక్రియ చేయించుకోవడం,ధాన్యం కొనుగోలుకు ఉపయోగపడుతుందన్నారు.వరి రైతులకు ఎకరాకు రూ.800లు కట్టి పంట ఇన్స్యూరెన్స్ చేయించుకుంటే అనుకోకుండా పంట నష్టపోయినప్పుడు ఎకరాకు రూ.40వేలు ఇన్స్యూరెన్స్ కంపెనీ చెల్లిస్తుందన్నారు.ఈనెల 10వ తేదిన పంట నమోదు ప్రక్రియ మొదలౌతుందని రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలన్నారు.రైతులు విత్తనాన్ని ఎంచుకోవడంలో మెలుకవులను పాటించాలన్నారు.రైతులు ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలన్నారు.ఈ కార్యాక్రమంలో వ్యవసాయ అధికారి కె శారద మరియు విఎఎ విజయ శ్రీ, రైతులు పాల్గొన్నారు.

# కాపునాడు మండల అధ్యక్షులు పూర్ణయ్య అకాలమృతి

**కారంపూడి, జులై 8 ప్రభాతవార్త:** కాపునాడు మండల అధ్యక్షులు ఏనాదుల పూర్ణయ్య(45) సోమవారం అకాల మృతి చెందారు. కారంపూడి ఆదినారాయణ కాలనీలో నివాసముంటున్న ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మరణించారు. ఆయనకు ఇద్దరు కుమారులు. స్థానిక కాపునాడు నాయకులు ఆయన మృతికి సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వినుకొండ పేరయ్య, ఆర్ఎంపీ డాక్టర్ల యూనియన్ నాయకులు డాక్టర్ సాయినాయక్ తదితరులు ఉన్నారు.

# విద్యాసంస్థల సమీపంలో సిగరెట్లు, పాన్, గుట్కా, గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించం

## బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**బాపట్ల, జులై08,ప్రభాతవార్త:** విద్యాసంస్థల సమీపంలో సిగరెట్లు, పాన్, గుట్కా, గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. మంగళవారం ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పోలీస్ అధికారులు తమ



పరిధిలో ఉన్న విద్యాసంస్థల సమీపంలోని దుకాణాలు, బడ్డీ కొట్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఈగల్ చీఫ్ కే రవికృష్ణ ఐపీఎస్ సూచనల మేరకు బాపట్ల జిల్లా ఈగల్ సెల్ సిబ్బంది కూడా ఈ తనిఖీలలో పాల్గొన్నారు. తనిఖీల అనంతరం పోలీస్ అధికారులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సిగరెట్లు, పాన్, గుట్కా, గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తుల వలన కలిగే అనర్థాల గురించి వివరించారు. ఈ తనిఖీలను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలో ఉన్న దుకాణాలలో సిగరెట్లు, పాన్, గుట్కా, గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలల సమీపంలోని దుకాణాలను సంబంధిత పోలీస్ అధికారులు ముమ్మరంగా తనిఖీ చేశారని ఆయన అన్నారు. నిబంధనలను ఉల్లంఘించి పొగాకు ఉత్పత్తులు, పాన్, గుట్కా వంటి వాటిని విక్రయిస్తున్న వారి పై సిఓటిపిఏ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, ఆ లక్ష్య సాధన కోసం కృషి చేసే సమయంలో విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందన్నారు. యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే మత్తుపదార్థాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్నవారు లేదా అక్రమంగా వాటిని విక్రయిస్తున్నవారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా చేస్తే వారిపై ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మాదకద్రవ్యాలు లేని ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు లేదా టోల్ ఫ్రీ నంబర్ 1972 కు కాల్ చేయాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.

# బిసి సర్టిఫికేట్లు మంజూరు కొరకు వినతిపత్రం అందజేత

**నకరికల్లు, జూలై 8 ప్రభాతవార్త :** మండలంలోని చేజర్ల, కుంకులగుంట గ్రామాలకు చెందిన కాపులను గతంలో ఉన్న విధంగాబిసి–ఎలుగా గుర్తించాలని వారికి సర్టిఫికేట్‌లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే



కన్నా లక్ష్మీనారాయణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజి చౌదరి పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌కు వినతిపత్రం అందించారు. మంగళవారం వారుసమస్యను మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి న్యాయం చేయలన్నారు. కాగా ఉద్యోగ నియమాకాలలో వారికి జరుగుతున్న నష్టాన్ని ఈ సందర్భంగా వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పల్నాడు జిల్లా కలెక్టర్‌తోనేరుగా ఫోన్‌లో మాట్లాడారు. ఇందుకు సంబంధించి ఇబ్బందులు ఉంటే ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు దృష్టికి సైతం తీసుకుని వెళతామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హామీ ఇచ్చారు.

# కార్యకర్తలు,ప్రజలకే సిఎం తొలి ప్రాధాన్యత

## క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జులై8, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వ ఏడాది పాలన, ప్రభుత్వ పనితీరు, ప్రజలకు అందించిన సంక్షేమం,రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన భాద్యత టిడిపి శ్రేణులదేనని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం టిడిపి క్యాంప్



కార్యాలయంలో బూత్ క్లస్టర్స్ మరియు యూనిట్ ఇన్‌చార్జిలు, నాదెండ్ల, యడ్లపాడు మండల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం ప్రధాన ఉద్దేశాన్ని, ప్రభుత్వ ఆలోచనలను, పార్టీ భవిష్యత్ లక్ష్యాలను ప్రత్తిపాటి వారికి వివరించారు. పదవులు పొందినవారు ప్రజల్లోకి వెళ్లకపోతే కోరి సమస్యలు తెచ్చుకున్నట్లేనని తెలిపారు. శాశ్వత అధికారమే లక్ష్యంగా గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలన్నారు. ప్రధానంగా పట్టణ పరిధిలోని ఇన్‌చార్జిలు, కుటుంబసాధికార సారధిలు ప్రభుత్వ పనితీరును విస్తృతంగా ఎప్పటికప్పుడు తమ పరిధిలోని 50 ఇళ్ల వివరాలు నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, రాయితీలను పార్టీ శ్రేణులు కూడా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎమ్‌ఎస్‌ఎమ్ పార్కులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడి రుణాలతో శ్రేణులు మెరుగైన భవిష్యత్‌కు బాటలు వేసుకోవచ్చునని ప్రత్తిపాటి తెలిపారు.

**వైసిపి చేయలేని అభివృద్ధి, సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే చేసింది**

పదవులు పొందినవారు ప్రజల్లో తిరగాల్సిందేనని, తమకు బాధ్యత లేనట్లు వ్యవహరిస్తు వారే నష్టపోతారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఏడాది పాలనపై ప్రజల సంతృప్తి ఎలా ఉందో తెలుసుకోవాల్సి భాద్యత బూత్ క్లస్టర్స్, యూనిట్ ఇన్‌చార్జిలు, కెఎస్‌ఎస్‌ల దేనని ప్రత్తిపాటి తెలిపారు. గత ప్రభుత్వ పాలనకు, కూటమి ఏడాది పాలనకు మధ్య వ్యత్యాసాన్ని అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. గత పాలకులు బటన్ నొక్కుడుపేరుతో చేసిన మోసాలను, పాలనా ముసుగులో సాగించిన దోపిడిని ప్రజలకు వివరించాలని అన్నారు. ఐదేళ్లలో వైసిపి చేయలేని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం కేవలం సంవత్సరకాలంలోనే చేసిన విషయాన్ని ప్రజలకు ఒపికగా వివరించాలని అన్నారు. గ్రామాల్లోని ఎన్నారైలను సంప్రదించి వారిని పి4లో భాగస్వామ్యులను చేయాలన్నారు. గ్రామ నాయకత్వం పి4పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బూత్ కన్వీనర్లు క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా పనిచేస్తే టిడిపి గెలుపు నల్లేరుపై నడకే అవుతుందని ప్రత్తిపాటి తెలిపారు. ప్రతి కన్వీనర్ తన పరిధిలోని 400–500 ఇళ్లలోని వారికి ఎప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. మన నాయకత్వం రాష్ట్రానికి, ప్రజలకు చేసిన మేలు చాలని రాష్ట్రంలో మరేపార్టీకి పుట్టగతులు కూడా ఉండవని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ప్రతి ఒక్కరూ రోజులో ఒక గంటైనా పార్టీకి, ప్రజలకు కేటాయిస్తే ఊహించని ఫలితాలు వస్తాయని ప్రత్తిపాటి చెప్పారు.

# ఇళ్ళపట్టాల పేరుతో లబ్ధిదారులను మోసం చేసిన వైకాపా : ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు క్రైమ్, జూలై 8, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ముందు వైసీపీ జగనన్న కాలనీ పేరుతో ప్రజలను మోసం చేసిందని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళవారం నల్లచెరువు 19వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, మేయర్ కోవెలమూడి రవీంద్రతో కలసి నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజలను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో అనేకమంది గత ఎన్నికల ముందు వైసీపీ నేతలు తమకు జగనన్నకాలనీలోప్లాట్లు అందిస్తున్నాం అని చెప్పి పత్రాలు అందజేశారు. కానీ స్థలం ఎక్కడుందో చూపించలేదని తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అదేవిధంగా టిడ్కో ఇళ్ళ కేటాయింపులో వైసీపి నేతలు అక్రమాలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే కి ఫిర్యాదు చేశారు. నల్లచెరువు జీరో లైన్‌లో శానిటేషన్ అధ్వాన్నంగా ఉండడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ...ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధకారంలోకి వచ్చి ఏడాదైన సందర్భంగా ఒక మంచి కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్తున్నాము. ప్రజల నుండి పెద్దఎత్తున అనూహ్య స్పందన వస్తుంది. ప్రజలే మాకు ఘన స్వాగతం పలికి తమకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారే ఆనందంతో చెబుతున్నారు. గత ఐదేళ్ల కాలంలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. వైసీపీనేతలు అనేక రూపాల్లో మోసాలకు పాల్పడుతున్నారు. ఇందులో భాగమే జగనన్న కాలనీలో ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు కేటాయింపులో భారీగా అవకతవకలకు పాల్పడ్డారు. నల్లచెరువు, సంపత్‌నగర్, శ్రీనివాసరావు పేటకు చెందిన ప్రజలకు అనంతవరప్పాడు గ్రామంలో 1500–2000ఇళ్ళ స్థలాలు కేటాయిస్తున్నామని చెప్పి, అనేకమందికి ఇళ్ళ పట్టాలు ఇచ్చి, ఆన్‌లైన్‌లో ఎక్కించి, స్థలాలు ఎక్కడో చూపకుండా మోసం చేశారు. అదేవిధంగా టిడ్కో ఇళ్ళ కేటాయింపులో భారీగా



అక్రమాలకు పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు వీటన్నిటిని రాబోయే రెండు రోజుల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఒక సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి విచారణ జరిపి లబ్ధిదారులకు న్యాయం చేకూరేలా, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పరిశీలకులు సింహాద్రి కనకాచారి, డివిజన్ అధ్యక్షుడు రాళ్ళ బండి రామరాజు, తేలుకుట్ల హనుమాయమ్మ, పరిమి రమేష్, మల్లే ఈశ్వరరావు, అబ్దుల్ రహీమ్, చంద్రగిరి బాబు, సభాపతి విజయలక్ష్మి, పులి కృష్ణ, లేళ్ళ వేంకటేశ్వర్లు, రాంబిల్లి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల తలరాతలు మార్చే మనసున్న ప్రభుత్వం తెదేపా

- -ఏడాది పాలనలోనే అన్ని వర్గాలకు మేలు
- -జాబ్‌మేళా ద్వారా యువతకు ఉద్యోగాలు
- -కార్పొరేషన్ లోన్లతో జీవనోపాధి
- -వార్డుల్లో అభివృద్ధి పరుగులు
- - తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద నసీర్

**గుంటూరు తూర్పు, జులై 8 (ప్రభాతవార్త) :** నిరుపేదల తలరాతలు మార్చే మనసున్న ప్రభుత్వమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. సుపరిపాలన–మన



ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుంటూరు తూర్పు నియోజక వర్గంలోని ఆరో వార్డు రైలుపేటలో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. సుపరిపాలనకు సంబంధించిన కరపత్రాలను స్థానికులకు అందజేసి ఏడాది కాలంలో ప్రభుత్వం సాధించిన విజయాల గురించి వివరించారు. ప్రతి పథకం తమ జీవితాలను మార్చే వెలుగు రేఖ అని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. చిన్నారుల నుండి వృద్ధుల వరకు తమకు అందిన పథకాల గురించి ఎమ్మెల్యే నసీర్ అడగకుండానే వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైలుపేట ప్రాంతంలో అడుగుపెట్టాలంటే దుర్భరంగా ఉండేదని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పరిస్థితులను పూర్తిగా మార్చేశామని తెలిపారు. గుంతల రోడ్లకు మహర్దశ తీసుకొచ్చామని, వీధిలైట్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. మంచినీటి సరఫరా విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజల దాహార్తిని తీరుస్తున్నామని వెల్లడించారు. ఇవే కాకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం తల్లికి వందనం, పించన్ల పెంపు, కార్పొరేషన్ లోన్లు అందిస్తున్నామని తెలిపారు. ఇదే కాకుండా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో జాబ్‌మేళా ద్వారా షుమారు వెయ్యి మంది నిరుద్యోగులకు బతకు బాట చూపించామని చెప్పారు. అందుకే సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఇది మనసున్న ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ అండ్ ఫైనల్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రాజా మాస్టర్, కార్పొరేటర్ పోతురాజు సమత, శ్రీను నాయక్, పూర్ణసింగ్, పోతురాజు, చంద్రశేఖర్, బాజీ మాస్టర్, మస్తాన్‌రెడ్డి, కొనకల్ల సత్యం, ఫిరోజ్, గంట కిరణ్, లోకేష్, కొత్తూరి వెంకట్, వలి రాంబాబు పాల్గొన్నారు.

# స్థానికంగా పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

పెదనందిపాడు జులై 8(ప్రభాతవార్త)స్థానికంగా పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో రైతు సంఘం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలలో రైతుల వద్ద పొగాకు 30 వేల టన్నులు ఉన్నదని తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వం



ఏర్పాటు చేసిన కేంద్రాలలో కేవలం 2,008 టన్నుల మాత్రమే కొనుగోలు జరిగిందని తెలిపారు. పొగాకు కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. పొగాకు మూడు గ్రేడులుగా విభజించి ఏ గ్రేడ్ 12,000, బి గ్రేడ్ 9,000, సి గ్రేడ్ 6,000 నిర్ణయించారని, కొంటున్న దానిలో ఏ గ్రేడ్ 20 , బి గ్రేడ్ 20 శాతం, మిగతాదంతా సి గ్రేడ్ కింద కొంటున్నారని తెలిపారు. పెద్ద ఎత్తున పొగాకు చెక్కులు రిజెక్ట్ చేసి పంపిస్తున్నారని తెలిపారు. రైతుల వద్ద ఉన్న పొగాకు చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఆ విధంగా కొనుగోలు జరిగే విధంగా చూడాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే బి రామాంజనేయులు పెదనందిపాడు లో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, ఇంతవరకు ఏర్పాటు చేయలేదని, వెంటనే పెదనందిపాడులో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. పొగాకు కొనుగోలు గురించి సమాచారం రైతులకు, రైతు సేవా కేంద్రం అధికారులు ముందుగా తెలియజేయాలని కోరారు. ఖరీఫ్ సీజన్ మొదలైందని రైతు సేవా కేంద్రాలలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచాలని కోరారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రభుత్వం ఇస్తానన్న పెట్టుబడి సాయం 20,000 రూపాయలు వెంటనే రైతులు, కౌలు రైతులకు అందించాలని కోరారు. భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు,ఇతర ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలన్నారు. జిల్లాలో కౌలు రైతులకు రుణాల నిమిత్తం లీడ్ బ్యాంక్ 170 కోట్లు కేటాయించారని, 56,000 కౌలు రైతు కార్డుల జారీకి నిర్ణయించారని, వీటిని మరింత పెంచాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొత్త వెంకటశివరావు, దొప్పలపూడి రమేష్ బాబు, జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, నల్లమోతు రాజేంద్ర, కన్నెగంటి చంద్రావు తదితరులు పాల్గొన్నారు.

# డాగ్ రూంల నిర్మాణానికి భూమి పూజ

**విజయవాడ క్రైం, జులై 8, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రముఖులు, వివిఐపిలు, ముఖ్య వ్యక్తులు విచ్చేసే సమయంలో వారి భద్రత విషయంలో వివిధ బందోబస్తులలో, గ్రౌండ్ సమీపంలోని డాగ్స్ కెనాల్ వద్ద ఆగస్టు నెలలో శిక్షణ పూర్తి చేసుకొని వస్తున్న రెండు డాగ్‌ల కోసం అదనంగా మరో రెండు డాగ్ రూంలను నిర్మించ దానికి మంగళవారం సిపి రాజశేఖరబాబు



నార్కోటిక్స్, నేర పరిశోధనలలోను, ప్రముఖుల పర్యటనలలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు చర్యలలో భాగంగా ఎక్స్ ప్లోజివ్స్‌లను గుర్తించేందుకుకు తనిఖీలను నిర్వహించేందుకు శిక్షణ ఇచ్చిన డాగ్‌లను ఉపయోగిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ చేతుల మీదుగా భూమి పూజను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు అడ్మిన్ డిసిపి కెజివి సరిత, డిసిపి ఏబిటిఎస్ ఉదయరాణి, సిఎస్‌డబ్ల్యూ ఎస్‌విడి ప్రసాద్, ఏఆర్ ఏడిసిపి కె.కోటేశ్వరరావు, ఏసిపి కృష్ణంరాజు, ఎసిపి ప్రేమ్‌కుమార్, ఆర్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్ఆర్ జయంతి సందర్భంగా భోజన వితరణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూలై8, ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని అల్పాహార వితరణ జరిగింది. నాగార్జున యూనివర్సిటీ పూర్వ వైస్–ఛాన్సలర్ ఆచార్య పి.రాజశేఖర్ జాతీయ రహదారి కాజా టోల్‌ప్లాజా వద్ద ఉన్న ఆమోదిని గరల్స్ హోమ్‌లో ఉన్న బాలికలకు స్పెషల్ బ్రేక్‌ఫాస్ట్ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆమోదిని నిర్వాహకులు మాట్లాడుతూ దాత ఆచార్య పి.రాజశేఖర్‌కు ధన్యవాదాలు తెలిపారు. బలహీన పిల్లల పట్ల మీకున్న ప్రేమ, మక్కువ అభినందనీయం అన్నారు. మీయొక్క సహకారం తోడ్పాటు ఈ అర్హులైన పిల్లల జీవితాలను ప్రకాశవంతం చేస్తుందని, తద్వారా మెరుగైన సమాజంకు దారితీస్తుందని కొనియాడారు. ఇటువంటి వితరణ కార్యక్రమాలతో మీలోని దానగుణం మరొకసారి ఆవిష్కృతమైందని పేర్కొన్నారు.

# గ్రామ గ్రామాల్లో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

**ఎ కొండూరు, జులై 8, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం, కంభంపాడు పట్టణంలో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను వైసిపి పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు ఊరూరా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపిపి కాలసాని నాగలక్ష్మి వైసిపి యూత్ అధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాడ్డు) ఎంపిటిసి మెంబర్ మాజీ సర్పంచ్ కోట పుల్లారావు, తిరువూరు నియోజకవర్గ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు



కోడూరు సర్పంచ్ తేళ్ళూరి సురేష్ చిమట రామకృష్ణ (రేజా) ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో కేశా తండా సర్పంచ్ జమలమ్మ పెద్దబాబు జమలయ్య బద్దు నాయక్ తదితరులు పాల్గొని డాక్టర్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

**పోలిశెట్టి పాడు :** పోలిశెట్టి పాడులో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని వైసిపి జిల్లా నాయకుడు తుమ్మూరు వెంకటేశ్వరరెడ్డి (ఇంజనీర్ రెడ్డి) ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.

**రామచంద్రాపురం :** రామచంద్రాపురం గ్రామంలో ఎ కొండూరు వైస్ ఎంపిపి గుంటక శివారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ రామలక్ష్మారెడ్డి సర్పంచ్ ఎం ముచ్చు సీతయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

**రేపూడి గ్రామం :** రేపూడి గ్రామంలో వైఎస్సార్ 76వ జయంతిని ఘనంగా జరిపారు. ఎంపిటిసి మెంబర్ బత్తుల నర్సయ్య, ఉప సర్పంచ్ జాన్‌కోటి రోశయ్య, విజయరావు, ఏసోబు, బాబూరావు, సంజీవరావు, జోసెఫ్ తదితరులు పాల్గొని వైఎస్సార్ జయంతిని ఘనంగా జరిపి కేక్ కటింగ్ స్వీట్ల పంపిణీ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి ప్రజల్లో కార్యకర్తల్లో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు జోష్ నింపారు.

# ఎన్‌సిసి విద్యార్థులకు బి సర్టిఫికేట్లు ప్రధానం

**గుంటూరు విద్య, జూలై 8, ప్రభాతవార్త :** ఎన్‌సిసి శిక్షణ, విద్యార్థుల దేశభక్తికి, సామాజిక సేవానిరతికి నిదర్శనం అని ఆర్‌విఆర్ అండ్ జేసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఎన్‌సిసి బాలుర విభాగ



సర్టిఫికేట్–బి పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణులైన మంచి ఫలితాలు సాధించిన 13మంది ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులను కళాశాల సిబ్బంది అభినందించారు. కేంద్ర ప్రభుత్వం ఆర్మీ ఉద్యోగాల్లో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని ఇంజనీరింగ్ విద్యార్థుల సాంకేతిక నైపుణ్యం దేశరక్షణకు ఎంతో అవసరమని ఎన్‌సిసి ద్వారా ప్రాధమిక శిక్షణ పోలీస్ శాఖలో ఉన్నతస్థాయి ఉద్యోగాల లక్ష్యసాధనకు దోహదపడుతుందని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్‌సిసి బాలుర విభాగంలో బి–సర్టిఫికేట్‌లో 13మంది విద్యార్థులు ఏ–గ్రేడ్ ను పొందారన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల యాజమాన్యం, వివిధ విభాగాధిపతులు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఎన్‌సిసి బాలుర విభాగ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ తారాచంద్, ఇంజనీర్ కంపెనీ ఎన్‌సిసి గుంటూరు ఆఫీసర్ కమాండింగ్ కల్నల్ నీరజ్‌కుమార్, జెసిఓ సుబేదార్ గంగారావు, హవల్దార్ గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తాం : ఎమ్మెల్యే బూర్ల

**కాకుమాను, జూలై 8, (ప్రభాతవార్త):** పొగాకు చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే బూర్ల. రామాంజనేయులు




అన్నారు. మండల కేంద్రం కాకుమాను రూరల్ గోడాము లో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని మంగళ వారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చివరి కాడ వరకు రైతుల వద్దనుండి పొగాకును కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి మండల, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# అండగా ఉంటాం..అధైర్య పడొద్దు

## తెదేపా యువనేత నిఖిల్

**పిడుగురాళ్ల, జూలై 8 ప్రభాతవార్త:** అండగా ఉంటాం.. అధైర్య పడొద్దుమేమున్నాం అంటూ గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు, టీడీపీ యువనేత నిఖిల్ టీడీపీ కార్యకర్తకు కొండంత భరోసానిచ్చారు. పట్టణంలోని విజయ నర్సింగ్ హోంలో అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న మండలంలోని తుమ్మలచెరువు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కడియం వంశీని పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 20 వేల ఆర్థికసాయం అందించారు. త్వరగా కోలుకొని మునుపటిలా సంతోషంగా ఉండాలంటూ ధైర్యం చెప్పారు.

# కొల్లూరులో సుపరిపాలనలో తొలి అడుగు

**కొల్లూరు, జులై 8 (ప్రభాతవార్త) :** కొల్లూరు గ్రామములో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏఆది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమములో వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. కొల్లూరు (గౌడపాలెం )గ్రామములోని ఇంటి ఇంటికి వెళ్ళి ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి పాంప్లెట్ రూపంలో అందజేసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను నోట్ చేసుకుని ఆ సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఎంప్లాయిస్ రీ క్రియేషన్ క్లబ్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకువెళ్ళాల్సిన బాధ్యత




పార్టీ కార్యకర్తలు నాయకులు మీద ఉంది. ప్రపతిరోజు 25 నుంచి 30 గృహాలను సందర్శించి ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను అలాగే మీ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వారికి తెలియజేసి ఇంకా వారి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని నోట్ చేసుకుని నా దృష్టికి తీసుకురావాలన్నారు. మీరు డోర్ టూ డోర్ క్యాంపెయిన్ చేసినప్పుడు వెంటనే అక్కడే టిడిపి ఆప్‌లో ఫ్రోగ్రాంను అప్డేట్ చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ఫోసిస్ సహకారంతో కెఎల్‌యులో జనరేటివ్ ఎఐ,డీప్ లెర్నింగ్ పై అవగాహన సదస్సు

**తాడేపల్లి, జూలై 8, ప్రభాతవార్త :** నైపుణ్యాభివృద్ధి ఆవిష్కరణలో భారతదేశంలోనే ప్రముఖ సంస్థల్లో ఒకటైన కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో జనరేటివ్ ఏఐ, డీప్‌లెర్నింగ్ అనే అంశంపై 4రోజుల అవగాహన సదస్సును మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమం భారతదేశంలోని ప్రముఖ సాంకేతిక సంస్థల్లో ఒకటైన ఇన్ఫోసిస్ సహకారంతో నిర్వహించబడుతోందని కెఎల్‌యు స్కిల్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ తెలిపారు. ఈ ప్రత్యేక అవగాహన సదస్సు ఈనెల 8నుంచి 11 వరకు జరుగుతుందన్నారు. వివిధ విభాగాల నుండి పలువురు ఆచార్యులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్, డీప్





లెర్నింగ్ యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలపై అత్యాధునిక పరిజ్ఞానం, ఆచరణాత్మక అంతర్దృష్టులను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇన్ఫోసిస్ నుండి నిపుణులైన సాంకేతిక నిపుణులు అమల్ సలీలన్, ఎం.కె.అబిద్ శిక్షణా తరగతులకు నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. ఈ వర్క్‌షాప్ రెండు అధిక ప్రభావ ప్రాంతాలను కవర్ చేస్తుందన్నారు. జనరేటివ్ ఏఐ విద్యారంగం, పరిశ్రమలో ప్రాథమిక అంశాలు, సాధనాలు, నైతిక చిక్కులు, అనువర్తనాలను కవర్ చేస్తుందన్నారు. డీప్ లెర్నింగ్ న్యూరల్ నెట్‌వర్క్‌లు ఆర్కిటెక్చర్‌లు, రియల్ టైమ్ డిప్లాయ్‌మెంట్ యూజ్ కేసులపై దృష్టి సారించడమని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని డీన్ స్కిల్ డెవలప్‌మెంట్ డాక్టర్ ఎ.శ్రీనాథ్, వైస్ చాన్సలర్ డాక్టర్ జిపిఎస్ వర్మ, ఇతర అధికారులు, పరిశ్రమ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అధికారులు ప్రపంచ సాంకేతిక దోరణులతో సమకాలీకరించడానికి నిరంతర అధ్యాపక నైపుణ్యాలను పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఉన్నత విద్య, పరిశోధనలలో ఏఐ యొక్క పెరుగుతున్న ఔచిత్యాన్ని వివరించారు. ఈ చొరవ పరిశ్రమ విద్యారంగం సహకారాన్ని పెంపొందించడానికి, పరిశ్రమ 5.0డిమాండ్లకు అనుగుణంగా భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న బోధనా పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడానికి కెఎల్ విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు.

9-7Pg5.qxd:9-7Pg5.qxd 01/01/01 8:02 AM Page 1



# ఉత్తరాదిని ముంచేస్తున్న భారీ వర్షాలు





## యుపి, గుజరాత్, బెంగాల్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, కాశ్మీర్‌లో స్తంభించిన జనజీవనం

## విరిగిపడుతున్న కొండచరియలు, జననష్టం

## ఉత్తరప్రదేశ్‌లో నీటమునిగిన ప్రయాగ్‌రాజ్, వారణాసి ఘాట్‌లు

**అహ్మదాబాద్, జూలై 8:** దేశవ్యాప్తంగా రుతు పవనాల కారణంగా ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తర్‌ప్రదేశ్, బంగాల్, గుజరాత్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, జమ్ముకశ్మీర్ రాష్ట్రాల్లో ఎడతెరపిలేని వర్షాలు కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. రోడ్లన్నీ నదులుగా మారాయి. కొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. అంతే కాకుండా గంగా నదీ నీటిమట్టం క్రమంగా పెరగడం వల్ల పరివాహక ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇదిలా ఉండగా మరో నాలుగు రోజులు పాటు విస్తారమైన వానలు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, వారణాసిలోని ఘాట్‌లు నీట మునిగిపోయాయి. వందలాది మంది భక్తులను ఆకర్షించే గంగాహారతి నిర్వహణ వేదిక వరకు నీరు చేరుకుంది. ఫలితంగా గంగా హారతి స్థలిని మారుస్తారనే ప్రచారంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. ఇంకో రెండు అడుగుల మేర నీటి మట్టం పెరిగితే గంగా హారతి ఇచ్చే ప్రాంతం పూర్తిగా కనుమరుగు అవుతుందని స్థానికులు చెప్పారు. అయోధ్యలో కూడా సరయూనది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటింది. గంగా, సరయూ నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే ఘాట్‌ల వద్ద అదనపు బృందాలతో పాటు రెస్క్యూ సిబ్బందిని మోహరించారు. స్నానం ఆచరించేందుకు భక్తులు నది లోపలికి వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. తాము సూచించిన నిర్దిష్ట ప్రాంతాల్లో మాత్రమే పుణ్యస్నానాలు ఆచరించాలని భక్తులకు సూచించారు. బోటులో ఎనిమిది మంది మించి ప్రయాణం చేయవద్దని హెచ్చరించారు. రుతు పవనాల కారణంగా రాజస్థాన్‌లో జులై 10వ తేదీ నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిస్తాయని,12వ తేదీ నుంచి మరింత పెరిగే అవకాశం ఉందని సూచించింది. అసోం, మధ్య ప్రదేశ్, మహారాష్ట్రాల్లో ప్రవహిస్తున్న నదులు ప్రమాదకర స్థాయి మించి ప్రవహిస్తున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాలో వరదలు ముంచేత్తున్నాయి. జమ్ముకశ్మీర్‌లో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరోవైపు ఉత్తరాఖండ్‌లోని పలు జిల్లాలో భారీవర్షాలు కురుస్తున్నాయి. నదులు, వాగులు పొంగిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కొండచరియలువిరిగిపడ్డాయి. రోడ్లు, ఇళ్లు నీట మునిగాయి. ఇదిలా ఉండగా ఉత్తరకాశి జిల్లాలో 3.2 తీవ్రతో మంగళవారం మధ్యహ్నాం భూకంపం సంభవించింది. దీంతో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. గుజరాత్‌లో ఇప్పటివరకు 413.52 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం కంటే 46 శాతం ఎక్కువఅని అధికారులు పేర్కొంటున్నారు. అధిక వర్షపాతం కారణంగా గుజరాత్‌లోని డ్యామ్‌ల్లో నీటమట్టం పెరిగిపోయింది. జూన్ 11వ తేదీ వరకు మత్స్యకారులను సముద్రంలోకి పోవద్దని వాతావర్ణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

మంగళవారం తెల్లవారుజాము నుంచే కోల్‌కతా సహా బెంగాల్‌లోని పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రోడ్లు, ఇళ్లు నీట మునిగాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. ఈ క్రమంలోనే దక్షిణ బెంగాల్‌లోని ఐదు జిల్లాలకు వాతావరణ శాఖ అరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మోస్తరు నుంచి ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇళ్లలో నుంచి ఎవరూ బయటకు రావొద్దని సూచించింది.



# ఎయిరిండియా ప్రమాదంపై ప్రాథమిక నివేదిక సమర్పణ

## విమానయానశాఖకు అందించిన దర్యాప్తు బ్యూరో

**న్యూఢిల్లీ,జూలై 8:** దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. ఈ ఘోర దుర్ఘటనకు సంబంధించిన ప్రాథమిక నివేదికను ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు సమర్పించింది. గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ సహా 241 మందిని బలిగొన్న ఈ ప్రమాదంపై దర్యాప్తు బృందం తన ప్రాథమిక అంచనాలను ఈ నివేదికలో పొందుపరిచింది. గత నెల జూన్ 12న అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఈ విమానం, టేకాఫ్ అయిన కేవలం 32 సెకన్లకే కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలోని ఇద్దరు పైలట్లు, 10 మంది సిబ్బంది, ప్రయాణికులు సహా 241 మంది సజీవ దహనమయ్యారు. అదృష్టవశాత్తు సీటు నంబర్ 11ఏలో కూర్చున్న ఒక్క ప్రయాణికుడు మాత్రమే ప్రాణాలతో బయట పడ్డాడు. ప్రమాదానికిగల కారణాలను ఛేదించేందుకు అధికారులు ముమ్మర దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రమాద స్థలంలో లభ్యమైన కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సీవీఆర్), ఫ్లైట్ డేటా రికార్డర్ (ఎఫ్‌డీఆర్)లను విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా విమానం టేకాఫ్ అయ్యే కీలక సమయంలో పైలట్లు ప్రమాదవశాత్తు ఫ్యూయల్ స్విచ్‌లను ఆఫ్ చేశారా? అనే కోణంలో దర్యాప్తు బృందాలు దృష్టి సారించాయి.

బ్లాక్ బాక్స్‌ల డేటాను, విమాన శకలాల్లో లభించిన ఫ్యూయల్ స్విచ్‌ల భాగాలను పోల్చి చూస్తున్నారు. అదే సమయంలో రెండు ఇంజిన్లు ఒకేసారి ఫెయిల్ అయ్యాయా? అనే కోణంలో కూడా విచారణ జరుగుతోంది. విమానం 400 అడుగుల కంటే తక్కువ ఎత్తులో ఉన్నప్పుడు రెండు ఇంజిన్లు ఆగిపోతే ఎలా స్పందించాలనే దానిపై పైలట్లకు శిక్షణ ఉండదని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు అధికారులు సమర్పించిన నివేదిక కీలకంగా మారింది. ఈ వారంలోనే ఈ నివేదికను ప్రజలకు విడుదల చేయనున్నట్లు, దాని ద్వారా ప్రమాద కారణాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ ఉన్నతాధికారులు తెలిపారు.

## పెళ్లిరోజు గిఫ్ట్‌గా మొబైల్ ఇస్తే పోలీసులు వచ్చి తలుపుతట్టారు!




**కోల్‌కత్తా, జూలై 8:** పెళ్లిరోజు కానుకగా తన భార్యకు ఒక గిఫ్ట్ ఇవ్వాలనుకున్న ఒక న్యాయవాది ఓ మొబైల్ షాపులో రూ.49 వేల విలువ చేసే మొబైల్ ఫోన్ కొన్నాడు. ఇంటికి తీసుకెళ్లి భార్య చేతిలో పెట్టాడు. ఆమె సంతోషంతో పొంగిపోయింది. ప్రేమతో భర్త తెచ్చిన మొబైల్‌ను ఆన్ చేసింది. అంతే కొన్ని నిమిషాల్లో పోలీసులు వచ్చి ఆ ఇంటి తలుపుతట్టారు. దాంతో ఆ దంపతులు షాకయ్యారు. పెళ్లిరోజు రాత్రి వారికి పీడకలగా మిగిలిపోయింది. కోల్‌కతాకు చెందిన ఓ న్యాయవాది పెళ్లిరోజు కానుకగా తన భార్యకు ఖరీదైన మొబైల్ ఫోన్ కొనిచ్చాడు. రూ.49 వేలు పెట్టి భర్త కొనిచ్చిన ఆ ఫోన్‌ను భార్య ఆన్ చేయగానే పోలీసులు రంగ ప్రవేశం చేశారు. గుజరాత్ రాష్ట్రం రాజ్‌కోట్‌కు చెందిన పోలీసులు ఆ ఇంటి తలుపుతట్టారు. తలుపు తీసిన దంపతులు పోలీసులను చూసి షాకయ్యారు. ఆ ఫోన్‌తో సైబర్ నేరాలకు పాల్పడ్డారని పోలీసులు గద్దించడంతో భయంతో వణికిపోయారు.

తాము ఇవాళే మొబైల్ షాపు నుంచి ఈ మొబైల్ కొనుగోలు చేశామని, తాము ఏ నేరం చేయలేదని చెప్పారు. రాజ్‌కోట్ పోలీసుల సూచన మేరకు ఆ దంపతులు రాత్రికిరాత్రే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు మొబైల్ షాపుపై రైడ్ చేశారు. ఆ షాపులో డాక్యుమెంట్స్ అన్నీ సక్రమంగానే ఉండటంతో మొబైల్స్ డిస్ట్రిబ్యూటర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కాగా పెళ్లిరోజు నాడు సంతోషంగా గడుపుదా మనుకున్న ఆ లాయర్ దంపతులకు మొబైల్ గిఫ్ట్ ఓ పీడకలను మిగిల్చింది. రాత్రంతా వారు పోలీస్‌స్టేషన్‌ల చుట్టూ తిరగాల్సి వచ్చింది. ఏ నేరం చేయకపోయినా తమ జీవితంలో ఓ ముఖ్యమైన రాత్రిన వారు అవస్థలు పడాల్సి వచ్చింది.

# స్కూల్ బస్సును ఢీకొన్న రైలు

## ముగ్గురు మృతి, మరో ఆరుగురికి తీవ్ర గాయాలు



**కడలూరు(తమిళనాడు),జూలై 8:** తమిళనాడులోని కడలూరులో పట్టాలు దాటుతున్న స్కూల్ వ్యాన్‌ను ఓ ప్యాసింజర్ రైలు ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు విద్యార్థులు మృతిచెందగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే దీనిపై స్కూల్ వ్యాన్ వెళ్లడానికి మూసిన గేటు తెరవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా తేలింది. దీంతో ఆ గేట్‌కీపర్‌ను విధులు నుంచి తొలగించినట్లు రైల్వే శాఖ తెలిపింది. రైలు వచ్చినప్పుడు రైల్వే గేటు తెరిచే ఉందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మరోవైపు తమిళనాడు సిఎం స్పందిస్తూ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మంగళవారం ఉదయం 7:45 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. రైల్వే ట్రాక్‌ను దాటుతున్న స్కూల్ వ్యాన్‌ను వేగంగా వస్తున్న 56813 ప్యాసింజర్ రైలు ఢీకొట్టింది. దీంతో వ్యాను చాలా దూరంలోకి ఎగిరిపడింది. ప్రమాదం ధాటికి స్కూల్ వ్యాన్ నుజ్జునుజ్జు అయ్యింది. ఈ వ్యానులోని ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందగా, మరికొంతమంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటమే ఘటనాస్థలికి వెళ్లి క్షతగ్రాతులను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులు ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు. ఆరో తరగతి చదువుతున్న నిమిలేష్ (12), 11వ తరగతి చదువుతున్న సరుమతి (16), చెజియన్ (15)గా గుర్తించారు. ఈ ప్రమాదంలో విశ్వేష్ (16), వ్యాన్‌డ్రైవర్ శంకర్ (47) తీవ్రంగా గాయపడి కడలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

అయితే ఈ ప్రమాదం గేటు కీపర్ నిర్లక్ష్యం వల్లే జరిగిందని ప్రాథమిక విచారణలో తేలిం దని రైల్వే శాఖ తెలిపింది. గేటు కీపర్ భద్రతా నియమాలను ఉల్లంఘించి నందుకు తక్షణమే విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు రైల్వే శాఖ పేర్కొంది. ఈ ప్రమాదంపై దక్షిణ మధ్య రైల్వే శాఖ విచారం వ్యక్తం చేసింది. గాయపడిన వారికి అవసరమైతే మెరుగైన వైద్య చికిత్స కోసం పుదుచ్చేరికి తరలిస్తామని తెలిపింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.2.5 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున పరిహారం అందిస్తామని ప్రకటించింది. మరోవైపు తమిళనాడు సిఎం స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులు కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. క్షతగ్రాతులకు నాణ్యమైన చికిత్సను అందించాలని అధికారులను ఆదేశించారు.

# ప్రైవేటు విడియోతో బెదిరించి రూ.3 కోట్లు దోపిడి..

## సూసైడ్‌నోట్‌రాసి సిఎ ఆత్మహత్య



**ముంబై, జులై 8:** ఒక యువ చార్టర్డ్ అకౌంటెంట్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత కొన్ని నెలలుగా వస్తున్న వేధింపులు భరించలేక చివరికి బలవన్మరణానికి ఒడిగట్టాడు. ఇంకా రూ.మూడుకోట్లకు పైగా చెల్లించమని బ్లాక్ మెయిల్ చేస్తూ వేధిస్తుండటంతో చివరికి విషం తాగి ఇవాళ తనువు చాలించాడు. చనిపోతూ మూడు పేజీల సూసైడ్‌నోట్ రాసిన బాధితుడు తన ఆత్మహత్యకు ఆ ఇద్దరే కారణమని తన లేఖలో పేర్కొన్నాడు. ఒక పేజీలో తన తల్లికి, మరొక పేజీలో తన సహోద్యోగులకు తాను ఆత్మహత్య చేసుకోడానికి దారి తీసిన కారణాలను వివరించాడు. ముంబైలో చార్టర్డ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న రాజ్ లీలా మోర్ అనే 32 ఏళ్ల యువకుడి ప్రైవేట్ వీడియోను లీక్ చేస్తామని కొన్ని నెలలుగా రాహుల్ పర్వానీ, సబా ఖురేషి అనే మహిళ ఇద్దరు బెదిరింపులకు గురిచేస్తున్నారని తన సూసైడ్‌నోట్‌లో రాజ్ పేర్కొన్నాడు. గత 18 నెలల్లో వీరిద్దరు తననుండి కోట్లాది డబ్బును దోచుకున్నారని నోట్‌లో రాశాడు. స్టాక్ మార్కెట్‌లో రాజ్ మోర్ భారీ పెట్టుబడులు పెట్టడం, చార్టర్డ్ అకౌంటెంట్‌గా అతని అధిక జీతం ఉన్న ఉద్యోగం గురించి నిందితులకు తెలుసని పోలీసులు అంటున్నారు. ఈ క్రమంలో మోర్‌ను అతని కంపెనీ ఖాతా నుండి భారీ మొత్తంలో డబ్బును వారి వ్యక్తిగత ఖాతాలకు బదిలీ చేయమని నిందితులు బలవంతం చేశారని చెప్పారు. ఇక, రాజ్ ఆత్మహత్యకు పాల్పడ్డ గది నుండి అధికారులు మూడు పేజీల సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అందులో ఒకటి అతని తల్లికి రాశాడు. రెండవ పేజీలో, రాజ్ తన సహోద్యోగులకు రాశాడు. దీపా లఖానీ ఈరోజు నాకు క్షమాపణ చెప్పడానికి మాటలు లేవు, ఎందుకంటే నేను మీ నమ్మకాన్ని వమ్ము చేసాను. కానీ నన్నునమ్మండి, ఇది చివరిసారి. మీ నమ్మకాన్ని వమ్ము చేయాలనే ఉద్దేశ్యం నాకు లేదు. నేను ఏమోసం చేసినా, నేనే చేసాను; ఎవరికీ ఏమీతెలియదు. నేను స్టేట్‌మెంట్ (ఖాతాను)ను మార్చలేదు. శ్వేత, జయప్రకాష్‌లకు ఏమి జరుగుతుందో పూర్తిగా తెలియదు. దయచేసి వారిపై ఎటువంటి చర్య తీసుకోకండి అని ఆయన రాశారు. మూడవ పేజీలో మోర్ తన మరణానికి రాహుల్, సబాను కారణమని పేర్కొన్నాడు. నేను, రాజ్ మోర్. ఈ రోజు ఆత్మహత్య చేసుకుంటున్నాను. నా ఆత్మహత్యకు రాహుల్ పర్వానీదే బాధ్యత. అతను నన్ను మోసగించి నెలల తరబడి నన్ను బ్లాక్ మెయిల్‌చేశాడు. నా మరణానికి రాహుల్ పర్వానీ, ఇంకా సబా ఖురేషి బాధ్యులని రాజ్ తన సూసైడ్ నోట్‌లో రాశాడు. దీంతో పోలీసులు ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేశారు.

# రాముడు, శివుడు మావాళ్లే!

## వాళ్లిద్దరూ నేపాల్‌లోనే పుట్టారు: ప్రధాని కెపిశర్మ ఓలి



**ఖాట్మండు,జూలై 8:** నేపాల్ ప్రధానమంత్రి కెపి శర్మ ఓలీ మరోసారి శ్రీరాముడి జన్మస్థలంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. శ్రీరామచంద్రుడు భారతదేశంలోని అయోధ్యలో కాకుండా, తమ దేశమైన నేపాల్‌లోనే జన్మించారని ఆయన పునరుద్ఘాటించారు. ఖాట్మండులో జరిగిన పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వాదనను వినిపించారు. తాను సొంతంగా ఈ మాటలు చెప్పడం లేదని, వాల్మీకి రాసిన అసలైన రామాయణం ఆధారంగానే ఈ విషయం చెబుతున్నానని కెపి ఓలీ స్పష్టం చేశారు. రాముడు పుట్టిన నిజమైన ప్రదేశం నేపాల్‌లోనే ఉందని, ఈ నిజాన్ని ప్రచారం చేయడానికి ప్రజలు ఏ మాత్రం వెనుకాడొద్దని ఆయన పిలుపునిచ్చారు. గతంలో 2020లో కూడా ఓలీ ఇదే తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తమ దేశంలోని చిత్వాన్ జిల్లా థోరి ప్రాంతమే అసలైన అయోధ్య అని, అక్కడే రాముడు జన్మించారని అప్పట్లో పేర్కొన్నారు. కేవలం రాముడే కాకుండా, శివుడు, విశ్వామిత్రుడు కూడా తమ దేశంలోనే జన్మించారని ఓలీ తాజాగా తెలిపారు. ఇతిహాసాల్లో పేర్కొన్న పలు ప్రదేశాలు ప్రస్తుతం నేపాల్‌లోని సున్‌సారి జిల్లాలో ఉన్నాయని ఆయన అన్నారు. ఈక్రమంలో నేపాల్ విదేశాంగశాఖ ప్రకటన విడుదలచేస్తూ ఎవరి మనోభావాలు దెబ్బతీసేందుకు ప్రధాని ఈ వ్యాఖ్యలుచేయలేదని, రాముడి జన్మస్థలంపై అనేక అభిప్రాయాలున్నాయని, రామాయణంపై విస్తృతమైన సాంస్కృతిక, భౌగోళిక అధ్యయనం జరపాల్సిన అవసరం ఉందని మాత్రమే చెప్పారని స్పష్టంచేసింది.


# బీహార్‌లో మహిళలకు 35% రిజర్వేషన్లు

## ఎన్నికల ముందు బీహార్ సిఎం వరాలు

**పాట్నా, జూలై 8:** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న తరుణంలో మహిళా సాధికారత, ఉద్యోగాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సంకేతాలిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్ ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నేరుగా జరిగే అన్ని రిక్రూట్‌మెంట్లలో బీహార్ స్థానికత కలిగిన మహిళలకు 35 శాతం రిజర్వేషన్ కల్పించనున్నట్టు మంగళవారంనాడు ప్రకటించారు. రాష్ట్ర క్యాబినెట్ ఈ మేరకు ఆమోదం తెలిపింది. ఎంపిక చేసిన ప్రభుత్వ సర్వీసులలో బీహార్‌లోని మహిళలకు ఇప్పటికే రిజర్వేషన్ ఉండగా, తాజా నిర్ణయం ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలు, రిక్రూట్‌మెంట్ స్థాయిలలో శాశ్వత నివాసిత మహిళలకు 35 శాతం కోటా వర్తిస్తుంది. బీహార్ యూత్ కమిషన్ ఏర్పాటుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. ఉద్యోగావకాశాలు పెంచడం, వొకేషనల్ ట్రైనింగ్, రాష్ట్రంలోని యువతకు సపోర్ట్‌గా నిలబడే లక్ష్యంతో ఈ యూత్ కమిషన్ ఏర్పాటు కానుంది. యువతకు సంబంధించిన విధానాలు, అభివృద్ధి పథకాల్లో అడ్వైజరీగా కమిషన్ వ్యవహరిస్తుందని నితీష్ కుమార్ తెలిపారు. నాణ్యమైన విద్య, నైపుణ్యాలు, ముఖ్యంగా ప్రైవేటు రంగంలో జాబ్ ప్లేస్‌మెంట్‌ను మెరుగుపరచేందుకు వివిధ శాఖలతో కమిషన్ సమన్వయం చేస్తుందని చెప్పారు.

ఈ కమిషనల్‌లో ఒక చైర్మన్, ఇద్దరు వైస్ చైర్మన్లు, ఏడుగురు సభ్యులు 45 ఏళ్లలోపు వారు ఉంటారు. ఇక ఇప్పటికే రాష్ట్రంలోని మహిళలకు సామాజిక పెన్షన్‌ను నితీశ్ ప్రభుత్వం పెంచిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి సర్కారు పెన్షన్ల పెంపు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రూ.400గా ఉన్న పెన్షన్‌ను ఇప్పుడు రూ.1100 లకు పెంచారు. పెరిగిన పెన్షన్ జూలై నెలనుంచే అమలులోకి వచ్చింది. అర్హులందరి బ్యాంకు ఖాతాల్లో జూలై 10న పెన్షన్ డబ్బులు పడుతాయని తాను హామీ ఇస్తున్నానని గత నెల సీఎం ప్రకటించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో మహిళలకు పెద్ద పీట వేస్తూ.. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ప్రకటించారు.

# మీరూ చంద్రునిపై నడవొచ్చు..



## మీలో చాలామంది వ్యోమగాములు కావచ్చు..

## నేను వచ్చాక మార్గనిర్దేశనం చేస్తా: విద్యార్థులతో శభాంశు శుక్లా చిట్‌చాట్

**న్యూఢిల్లీ, జూలై 8:** ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ నుంచి భారత వ్యోమగామి శుభాంశు శుక్లా విద్యార్థులతో మాట్లాడారు. భవిష్యత్తులో వ్యోమగాములు కావొచ్చని, చంద్రుడిపైనా నడుస్తారని విద్యార్థులకు చెప్పారు. హ్యామ్ రేడియో సాయంతో మాట్లాడిన ఆయన విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. నేను త్వరలోనే తిరిగి వచ్చి మీకు మార్గనిర్దేశం చేస్తాను. మీలో చాలా మంది వ్యోమగాములు కావొచ్చు. కష్టపడి పని చేయండి. మిమ్మల్ని మీరు నమ్మండి. మీరు చంద్రుడిపైనా నడవచ్చని శుభాంశు శుక్లా చెప్పారు.

హ్యామ్ రేడియో సాయంతో 10 నిమిషాల పాటు మాట్లాడిన ఆయన ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌లో అనుభవాలను పంచుకున్నారు. వ్యోమగామిగా శిక్షణ, అంతరిక్షంలో ఆరోగ్యంగా ఉండడం లాంటి విషయాలను వివరించారు. మైక్రో గ్రావిటీ వల్ల మానవ శరీరంలో అనేక మార్పులు వస్తాయని శుక్లా చెప్పారు. అందుకోసమే అంతరిక్షంలో ఆరోగ్యంగా ఉండేందుకు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని తెలిపారు. మేము అంతరిక్షంలో సూర్యుడిని అనుసరించం. ప్రతి 90 నిమిషాలకు మేము భూమి చుట్టూ తిరుగుతాం. ఫలితంగా 16 సార్లు సూర్యోదయం, సూర్యాస్తమాలను చూస్తాం. మనం భూమిపై గ్రావిటీతో పెరుగుతాం. కానీ అంతరిక్షంలో గురుత్వాకర్షణ ఉండదు. ఫలితంగా శరీరంలో అనేక మార్పులు వస్తుంటాయి. వీటిని స్వీకరించేందుకు మన శరీరానికి కొంత సమయం పడుతుంది. నాకు కూడా మొదట్లో కాస్త అస్వస్థతగా అనిపించింది. కొన్ని మందులు వేసుకుని వాటిని అలవాటు చేసుకున్నాను. ఈ మైక్రో గ్రావిటీ వల్ల కండరాలు, ఎముకలపై తీవ్ర ప్రభావం పడుతుంది. అందుకే ప్రతి రోజు ట్రేడ్ మిల్స్, సైకిల్స్, వ్యాయామం చేయాలి. మిషన్ కోసం, భూమిపైకి తిరిగి వచ్చేందుకు ఎల్లప్పుడూ ఫిట్‌గా ఉండాలి. ఈ మిషన్‌లో శారీరకంగా, మానసికంగా అప్రమత్తంగా ఉండాలి. రోబోటిక్స్, ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ సైతం మా మిషన్‌లో అంతర్భాగం. కొన్ని పనులను మేము రోబోటిక్ సాయం చేస్తాం. దీంతో పని సురక్షితంగా పూర్తి అవుతుదని శుభాంశు శుక్లా చెప్పారు. 12 రోజులుగా అంతరిక్షంలో ఉంటున్న శుక్లా, మేఘాలయా, అసోంకు చెందిన విద్యార్థులతో మాట్లాడారు.

కొంత మంది విద్యార్థులకు షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్ట్ స్పేస్ అప్లికేషన్ సెంటర్ నుంచి వ్యోమగామి శుభాంశు శుక్లాతో మాట్లాడే అరుదైన అవకాశాన్ని కల్పించగా, దాదాపు 20 ప్రశ్నలను శుక్లాను అడిగారు. ఆర్మీ పబ్లిక్ స్కూల్ షిల్లాంగ్, ఆల్ఫా హైయర్ సెంకడరీ స్కూల్ నాన్గోప్, ఆర్య విద్యాపీఠ్ హైస్కూల్ గువాహటి, క్రైస్ట్ సీనియర్ సెంకడరీ స్కూల్ ఉమియమ్, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం బరపణి, ఆర్మీ పబ్లిక్ స్కూల్ ఉమ్‌రోయ్, బీకే బజోరియా స్కూల్ షిల్లాంగ్‌కు చెందిన విద్యార్థులు వ్యోమగామి శుక్లాతో మాట్లాడారు. ఇంతకుముందు కూడా అనేక పాఠశాలలకు చెందిన విద్యార్థులతో శుక్లా మాట్లాడారు. అంతరిక్షంపై విద్యార్థుల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.

# 67 మందిని రక్షించిన జాగిలం

## హిమాచల్ వరదల్లో వెలుగుచూసిన ఉదంతం

**సిమ్లా,జూలై 8:** హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు సృష్టిస్తున్న విలయం మధ్య, ఓ మూగ జీవి 67మంది ప్రాణాలను కాపాడింది. పెంపుడు కుక్క అరవడంతో పెను ప్రమాదం నుంచి 20 కుటుంబాలు సురక్షితంగా బయటపడ్డాయి. కళ్ల ముందే తమ ఇళ్లు మట్టిలో కలిసిపోయినా, ప్రాణాలతో బయటపడ్డామని గ్రామస్థులు ఊరట చెందుతున్నారు. మండిజిల్లా ధర్మపూర్ ప్రాంతంలోని సియాతి గ్రామంలో జూన్ 30 అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. భారీ వర్షం కురుస్తుండగా, నరేంద్ర అనే గ్రామస్థుడి ఇంట్లో నిద్రిస్తున్న కుక్క అర్ధరాత్రి సమయంలో గట్టిగా అరవడం, ఊళలు వేయడం ప్రారంభించింది. దాని అరుపులకు నాకు మెలకువ వచ్చింది. వెళ్లి చూడగా ఇంటి గోడకు పెద్ద పగులు కనిపించి, నీరు లోపలికి రావడం మొదలైంది. వెంటనే కుక్కతో పాటు కిందకు పరిగెత్తి, నా కుటుంబ సభ్యులను, ఆ తర్వాత గ్రామస్తులందరినీ నిద్రలేపి సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పానని నరేంద్ర వివరించారు. వారు గ్రామాన్ని వీడిన కొద్దిసేపటికే కొండచరియలు విరిగిపడి పదుల సంఖ్యలో ఇళ్లు నేలమట్టమయ్యాయి. గ్రామం మొత్తం శిథిలాల కింద కూరుకుపోయింది. ప్రాణాలతో బయటపడిన వారంతా ప్రస్తుతం సమీపంలోని నైనా దేవి ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు. ఈ ఘటనతో చాలామంది రక్తపోటు, మానసిక ఒత్తిడితో బాధపడుతున్నారు. ప్రభుత్వం వారికి రూ. 10,000 తక్షణ సాయం అందించింది. జూన్ 20న రుతుపవనాలు ప్రవేశించినప్పటి నుంచి హిమాచల్ ప్రదేశ్‌లో వర్ష సంబంధిత ఘటనల వల్ల 50 మంది, రోడ్డు ప్రమాదాల్లో 28 మంది సహా మొత్తం 78 మంది మరణించినట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 16 కొండచరియలు విరిగిపడటం, 19 మేఘ విస్ఫోటాలు, 23 ఆకస్మిక వరదలు సంభవించాయి. అత్యధిక మరణాలు మండి జిల్లాలోనే నమోదయ్యాయి.

# ఎపి బ్రాండ్‌ను దెబ్బతీసేందుకు మాజీ ముఖ్యమంత్రి, మాజీ ఆర్థిక శాఖ మంత్రి కుట్రలు చేస్తున్నారు: మంత్రి పయ్యావుల కేశవ్



**విజయవాడ, జూలై8 ,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీ బ్రాండ్ ను దెబ్బతీసేందు కోసం మాజీ ముఖ్య మంత్రి, మాజీ ఆర్థిక శాఖ మంత్రి కుట్రలు చేస్తున్నారని రాష్ట్ర ఫైనాన్స్ మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు.ఆయన మంగళవారం ప్రభుత్వ సమాచార ప్రచార కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ రాష్ట్రంలో ఏదో జరిగిపోతున్నదంటూ గగ్గోలు పెడుతున్నారు,రాష్ట్రంలో ఆర్థిక పరిస్దితులను అధ్వాన్నం చేసిన జగన్ మాట్లాడుతున్న విధానం చోద్యంగా ఉందన్నారు.ఆయన రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ప్రభుత్వ ఖజానా మరియు ప్రజలపై అవ్యాజమైన ప్రేమను చూపిస్తున్నట్లు నటిస్తూ రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు ప్రజలు తమకు ఓట్లు వేయలేదనే అక్కసుతో ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని అడ్డుకునేందుకు పరోక్షంగా ప్రయత్ని స్తున్నారు రాష్ట్రాభివృద్ధికై ఏపిఎండిసి ద్వారా రూ.9 వేల కోట్ల మేర ఋణా తెచ్చేందుకు ప్రభుత్వం జి.ఓ. నెం.32 ను ఈ ఏడాది మార్చిలో జారీ చేసినప్పటి నుండి ఆ ఋణం రాకుండా అడ్డు పడేందుకు యత్నం చేశారు. జర్మనీలో పనిచేస్తున్న విప్రో ఉద్యోగి ఉదయ భాస్కర్ అనే అతనితో బాంబో మార్కెట్లోని పెట్టుబడిదాలు అందరికీ పెటు ్టబడులు పెట్టవద్దు అంటూ దాదాపు 200 మె యిల్స్ పంపించారు. వారి పార్టీకి చెందిన రాజ్య సభ సభ్యులు మరియు ఫైనాన్స్ స్టాండింగ్ కమిటీ సభ్యులతో కేంద్ర ప్రభు త్వానికి /ఆర్.బి.ఐ.కి / సెబీ కి కంప్లైంట్స్ పెట్టించారు, వారి పార్టీ సభ్యులు లేళ్ల అప్పరెడ్డితో హైకోర్టులో పిల్ వేయించారు గతంలో వారు ప్రవేశ పెట్టిన డైరెక్టు డెబిట్ మెకా నిజమ్ తప్పని గగ్గోలు పెడుతూ ఎంతో రాద్దాంతం చేశారు, కానీ ఈ విధానాన్నే దేశ వ్యాప్తంగా అనుసరిస్తున్నారు ఇన్ని చేసినప్పటికీ ఆర్.బి.ఐ., సెబీ వారు క్లియరెన్సు ఇవ్వడంతో పెట్టుబడిదారులు ఓవర్ గా సబ్ స్క్రైబ్ చేయవన్నారు.

# దేశంలో ఏ సిఎం చేయలేనంత మంచి చేసిన నేత వైఎస్సార్

## వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు



వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు

**విజయవాడ,జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేనంత మంచి చేసిన నాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అంటూ వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి కొనియాడారు.వైకాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యాలయంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యాలయంలోని ఆయన విగ్రహానికి వైకాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలు నివాళులర్పించారు, ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. .సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళలా భావించి పాలనే అందించారు వైఎస్ అన్నారు...ఉచిత విద్యుత్‌తో ఎంతో మంది రైతులు మేలు పొందాలరు. రెండు తెలుగు రాష్ట్రాల రైతుల గుండెల్లో వైఎస్సార నిలిచిపోయారని పేర్కొన్నారు. పేదవాడికి విద్య,వైద్యం, అందుబాటులోకి వైఎస్సార్ తెచ్చారన్నారు. దేశం లోనే ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ .ఫీజురీయంబర్స్‌మెంట్ వల్ల ఎంతో మంది విద్యావంతు లయ్యారు... విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు.ఇవన్ని తీసుకుని వచ్చింది రాజశేఖరరెడ్డి అన్నారు.పజలకు మేలైన సంక్షేమం అందించారు కాబట్టి వైఎస్సార్ అందరి గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు.ఇక,రెండు పర్యాయాలు కాంగ్రెస్‌ను జాతీయస్థాయిలో నిలబెట్టింది వైఎస్సారే అన్నారు వైవీ సుబ్బారెడి ...వైఎస్సార్ ఆశయాల సాధన కోసం ఏర్పాటైన పార్టీ వైసీపీ...తండ్రి పాలనను మరిపించేలా సంక్షేమం అందించిన నాయకుడు వైఎస్ జగన్ అని అభివర్ణించారు. తండ్రి నాలుగు అడుగులు వేస్తే...కొడుకుగా జగన్ 10 అడుగులు ముందుకు వేశారన్న ఆయన...విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అందరికీ మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ కాలేజీలను తెచ్చారు.రైతే రాజులా ఉండాలని వైఎస్సార్,జగన్ పాలన అందించారని గుర్తు చేశారు. అయితే, కూటమి పాలనలో అరాచకం కొనసాగుతోంది. కక్ష సాధింపుకే అధికారాన్ని వాడుకుంటున్నారు. అన్ని వర్గాల వారు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కూటమి అరాచకాలను తిప్పి కొట్టేలా పోరాడుదాం...మళ్ళీ వైసిపి అధికారం లోకి తెచ్చుకుందాం అని పిలుపునిచ్చారు వైవీ సుబ్బారెడ్డి.మరో వైపు వైఎస్సార్ ఎంతో మహోన్నతమైన వ్యక్తి...ఎవరైనా కష్టాల్లో ఉంటే వారికి వైఎస్సార్ అండగా ఉండేవారు.. .నేనున్నాను అనే ధైర్యం అందరిలోనూ కల్పించిన వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు.



# ప్రసన్నను ప్రజా జీవితం నుంచి బహిష్కరించాలి

### - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

#### - ప్రసన్న వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు

**నెల్లూరు క్రైమ్, జూలై 8, ప్రభాతవార్త :** రాజకీయంగా తనను ఎదుర్కోలేక మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి తనను అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు సంబంధించి జిల్లా అడిషనల్ ఎస్ పి సి హెచ్ సౌజన్యకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను ప్రసన్నకుమార్ రెడ్డి హయాంలో జరిగిన గ్రావెల్ దోపిడి, అవినీతి అక్రమాల గురించి మాట్లాడుతుంటే మహిళ ఎమ్మెల్యే అని కూడా చూడకుండా సభ్య సమాజం తలదించుకునేలా నోరు పారేసుకున్న ప్రసన్నను మహిళా సమాజం క్షమించదన్నారు. ఆయన చేసిన అవినీతి అక్రమాలు ఇక చెల్లవంటూ కోవూరు ప్రజానీకం ఛీ కొట్టి శాశ్వతంగా ప్రజా జీవితం నుంచి వెలివేశారని గుర్తు చేశారు. సంస్కార రహితంగా మాట్లాడే ప్రసన్న పై చట్టపరంగా ఎదుర్కుంటానన్నారు. ప్రజలు కూడా ఇటువంటి వ్యక్తులను ప్రజా జీవితంలో నుండి బహిష్కరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు పనబాక భూ లక్ష్మి ,నెల్లూరు మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, వేగూరు సర్పంచ్ కరేటి అమరావతి తదితరులు వున్నారు.

# వైసిపి మాజీ ఎమ్మెల్యే ప్రసన్న వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి : డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్




**నెల్లూరు, జులై 8, ప్రభాతవార్త -వైద్యం** ఎమ్మెల్యే ప్రశాంతమ్మపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న చేసిన అనుచిత వ్యాఖ్యలు బాధాకరమన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఆయన సంఘీభావం ప్రకటిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయాలను రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప వ్యక్తిగత దూషణలు తగదన్నారు. మహిళా ఎమ్మెల్యేను ఉద్దేశించి ప్రసన్న మాట్లాడిన మాటలు సంస్కార రహితంగా ఉన్నాయన్నారు. సీనియర్ రాజకీయ నాయకుడైన ప్రసన్న దిగజారుడు వ్యాఖ్యలు ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. సభ్యతా సంస్కారాలు లేని ప్రసన్న లాంటి నాయకులను రాజకీయాల నుంచి బహిష్కరించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.

# వైసిపి నాయకులకు మహిళలంటేనే ద్వేషం

## - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అనుచిత వ్యాఖ్యలు ఖండించిన మంత్రి నారా లోకేష్



**నెల్లూరు, జులై 8, ప్రభాతవార్త-వైద్యం** తల్లి, చెల్లిని తరిమేసిన అధినేత జగన్‌రెడ్డి గారిని వైసీపీ నేతలు ఆదర్శంగా తీసుకున్నట్టున్నారన్నారు మంత్రి నారా లోకేష్. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై ప్రసన్న వ్యక్తి గత దూషణలు చేయడం బాధకరమన్నారు. పెద్ద పెద్ద చదువులు చదివితే సరిపోదు.. కనీస ఇంగితజ్ఞానం ఉండాలని ప్రసన్నకు ఆయన హితవు పలికారు. మహిళల జోలికి వచ్చినా, ఆడ వారిపై అవాకులు చెవాకులు పేలినా ఊరుకునేందుకు ఇది జగన్ జంగిల్ రాజ్ కాదు.. మహిలలకు అండగా నిలిచే ప్రజా ప్రభుత్వమన్నారు. ప్రసన్న లాంటి సంస్కారహీనుల వ్యాఖ్యలు ప్రజా స్వామ్య వాదులందరూ ఖండించాలన్నారు మంత్రి నారా లోకేష్.

# ప్రశాంతిరెడ్డిపై వైసిపి మాజీ ఎమ్మెల్యే నీచమైన వ్యాఖ్యలు చేయడం దారుణం : మంత్రి నారాయణ



**నెల్లూరు, జులై 8, ప్రభాతవార్త-వైద్యం** కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న వ్యాఖ్యలను మంత్రి నారాయణ తీవ్రంగా ఖండించారు. మహిళ అని కూడా చూడకుండా సంస్కార రహితంగా మాట్లాడటం దారుణమన్నారు. మహిళలపై నోరు పారేసుకోవడం వైసీపీ నేతలకు కొత్తేమి కాదని గతంలో ఆ పార్టీ అధినేత సొంత చెల్లెలిపైనే దుర్భాషలాడిన ఉదంతాన్ని ఈ సందర్భంగా నారాయణ గుర్తు చేశారు. పసుపు చీర కట్టుకుని చంద్రబాబుని కలిసేందుకు వెళ్లారని షర్మిలపై అసభ్యంగా మాట్లాడిన వైసీపీ నేతలకు సభ్యతా సంస్కారాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ అధినేత బాటలోనే మిగిలిన నేతలూ నడుస్తున్నారన్నారు. మహిళల పట్ల వైసీపీ నేతలకి ఎలాంటి అభిప్రాయం ఉందో మరోసారి బయటపడిందన్నారు. మహిళల పట్ల అగౌరవంగా మాట్లాడే వైసీపీ నేతలను ప్రజా జీవితం నుంచి బహిష్కరించాలని మంత్రి నారాయణ అన్నారు.

# గ్రూప్-1 అక్రమాల కేసులో నిందితుడు మధుసూదన్‌కు బెయిల్

### - ప్రతి ఆదివారం దర్యాప్తు అధికారి(ఐఓ) ముందు హాజరుకావాలి

**విజయవాడ,జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలు నిధుల దుర్వినియోగం కేసులో రెండో నిందితుడు,క్యామ్‌సైన్ మీడియా సంస్థ డైరెక్టర్ పమిడికాల్వ మధుసూధన్‌కు హైకోర్టు షరతులతో బెయిలు మంజూరు చేసింది. న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడి సోమవారం ఈ మేరకు తీర్పు ఇచ్చారు. విజయవాడ కోర్టులో రూ.25వేల విలువైన రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించారు. అభియోగపత్రం దాఖలు చేసే వరకు ప్రతి ఆదివారం దర్యాప్తు అధికారి(ఐఓ) ముందు హాజరుకావాలని మధుసూధన్‌కు స్పష్టం చేశారు. మూల్యాంకనంలో అక్రమాలపై విజయవాడ లోని సూర్యారావుపేట పోలీసులు నమోదు చేసిన కేసులో రెగ్యులర్ బెయిలు కోసం మధుధన్ హైకోర్టులో పిటీషన్ వేసిన విషయం తెలిసిందే. ఇటీవల వాదనలు పూర్తి కావడంతో తీర్పును రిజర్వు చేసిన న్యాయమూర్తి. సోమవారం నిర్ణయాన్ని ప్రకటించారు. ఏపీపీఎస్సీతో చేసుకున్న ఒప్పందం లోని నిబంధనలకు అనుగుణంగానే మధుసూధన్ పనులు నిర్వహించారన్నారు. వైద్య నివేదికలు,కేసు లోని వివరాలను పరిగణనలోకి తీసుకొని బెయిలు మంజూరు చేస్తుననట్లు పేర్కొన్నారు.

# వ్యవసాయ ఫీడర్లకు 9 గంటల విద్యుత్ సరఫరా

### వినియోగదారులకు అంతరాయం లేకుండా నాణ్యమైన సరఫరా

### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్



**విజయవాడ, జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన , నిరంతరాయ విద్యుత్ సరఫరా కు అన్ని చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం సి ఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఏపీఈపీడీసిఎల్ , ఏపీఎస్పీడీసిఎల్ పరిధిలో విద్యుత్ సరఫరా గురించి ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఐ పృథ్వి తేజ్, ఏపీఎస్పీడీసిఎల్ సిఎండీ కే సంతోష రావు, ఏపీట్రాన్స్కో గ్రిడ్ డైరెక్టర్ ఏకెవీ భాస్కర్ లతో సిఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ , విద్యుత్ సరఫరాలో ఏవైనా అంతరాయాలు తలెత్తితే తక్షణం స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా , విద్యుత్ అంతరాయాలు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. . సర్వీస్ వైర్ (కండక్టర్ ) వల్ల ఏమైనా సమస్యలు తలెత్తితే సర్వీస్ వైర్లు మార్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకసారి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటే మళ్ళీ అదే సమస్య పునరావృతం కారాదని సూచించారు. ఎక్కడైనా పవర్ కండక్టర్ తెగిపోతే... ఎందుకు కట్ అయ్యిందో తెలుసుకోవాలని, అలాగే పాత కండక్టర్లను గుర్తించి వాటిని మార్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండలానికి గ్యాంగ్ లను ఏర్పాటు చేసి జంపర్లు , హాంగింగ్ వైర్లు , లో వోల్టేజ్ సమస్యలను వెంటనే గుర్తించి తక్షణం పరిష్కరించి నిరంతర విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం ప్రజాప్రతినిధులు గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకం అవుతున్నారని , ఈ సందర్భంగా విద్యుత్ సరఫరా కు సంబంధించి ఏదైనా సమస్య విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకువస్తే వాటి ప్రరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సిఎండీ మొదలుకొని , లైన్ మెన్ వరకు అందరు అప్రమత్తంగా ఉంటూ తక్షణం విద్యుత్ సమస్యలు పరిష్కరించి వినియోగదారుల సంతృప్తి స్థాయి మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు కూడా తీసుకోవాలని సిఎస్ కె విజయానంద్ ఆదేశించారు.వార్డు సచివాలయాల్లో పని చేసే విద్యుత్ సిబ్బంది పెన్షన్ పంపిణి రోజు మాత్రమే ఆ విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని మిగిలిన సమయాల్లో విద్యుత్ సంబందించిన సేవలకు ఉపయోగించుకోవాలని సిఎస్ సిఎండీలను ఆదేశించారు.

# విలేకరులకు ఉచిత హెల్త్ కార్డులు పంపిణీ

**పెదనందిపాడు జూలై 8 (ప్రభాతవార్త)తి** గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. ఈమేరకు లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఉచితంగా హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. డాక్టర్ పి. విజయ జన్మదినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. కొత్తపేట లలిత హాస్పిటల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ




కార్డియాలజిస్ట్ డాక్టర్ రాఘవశర్మ, తిశిగేజూరి జిల్లా అధ్యక్షుడు నాగుల్ మీరా, కార్యదర్శి కే. రాంబాబు, ఐజేయు నాయకులు గిరిధర్, నగర అధ్యక్షుడు కిరణ్, కార్యదర్శి ఫణీంద్ర, జిల్లా నాయకులు షరీఫ్, అశోక్, మధు, అప్పారావు, భాస్కర్, శ్రీనివాస్, భద్రం, ఆసీఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.ప్రతి వయసులో జబ్బులు సర్వ సాధారణం అయ్యాయని ఈ సందర్భంగా డాక్టర్ విజయ, డాక్టర్ రాఘవశర్మ తెలిపారు. కాలుష్యం, పని ఒత్తిడి కారణంగా తక్కువ వయసులోనే జబ్బులు బారిన పడుతున్నారని తెలిపారు. కుటుంబంలో ఒక వ్యక్తి జబ్బున పడితే ఆ కుటుంబం మొత్తం ఆర్థిక ఇబ్బందులు పడుతోందని చెప్పారు. అయితే వందమందికి పైగా ఫుల్ టైం పని చేసే వైద్యులు, సిబ్బంది లలిత హాస్పిటల్ లో అందుబాటులో ఉంటారని వారు వెల్లడించారు. జర్నలిస్టులు హెల్త్ అవేర్నెస్ గురించి అవగాహన పెంచుకోవాలని తెలిపారు. జర్నలిస్టులకు ఆర్థిక భారం లేకుండా మెరుగైన వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా గుంటూరులో హెల్త్ కార్డులు అందిస్తున్నట్లు చెప్పారు. అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

# సుబేదార్ నాగేశ్వరరావుకు ఘన నివాళులు

### గ్రామస్తులు, బంధువుల కన్నీళ్లతో నివాళులు

### నాగేశ్వరావు కుటుంబానికి న్యాయం చేస్తాం స్థానిక శాసన సభ్యులు రామాంజనేయులు

**పెదనందిపాడు జూలై 8 (ప్రభాతవార్త)** పెదనందిపాడు మండలం వరగానికి చెందిన ఉదయగిరి నాగేశ్వరరావు ఆర్మీలో పనిచేస్తూ పదవి విరమణ చేశారు. రెండు సంవత్సరాల ఒప్పందం పద్ధతిన రాజస్థాన్ లో సుబే దార్ గా. పనిచేస్తున్నారు హైదరాబాదులోని స్నేహితుల ఇంటిలో శుభకార్యానికి ఫ్యామిలీ తో రాజస్థాన్ నుండి బయలుదేరి వచ్చారు. అక్కడ పని చూసుకుని ఆదివారం రాత్రితమ స్వగ్రామమైన వరగానికి కారులో బయలు దేరారు.సోమవారం వేకువ జామున. అద్దంకి నార్కెట్పల్లి రహదారిపై తిప్పర్తి మండలం రాయిని గూడ సమీపంలో ఉదయగిరి నాగేశ్వరరావు (45) కొడుకు వెంకట అభిషేక్ (21) ఇరువురు మూత్ర విసర్జన కోసం కారు దిగి వెళ్లి తిరిగి వద్దకు వచ్చి ఎక్కుతుండగా తమిళనాడుకు చెందిన లారీ ఇరువురిని ఢీకొనడం తో కొడుకు వెంకట్ అభిషేక్ అక్కడికక్కడే మృతి చెందారు నాగేశ్వరావు చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. కారులో ఉన్న నాగేశ్వరావు భార్య అనురాధ కూతురు కుసుమలకు ఎలాంటి గాయాలు తగలలేదు. ఇంకా కొన్ని గంటలలో తమ స్వగ్రామం చేరుతాము అనుకుంటా ఉండగా భర్త నాగేశ్వరరావు కొడుకు అభిషేక్ లు ప్రమాదంలో తమ కళ్ళ ఎదుట మరణించడంతో తల్లి కూతుర్ల పరిస్థితి హృదయ విదారకంగా మారినది. మృతదేహాలను సోమవారం రాత్రికి వరగానికి తీసుకువచ్చారు. నల్గొండ ఆసుపత్రిలో సిబ్బంది వ్యవహారం తమకు నచ్చలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఆపరేషన్ సింధు వీరుడు, రోడ్డు ప్రమాదం లో మరణించిన ఆర్మీ సుబేదార్ ఉదయగిరి నాగేశ్వరావు కు ఆర్మీ సిబ్బంది, స్థానిక పోలీస్ లు,



గ్రామస్తులు, బంధువులు ఘన నివాళులు అర్పించారు. మంగళవారం ఉదయం వరగాని గ్రామం లోని స్వగృహం వద్ద నాగేశ్వరావు భౌతికాయాన్ని సందర్శించిన ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రమాద వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిరక్ష్యం పై కుటుంబ సభ్యులు ఆయనకు వివరించారు.ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ దేశం కోసం పోరాడే సైనికుల పట్ల వారు వ్యవహరించిన తీరు పై రామాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలియపరిచి విచారణ జరిపిస్తామని కుటుంబ సభ్యులకు తెలియపరిచారు. మా ప్రభుత్వం ద్వారా కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పారు. అయన వెంట తహసీల్దార్ హేనప్రియ, పంచాయతీ కార్యదర్శి నాగయ్య, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు. పత్తిపాడు సిఐ జి శ్రీనివాసరావు పెదనందిపాడు ఎస్సై మధు పవన్ నాగేశ్వరరావు మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు.రాజస్థాన్ లోని బీకనీర్ 177 మీడియం రేజిమెంట్ సుబేదారులు బి వి రమణ, రవీంద్ర టీం సభ్యులు నాగేశ్వరావు పార్దివదేహం పై జాతీయ జెండా ఉంచి, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాగేశ్వరావు కుమారుడు వెంకట అభిషేక్ మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలియజేసారు. నాగేశ్వరావు, అభిషేక్ ల మృతదేహాలను ట్రాక్టర్ పై ఊరేగింపు స్మశాన వాటికకు తరలించారు. ఊరేగింపు గా వెళ్తున్న నాగేశ్వరావు, అభిషేక్ లకు గ్రామస్తులు చివరిసారిగా కన్నీటి వీడ్కోలు పలికారు. గ్రామస్తులు నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తీరుపై చర్యలు తీసుకునే విధంగా అక్కడి ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని, దేశం కోసం పోరాడే సైనికుల పట్ల వారు వ్యవహరించిన తీరు దారుణం అని, మరలా ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని శాసన సభ్యులు రామాంజనేయులు కు తోటి సైనికులు, బంధువులు, గ్రామస్తులు విజ్ఞప్తి చేసారు. స్మశాన వాటికలో గుంటూరు ఎస్పీఆఫీసర్ ఎస్ఐ యేసురాజు. తన సిబ్బంది తో గార్డ్ అఫ్ హానర్ నిర్వహించారు.



# ఘనంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**పెదనందిపాడు జూలై 8 (ప్రభాతవార్త)** ప్రజల సేవే లక్ష్యంగా పాలన సాగించిన. మహోన్నత వ్యక్తి . ప్రజలు మెచ్చిన ప్రజా నాయకుడు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి. ప్రజల మనసులలో చిరస్మరణీయులని పెదనందిపాడు వైసిపి మండల



కన్వీనర్ షేక్ ఖాసింపిరా అన్నారు. మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా పెదనందిపాడు హరిజనవాడలోని. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఖాసింపీరా. సర్పంచ్ దాసరి పద్మారావు. దివి రాంబాబు.జిల్లా నాయకులు చెరుకూరి సాంబశివరావు. మాజీ సొసైటీ అధ్యక్షులు దివి నాగయ్య. ధూళి పాళ్ళ సుబ్బారావు. కమ్మ సాంబశివరావు. గణేష్. తదితరు లుపూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి. స్వీట్స్ పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి వైయస్సార్ అభిమానులు. వైసీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలు మరచిపోలేని నాయకుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్

### -వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

పొన్నూరు, జూలై 8,ప్రభాతవార్త: ప్రజలు మరచిపోలేని నాయకుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి మాత్రమేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. వైఎస్ రాజశేఖరెడ్డి జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని పొన్నూరు పట్టణంలో, మండలంలో పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి రెండు సార్లు వరుసగా ముఖ్యమంత్రిగా ఎన్నికై తెలుగు రాష్ట్రాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాన్ని ఒంటి చేత్తో చూపించారన్నారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ శ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్, ముస్లీంలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇలా ఎన్నో పథకాలను రూపకల్పన చేసిన ఘనుడన్నారు. రైతు ప్రయోజనం కోసం, రైతుల బాగుకోసం శ్రమించిన నాయకుడన్నారు. ఆ మహనీయుని ఆశయ సాధనకు తనయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. వైఎస్ కుటుంబం మొత్తం ప్రజా సేవకే అంకితమై పనిచేస్తుందన్నారు. వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల, ఆకుల వెంకటేశ్వరరావు, చింతలపూడి మురళీకృష్ణ, యందేటి వెంకట సుబ్బయ్య, లంకపోతు పిచ్చిరెడ్డి, అమిరినేని సాంబశివరావు, పల్లికల శ్యామ్, మంద్రు అనిత తదితరులున్నారు.



# కారంపూడిలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**కారంపూడి, జులై 8 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు ఎన్నడూ మరువలేనివని కారంపూడి వైసీపీ నేతలు అన్నారు. వైఎస్సార్ జయంతి వేడుకలు మంగళవారం కారంపూడిలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు. వైద్యం చేయించుకోలేని ఎంతో మంది పేద ప్రజల కోసం ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతోమందికి ప్రాణం పోసిన ఘనత రాజశేఖరరెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్మిరెడ్డి ఎర్రగురవారెడ్డి, వైకాపా మండల అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం, కొమ్ము చంద్రశేఖర్, మండల యూత్ అధ్యక్షులు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, పట్టణ అధ్యక్షులు బొమ్మిన అల్లయ్య, వేముల లింగయ్య, షేక్ అక్బర్, షేక్ అరీఫ్, చిలుకూరి రవీంద్రారెడ్డి, అంతరగడ్డ ఏసోబు, గుండెబోయిన శివ, కిల్లా కాశి, గుండెబోయిన దినకర్‌బాబు, పుల్లారెడ్డి, అంజిఇరెడ్డి, పంగులూరి కిట్టయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారంపూడిలో పండ్ల తోటల పెంపకంపై అవగాహన

**కారంపూడి, జులై 8 ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఆధ్వర్యంలో ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి ఆదేశాల మేరకు కల్లుట్ల సైదులు పొలంలో పండ్ల తోటల పెంపకంపై అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారులు నిర్వహించారు. పండ్ల తోటల పెంపకంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల తెదేపా నాయకులు మాట్లాడుతూ ప్రతి రైతు పంట్ల తోటల సాగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గురజాల నియోజకవర్గ పరిశీలకులు పంగులూరు అంజయ్య, టీడీపీ సీనియర్ నాయకులు బోల్నేడి శ్రీనివాసరావు, చప్పిడి రాము, ఎంపీపీ గాడిపత్రి రమాదేవి పూర్ణయ్య, కారంపూడి మండల అధ్యక్షులు గోళ్ల సురేష్‌యాదవ్, కారంపూడి గ్రామ సర్పంచ్ సరస్వతి బాయి బాలునాయక్, కటికల బాలకృష్ణ, బొమ్మిన శేషగిరి, టెక్నికల్ అసిస్టెంట్ రేఖ, బీఎఫ్ టి.అంజిరెడ్డి, కారంపూడి ఫీల్డ్ అసిస్టెంట్ బాలరాజు, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ ప్రజల సంక్షేమమే నాన్న ధ్యేయం

## టీడీపీ యువనేత నిఖిల్

**పిడుగురాళ్ల, జూలై 8 ప్రభాతవార్త:** నియోజకవర్గ ప్రజల సంక్షేమమే నాన్న ధ్యేయమని, ప్రజలు ఎప్పుడూ సంతోషంగా జీవించాలని కోరుకుంటారని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు, టీడీపీ యువనేత యరపతినేని నిఖిల్ అన్నారు. పట్టణంలోని 8, 9 వార్డుల్లో మంగళవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి యేడాది కాలంలో కూటమి



ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. వార్డులకు చేరుకున్న నిఖిల్‌కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. శీనన్న బిడ్డ వచ్చాడంటూ మహిళలు తమ ఆనందం వ్యక్తం చేస్తూ హారతులు పట్టారు. తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయ వారసత్వం పుణికిపుచ్చుకున్నట్లు నిఖిల్ అందరిని ఆప్యాయంగా పలుకరిస్తూ ముందుకు సాగారు. వృద్దులను అవ్వా, తాతా బాగున్నారా.. పెన్షన్ అందుతుందా.. ఆరోగ్యం ఎలా ఉంది అంటూ పలుకరించారు. మహిళలను అక్కా ఎలా ఉన్నారు.. తల్లికి వందనం వచ్చిందా.. కాలనీలో ఏవైనా సమస్యలున్నాయా అంటూ అప్యాయంగా పలుకరించారు. వార్డుల్లో ప్రజల సమస్యలను వింటూ పరిష్కరిస్తానంటూ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అమ్మవార్లకు సారె, సద్ది అందజేసిన శ్రీవాసవీ ఆర్యవైశ్య మహిళా సంఘం

కారంపూడి, జులై 8 ప్రభాతవార్త: కారంపూడి పట్టణంలోని గ్రామ దేవత పోలేరమ్మ, పాతపాటేశ్వరి అమ్మవార్లకు ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సారె, సద్ది సమర్పించారు. స్థానికి షిరిడిసాయిబాబా ఆలయం నుంచి ర్యాలీగా బయల్దేరి గ్రామ దేవత పోలేరమ్మకు, పాతపాటేశ్వరి అమ్మవారికి, సుబ్రహ్మణ్య స్వామికి, పోతురాజు స్వామికి పూజలు నిర్వహించారు. మహిళలు లలితా సహస్రనామ పారాయణ, అష్టలక్ష్మి స్తోత్రాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మహిళా సంఘం అధ్యక్షురాలు గుండా నాగమల్లేశ్వరి, భవనారి అనంతలక్ష్మిలు పర్యవేక్షించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం,సుపరిపాలన కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**వత్సవాయి,జగ్గయ్యపేట,జూలై 8, ప్రభాతవార్త :** సుపరిపాలన, సంక్షేమం అందించటమే లక్ష్యంగా ఒక మహాసంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని 18వ వార్డు మార్కండేయ స్వామి దేవాలయ వీధిలో మంగళవారం జరిగిన తొలి అడుగు డోర్ టూ



డోర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నాయకులు-కౌన్సిలర్లు నూకల కుమారరాజ, సంగెపు బుజ్జిబాబు, కన్నెబోయిన రామలక్ష్మి, మేకా వెంకటేశ్వర్లు, ఎం రాధాకృష్ణ, ఇర్రి నరసింహారావు, గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వరరావు, షేక్ ఖాసిం, బొల్లేపల్లి భోజరాజు, మల్లెల కొండయ్య, కటికల అనిల్‌కుమార్, సయ్యద్ అన్వర్, పూసల పుల్లారావు, కాటగాని నరసింహారావు, దువ్వల రామకృష్ణ, పొట్టబత్తిన గంగాధర్,పుపునుగుపాటి పుల్లారావు, పున్నా ఉపేంద్ర, సిహెచ్ నాగరాజు, మల్లె కనకరాజు,కోట ప్రభుజీ తదితరులు పాల్గొని ఇంటింటికి కరపత్రాలు పంచిపెట్టారు.

**మొక్కలు నాటండి సంరక్షించండి**

నేడు ప్రపంచ సమస్యగా మారిన పర్యావరణ సంరక్షణను ప్రతి ఒక్కరూ కనీస బాధ్యతతో మొక్కలు నాటి ప్రకృతిని కాపాడుకోవాలని స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ అన్నారు. మంగళవారం జగ్గయ్యపేట మండలం ధర్మవరప్పాడుతండ గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథంకంలో భాగంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ (విజయవాడ) వారి ఆధ్వర్యంలో పండ్ల తోటల మొక క్కలు నాటే కార్యక్రమంలో రాజగోపాల్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సిఎం చంద్రబాబు దిశానిర్ధేశంలో వ్యవసాయానికి కొత్త ఊపు తీసుకువచ్చేలా ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. కాగా కార్యక్రమంలో రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# నగరంలో దశల వారీగా వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు : నగర మేయర్ కోవెలమూడి

**గుంటూరు తూర్పు, జులై 8 (ప్రభాతవార్త) :** నగరంలో దశల వారీగా వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని నగర ప్రజలు, వీధి వ్యాపారులు సహకరించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర కోరారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగర కమీషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్, గల్లా మాధవి, డిప్యూటీ మేయర్ షేక్ సజీలాలతో కలిసి మిషన్ గ్రీన్, వెండింగ్ జోన్ల ఏర్పాటుపై కార్పోరేటర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో తొలుత మోడల్‌గా నగరపాలక సంస్థ కార్యాలయం పరిసరాల్లో ఉండే వీధి వ్యాపారులకు నిర్ధేశిత ప్రమాణాలు పాటిస్తూ వెండింగ్ జోన్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నగరపాలక సంస్థ స్థలాల్లో జోన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు ఈనెల 10న విద్యా సంస్థల్లో జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో ప్రతి విద్యార్థికి ఒక మొక్కను అందించాలన్నారు. వెండింగ్ జోన్ల ఏర్పాటు, నగరంలో పచ్చదనం పెంపుకు మొక్కలు నాటడంపై ప్రతి అధికారి ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు అయితే నగరం సుందర



పర్యావరణహిత నగరంగా మారుతుందన్నారు. కమీషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అస్తవ్యస్తంగా ఉన్న వీధి వ్యాపారులను వారి హక్కులకు భంగం కలగకుండా చట్ట ప్రకారం జోన్ల ఏర్పాటు ద్వారా క్రమబద్ధీకరించ నున్నామన్నారు. అవసరమైతే ప్రైవేట్ స్థలాలు లీజ్‌కి తీసుకుని నగరంలోని వార్డ్‌ల వారీగా అవసరమైన ప్రాంతాల్లో జోన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఇప్పటికే నగర వెండింగ్ కమిటీలు ప్రాంతాలను గుర్తించిందని తెలిపారు. అలాగే నగరంలో ఈ సీజన్‌లో 5లక్షల మొక్కలను దశల వారీగా నాటడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని, అందులో ఇప్పటికే షుమారు 33వేల మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. శాసన సభ్యులు నసీర్ మాట్లాడుతూ నగరంలో తొలుత వీధి వ్యాపారుల వలన ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతున్న ప్రాంతాల్లో వారికి జోన్ల ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో వార్డులో నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేకంగా సిబ్బందికి బాధ్యతలు కేటాయిస్తే మొక్కల రక్షణ జరుగు తుందన్నారు. శాసన సభ్యులు మాధవి మాట్లాడుతూ వీధి వ్యాపారులకు ప్రస్తుతం వారు వ్యాపారులు చేసుకుంటున్న ప్రాంతాల్లో జోన్ల ఏర్పాటు చేస్తే ఎక్కువ మంది అభ్యంతరాలు లేకుండా ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. నగరంలో ప్రధాన రోడ్ల వెంబడి మొక్కలు నాటం సంరక్షించడం జీఎంసి తీసుకోవాలని, అంతర్గత రోడ్లు, పార్క్‌లలో స్థానికంగా మొక్కల పెంపకంపై ఆసక్తి ఉన్న వారు ఉంటే వారికి అప్పగిస్తే బాగుంటుందన్నారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ రాంబాబు, ఏడిహెచ్ జె.శాంతి, ఎంహెచ్ఓ రామారావు, కార్పోరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం స్టాప్,వాష్,రిఫ్రెష్ అండ్ గో'

**విజయవాడ క్రైం,జులై 8,ప్రభాతవార్త:** రాత్రి సమయాల్లో రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా 'స్టాప్,వాష్,రిఫ్రెష్ అండ్ గో' కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా పోలీసులు నిర్వహించారు. సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి 7వ తేదీ అర్ధరాత్రి,8వ తేదీ తెల్లవారుజామున మాచవరం మహానాడు రోడ్డులో,సత్యన్నారాయణపురం ప్రాంతం లోని శారదా కళాశాల సమీపంలో,భవానీపురం లోని గొల్లపూడి హైవే సమీపంలో,తిరువూరు హైవే సమీపంలో,జి.కొండూరు హైవే సమీపంలో,భవానీపురం మైవేల వద్ద పోలీసు అధికారులు స్టాప్,వాష్,రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమాన్ని నిర్వహించారు.రాత్రి సమయాల్లో ప్రధాన రహదారుల గుండా ప్రయాణించే వాహన డ్రైవర్లు నిద్రలేకుండా ఎక్కువ దూరాలకు ప్రయాణించడం వలన తెల్లవారుజామున అంటే 2 నుండి 5 గంటల సమయంలో నిద్రలోకి జారుకోవడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాల వలన ఎందరో ప్రాణాలను కోల్పోతున్నారు. ఎన్నో కుటుంబాలు ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో స్టాప్ వాష్,రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమం వలన చాలా వరకు రాత్రి సమయాల్లో రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని పోలీసులు ఈ చర్యలు చేపట్టారు.

# మత్తు పదార్థాల విక్రయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం : గుంటూరు జిల్లా ఎస్పీ

**గుంటూరు తూర్పు, జులై 8 (ప్రభాతవార్త) :** యువత భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల విక్రయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని గుంటూరు జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఆదేశాల మేరకు గల్ ఐజీ ఆకే.రవికృష్ణ మార్గనిర్దేశంలో గుంటూరు జిల్లా పోలీస్ అధికారి సతీష్‌కుమార్ నేతృత్వంలో ఆపరేషన్ 'సేఫ్ క్యాంపస్ జోన్' అనే డ్రైవ్ ను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు తమ స్టేషన్ల పరిధిలోని స్కూల్స్ కాలేజీలకు 100మీటర్ల దూరంలో ఉన్న షాపులు, బడ్డీ కొట్టులు, కిరాణా దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో పొగాకు ఉప్పత్తులు, సిగరెట్లు, గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రయాలపై దృష్టి సారించారు. అనుమానిత విక్రయదారులపై తగిన విధంగా చర్యలు తీసుకుని ఇకపై మత్తు పదార్థాలు అమ్మకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ





చేశారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలలు, కాలేజీల సమీపంలో ఈ తరహా చట్ట విరుద్ద కార్యకలాపాలపై నిరంతరం ప్రత్యేక దాడులు కొనసాగుతాయన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు నిల్వ చేసినా, విక్రయించినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. షాపుల్లో సిగిరెట్లు, మత్తు పదార్థాలు అమ్మబడులు అనే బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరి పిల్లలైనా మత్తు పదార్థాలకు బానిసలుగా మారినట్లు తెలిసినట్లయితే వెంటనే మీ దగ్గరలోని పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. వీరిని డీ అడిక్షన్ కేంద్రాలకు తరలించి అవసరమైన మార్గదర్శనం అందిస్తామని తెలిపారు. పోలీసుశాఖ మత్తు రహిత సమాజ నిర్మాణం కోసం కట్టుబడి పని చేస్తోందని, ప్రజలు ఈ లక్ష్య సాధనలో పూర్తి సహకరించాలని ఎస్పీ కోరారు.

# మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు సమీక్షా సమావేశం

**విజయవాడ క్రైం,జులై 8,ప్రభాతవార్త:** మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రజారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.అర్జునరావు అధ్యక్షతన ప్రజారోగ్య సమీక్షా సమావేశాన్ని నూతన భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డోర్ టు డోర్ కలెక్షన్ ,సెగ్రిగేషన్, ప్రజారోగ్య శాఖ కార్మికుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం



,దీనిలో శానిటరీ సెక్రటరీలు,సానిటరీ ఇనస్పెక్టర్లు,శానిటరీ సూపర్‌వైజర్లు వారి పర్యవేక్షణలో అవగాహన కల్పించారు. ఎపిసిఎంఎం యాప్ ద్వారా దైనందిన కార్యక్రమాలను పూర్తి చేయడం,లోడర్ పాయింట్లు పరిశుభ్రంగా ఉంచడం,వెక్టార్ కంట్రోల్ పైన అవగాహన కల్పించడం,నిర్యాలించడం,ఐడెంటిఫై చేసిన గార్బేజి వనరబుల్ పాయింట్లు ప్రతి రోజు శుభ్రపర్చడం,ట్రేడ్ లైసెన్సులు పాతవి కట్టించడం,కొత్తవి చట్ట ప్రకారం లైసెన్సులు మంజూరు చేయడం,పురమిత్ర,పిజిఆర్ఎస్ కంప్లైంట్లు సరైన సమయంలో చర్యలు తీసుకోవడం,సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించడం,120 మైక్రాల కన్నా తక్కువ పరిమాణం గల క్యారీ బ్యాగుల వాడకం నిషేధం,అపరాధ రుసుం వసూలు చేయడం,కవర్లను సీజ్ చేయడం,రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలైన ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడం,ప్రజారోగ్య శాఖ దైనందిన కార్యక్రమంలో చేసే ప్రతి కార్యక్రమాన్ని మెరుగైన స్థాయిలో పనిచేయుటకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మూడు సర్కిళ్ళల్లో పనిచేస్తున్న అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ,డాక్టర్ బాబూ శ్రీనివాస్,డాక్టర్ గోపాల నాయక్,శానిటరీ సూపర్‌వైజర్లు,సానిటరీ ఇనస్పెక్టర్లు,శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# కొల్లిపర మండలంలో ఘనంగా వైఎస్సార్ జయంతి

కొల్లిపర,జూలై 8 ప్రభాతవార్త: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76 వ జయంతి వేడుకలను మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. వల్లభాపురం,మున్నంగి,కొల్లిపర,పాత బొమ్మువానిపాలెం, శిరిపురం,చివలూరు తదితర గ్రామాలలో వైఎస్



.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు నాయకులు,కార్యకర్తలు పూలమాలలు వేషి ఘన నివాళులు అర్పించారు.మండ పరిధిలోని మున్నంగిలో వైసీపీ మండల అధ్యక్షుడు కళ్ళం వెంకటప్పారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ నాయకులతో కలసి రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి పేదలకు దుస్తులు పంపిణీ చేసారు.కార్యక్రమంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి,సర్పంచ్‌లు బొంతు వేణుగోపాలరెడ్డి,వేమూరు దీనమ్మ,పిల్లి రాధిక,జిల్లా పార్టీ కార్యదర్శి జొన్నల శివారెడ్డి,కొల్లిపర ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి, తూములూరు సర్పంచ్ అరుణాబాయ్,నెర్ల కుటుంబరెడ్డి, పాలకేంద్రం అధ్యక్షుడు నెర్ల కుటుంబరెడ్డి,అవుతు పోతిరెడ్డి,గుడ్‌విల్ కృష్ణారెడ్డి,పిల్లి గంగాధరరావు,కళ్ళం వీరారెడ్డి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధ్యాహ్నబడి భోజనంలో లోపాలు లేకుండా చూడండి : డిఈవో సివి రేణుక

**గుంటూరు విద్య,జూలై 8,ప్రభాతవార్త :** గౌరవ సంచాలకులు,మధ్యాహ్న భోజన పథకం,స్కూల్ శానిటేషన్, విజయవాడ ఆదేశాల మేర,జిల్లాలోని ప్రధానోపాధ్యాయులందరూ ఈనెల 10వ తేదిన జరిగే టీచర్స్ పేరెంట్స్ మీట్‌లో మధ్యాహ్న భోజన పథకంలో లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక సూచించారు. జూలై 10 గురువారం రోజున జరిగే మెగా పిటిఎం కు సంబంధించి ఆ రోజు మెనూనే (వెజిటుబుల్ రైస్ / పలావ్,బంగాళదుంప కుర్మా,ఉడికించిన గుడ్డు మరియు రాగిజావ) యధావిధిగా నిర్వహించవలెనని డిఈవో పేర్కొన్నారు.అదేవిధంగా స్కూల్ కు హాజరయ్యే తల్లిదం డ్రులకు,ఇతర అతిథులకు (విద్యార్థులు మినహా) ప్లేట్స్,గా ్లసులు,మంచినీటి కొరకు ఒక్కొక్కరికి రూ.5లు చొప్పున స్కూల్ ప్రధానోపాధ్యాయులు వారికి బిల్లు చెల్లించబడునని వెల్లడించారు.కావున ప్రధానోపాధ్యాయులు అందరూ శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి బోజనం లో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవలసిందిగా కోరుతున్నట్లు డిఈవో సి.వి.రేణుక పేర్కొన్నారు.

# బూత్ లెవల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ శిక్షణ

**గుంటూరు తూర్పు, జులై 8 (ప్రభాతవార్త) :** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇండియా ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ శిక్షణ కార్యక్రమాలు దశల వారీగా చేపడుతున్నామని 94 గుంటూరు పశ్చిమ ఈఆర్ఓ, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. మంగళవారం కమీషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు కౌన్సిల్ సమావేశ మందిరంలో గుంటూరు పశ్చిమ 94, తూర్పు 95 నియోజకవర్గాల బిఎల్ఓలకు శిక్షణా తరగతులు ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా అదనపు కమీషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ ప్రతి బూత్ లెవల్ ఆఫీసర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో బిఎల్ఓల విధులు, ఓటర్లు దాఖలు చేసే ఫారాలు పరిశీలన, తద్వారా నాణ్యమైన ఎన్నికల జాబితా సిద్ధం చేయడానికి శిక్షణ దోహదపడుతుందన్నారు. శిక్షణకు నగరంలోని బిఎల్ఓలు, తమకు కేటాయించిన సమయంలో తప్పని సరిగా హాజరు కావాలని, హాజరైన వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు కూడా అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓలు డి.శ్రీనివాసరావు, రాంబాబు, సిహెచ్ శ్రీనివాస్, సూరజ్‌కుమార్, సూపరిండెంట్ పద్మనాభరావు, డిప్యూటీ తహశీల్దార నాగమల్లేశ్వరరావు, బిఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలు స్కూళ్ళ పరిసర ప్రాంతాల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**విజయవాడ క్రైం,జులై 8,ప్రభాతవార్త:** ఎన్టీఆర్ జిల్లా సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు మంగళవారం డిసిపిలు సరిత,కెఎం మహేశ్వరరాజుల పర్యవేక్షణలో ఎసిపి లు వారి వారి సబ్ డివిజన్‌ల పరిధిలో వివిధ కళాశాలలు,స్కూళ్ళు ఉన్న పరిసర ప్రాంతాలలో ఉన్న అన్ని పాన్ షాప్‌లను,బడ్డీ కొట్లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో ప్రజారోగ్యాన్ని పాడు చేసే పొగాకు ఉత్పత్తులపై అనుమతులకు వ్యతిరేకంగా గుట్కా నిల్వలను,ఇతర మత్తు పదార్థాలను కలిగి ఉంటూ, విక్రయాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమంగా కలిగి ఉన్న పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకొని ఆయా యజమానులపై కేసులు నమోదు చేశారు. అనంతరం వివిధ కళాశాల్లోని విద్యార్థినీ విద్యార్థులకు అవగాహనా సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులలో గంజాయి,పొగాకు ఉత్పత్తులు,గుట్కా ఇతర మత్తు పదార్థాలను సేవించి వలన కలిగే అనర్థాల గురించి ప్రత్యేక నిపుణులతో అవగాహన కల్పించారు. ఈ సోదాలు నిరంతరం కొనసాగుతాయని,యువతను పాడు చేసే మత్తు పదార్థాలు,పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్న,అక్రమంగా వాటిని విక్రయించిన ఏ మాత్రం ఉపేక్షంచమని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# కలసికట్టుగా పనిచేయండి గ్రామాలు అభివృద్ధి చేయ్యండి

## - ఎంపీపీ భీమవరపు పద్మావతి

**కొల్లిపర,జూలై 8,ప్రభాతవార్త:** ప్రజా ప్రతినిధులు. .అధికారులు కలసి కట్టుగా పనిచేసి గ్రామాలు మరింత




పరచాలని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచికపై మండల అధికారులు.. పంచాయతీ కార్యదర్శులు,ఇంజనీరింగ్,డిజిటల్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఎంపీడీఓ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన శిక్షణా కార్యక్రమంలో పద్మావతి మాట్లాడుతూ ఉత్తమ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దేం దుకు తమ వంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి,పంచాయతీరాజ్ ఏఈ అవుతు సాంబిరెడ్డి,డీఆర్‌డీఏ ఎపిఎం రమాదేవి, సీనియర్ అసిస్టెంటు శ్రీనివాసమూర్తి,వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు,.

# గొప్ప రాజనీతిజ్ఞుడు పాలనాదక్షుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

**గుంటూరు కల్చరల్,జూలై 8,ప్రభాతవార్త :** డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మహానేత,పాలనాదక్షుడు,మానవతావాది, ప్రజల మనిషి అని ప్రజారంజక పాలనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఒక ప్రత్యేకస్థానాన్ని సొంతం




చేసుకున్నారని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.మంగళవారం ఉదయం సంస్థ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూర సుపరిపాలనతో దేశానికే ఆదర్శంగా నిలవడమే కాదు తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్నారన్నారు.విశ్రాంత ఇంజనీర్ ఎన్.సదాశివం మాట్లాడుతూ విశ్వసనీయత,ఆపేక్ష,ధైర్యం,కరుణ, జాగరుకత ఈ ఐదు లక్షణాలు కలిగిన విలక్షణ వ్యక్తిత్వం వైఎస్సార్ సొంతం అన్నారు.కార్యక్రమంలో న్యాయవాది అవధానుల హరి,విద్యావేత్త రవిబాబు,సీనియర్ సిటిజన్స్ నాయకులు వెంకటరత్నం,సుబ్బారెడ్డి తదితరులు నివాళులర్పించారు.

# పలు అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం

**గుంటూరు తూర్పు, జులై 8 (ప్రభాతవార్త) :** నగరంలో 34.15కోట్ల రూపాయలతో వివిధ డివిజన్లలో పలు అభివృద్ధి పనులను నిర్వహించుటకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని అధ్యక్షులు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. మంగళవారం



స్థాయి సంఘం అధ్యక్షుల వారి ఛాంబర్‌లో నగర కమీషనర్ పులి శ్రీనివాసులతో కలిసి నగర పాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం నిర్వహించి పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. సమావేశంలో నగరంలోని ఆయా డివిజన్లకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు మరియు నగర పాలక సంస్థ అధికారులు ప్రతిపాదించిన 101అంశాలకు సంబంధించిన అభివృద్ధి పనులను స్థాయి సంఘ సభ్యులు, నగర పాలక సంస్థ వివిధ విభాగాధిపతులతో విపులంగా చర్చించి ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా స్థాయి సంఘ అధ్యక్షులు, మేయర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో ఆహ్లాదం కొరకు ఏర్పాటు చేసిన పలు పార్కులు మరమ్మత్తులకు లోనై ఉన్న వాటిని గుర్తించి వాటిని ఆధునిక హంగులతో అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకున్నామన్నారు. అంతేకాక నగరంలో గ్రీనరి అభివృద్ధి చేయటకు, గ్రీన్ గుంటూరుగా చేయుటకు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మిషన్ గ్రీన్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించి నగరంలోని ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేసి, వాటిని నాటుటకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని తెలియజేశారు. అదే విధంగా జిమ్‌లు, వాకింగ్ ట్రాక్‌లను కూడా అభివృద్ధి చేయుటకు ఆమోదం తెలిపామన్నారు. గుంటూరు నగరంలో కుల, మత పార్టీలకతీతంగా మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, దానిలో భాగంగానే నేడు నిర్వహించిన సమావేశంలో 34.15కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు నిర్వహించుటకు శంఖుస్థాపనలు కూడా చేస్తున్నామని తెలియజేశారు. అంతేకాక ప్రజా ప్రతినిధులు మరియు ఉన్నతాధికారుల పరిశీలనలో గుర్తించిన ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా డివిజన్ల వారీగా ప్రాధాన్యత క్రమంలో సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణాలకు ఆమోదం తెలిపామన్నారు. విలీన గ్రామాల్లో కూడా నూతనంగా సిసి డ్రైన్లు, రోడ్ల ఏర్పాటుకు ప్రత్యేక ఆమోదం తెలిపామన్నారు. సమావేశంలో స్థాయి సంఘ సభ్యులు ఈరంటి వరప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, నూకవరపు బాలాజీ, దాసరి లక్ష్మీ దుర్గ, ముప్పవరపు భారతి, షేక్ మీరావలి, నగరపాలక సంస్థ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# 10న మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్

**మంగళగిరి, జూలై 8, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఎయిడెడ్, కార్పొరేషన్ యాజమాన్యం కలిసి పని చేస్తున్న అన్ని పాఠశాలల లో తప్పనిసరిగా ఈనెల 10వ తేదీన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించనున్నట్లు మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ కమిషనర్ అలీ0భాష మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశం యొక్క ముఖ్య ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య సమన్వయాన్ని ఏర్పరచి, విద్యార్థుల విద్యా ప్రగతికి, పాఠశాలల అభివృద్ధికి ఉమ్మడిగా కృషి చేయడమే లక్ష్యమని తెలిపారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరు కావాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ప్రణాళికపై ఈ సమావేశంలో చర్చిస్తామన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తెలియజేయవచ్చున్నారు. మొక్కలు నాటడం, ఆటలపోటీలు, సహపంక్తి భోజనాలు ఇలా పండుగ వాతావరణంలో సమావేశాలను నిర్వహించాలన్నారు

# తిరువూరు ఆర్టీసి డిపో వివిధ విభాగ ఆధునీకరణకు పనులు

**ఎ కొండూరు, జులై 8, ప్రభాతవార్త :** ఎపిఎస్సార్టీసి విజయవాడ జోన్-2, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయరత్నం, ఎన్టీఆర్ జిల్లా డిపిటివో ఎంవై దానం, విజయవాడ జోన్ ఇఇ రాజశేఖర్ ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఆర్టీసి డిపోను మంగళవారం సందర్శించి వివిధ విభాగాల్లో చేసిన ఆధునీకరణ పనులను చీఫ్‌గెస్ట్‌లుగా పాల్గొని నూతన డిపో మేనేజర్ ఆఫీస్ విచారణ కేంద్రం (ఎంక్వయిరీ ఆపీసు), మహిళా కండక్టర్ల విశ్రాంతి గది, గ్యారేజ్ సిబ్బంది



భోజనశాల, సెక్యూరిటీ రూమ్ మరియు ఇతర గ్యారేస్ సెక్షన్ రూమ్స్ ప్రారంబించారు. ఈ సందర్భంగా జి విజయరత్నం మాట్లాడుతూ త్వరలో రానున్న మహిళ ఉచిత బస్సు ప్రయాణం, సౌకర్యాలు దృష్టిలో పెట్టుకుని బస్సులను కండీషన్‌లో పెట్టాలని డిపో సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని విజయవాడ జోన్-2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయరత్నం కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ సివిల్ ఎల్క్ట్రికల్, కార్మిక అసోసియేషన్ నాయకులు డిపో సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విసన్నపేట బస్‌స్టేషన్ తనికీ చేసి టాయ్‌లెట్స్ ఆధునీకరణకు మరియు ఖాళీగా ఉన్న బస్‌స్టేషన్ స్థలాన్ని ఓఎస్-15 స్కీమ్ ఆదాయ మార్గాలకు తగు సూచనలిచ్చారు.

# 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి


**కారంపూడి, జులై 8 ప్రభాతవార్త:** ఈ నెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా అన్నారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కారంపూడిలో జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు



పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసంగా ఈ సమ్మె చేయడం జరుగుతుందన్నారు. సమ్మెలో ప్రజలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో కారంపూడి పట్టణ కార్యదర్శి సూర్య హనుమంతరావు, మండల సహాయ కార్యదర్శి మేకపోత చిన్న కోటిరెడ్డి, ఒప్పిచర్ల శాఖ కార్యదర్శి ఇందూరు శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి కె.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# డల్లాస్‌లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడకు ఘన స్వాగతం

నరసరావుపేట, జూలై 8 ప్రభాతవార్త : అమెరికాలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు మంగళవారం డల్లాస్ పట్టణంలో ఘన స్వాగతం లభించింది. తెలుగువారు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేకంగా ప్రవాసాంధ్రులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ముఖ్యంగా పల్నాడు జిల్లాలో, నరసరావుపేట నియోజకవర్గానికి సంబంధించి



రాజకీయాలు చర్చించారు. అదే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చర్చించారు. పల్నాడు ప్రాంతానికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం గురించితెలిపారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాసాంధ్రులు తమ వంతు పాత్ర పోషించారని తెలిపారు. తొలుత స్థానిక పట్టణంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడఅరవిందబాబు వెంట నాయకులు చేకూరి కేసి, వీరు, చింతమనేని సుధీర్, కొండపల్లి చందు తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ భూముల్లో పోషక విలువలు పెంచుకోవాలి

## -జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి

**పొన్నూరు, జూలై 8,ప్రభాతవార్త:** రైతులు వ్యవసాయ భూముల్లో పోషక విలువలను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి సూచించారు. మండల పరిధిలోని మునిపల్లె గ్రామంలోని గుంటుపల్లి వరప్రసాద్‌కు పొలంలో 32రకాల విత్తనాలు కలిగిన పిఎండిఎస్ కిట్లను అందజేయడం జరిగిందన్నారు. ఈ విత్తనాలను భూమిలో వేయడం



ద్వారా సేంద్రియ కర్బనం పెరిగి పిహెచ్ విలువ తగ్గుతుందన్నారు. నేల బాగా గుల్ల బారి పోషక విలువలు పెరుగుతాయన్నారు. రసాయనిక ఎరువులు వాడే అవసరం లేకుండా వరి పైరు పండించవచ్చున్నారు. వరప్రసాద్‌కు సంబంధించిన ఆరె ఎకరాల భూమిలో వీటిని వేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఆర్.వెంకటేశ్వరరావు, వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది కె.రామాంజనేయులు, కె.బుజ్జిబాబు, ఎన్ఆఫ్ వీరలక్ష్మి, ఎంటి శ్యాంబాబు, రైతులు పాల్గొన్నారు.

## కుడో ప్రపంచ కప్‌లో భారత్ అథ్లెట్
# సోహైల్‌కు రజతం



**న్యూఢిల్లీ:** కుడో ప్రపంచ కప్-2025లో పురుషుల 250 పి విభాగంలో రజత పతకాన్ని సాధించడం ద్వారా భారత్‌కు చెందిన సోహైల్ ఖాన్ చరిత్ర సృష్టించాడు, ప్రపంచ ఈవెంట్‌లో సీనియర్ పురుషుల విభాగంలో భారతదేశం యొక్క అత్యుత్తమ ముగింపును నమోదు చేశాడు. బల్గేరియాలో జరిగిన ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన కనపరిచి పోరు సాగించి చివరకు రజత పతకాన్ని దక్కించుకున్నారు. సోహైల్ తన రౌండ్ ఆఫ్ 16లో పాకిస్తాన్‌కు చెందిన అబ్దుల్లాతో జరిగిన మ్యాచ్‌లో తన ప్రచారాన్ని ప్రారంభించాడు. కానీ ప్రత్యర్థి బరువు అవసరాన్ని తీర్చడంలో విఫలమైన తర్వాత వాకోవర్ ద్వారా ముందుకు సాగాడు. క్వార్టర్ ఫైనల్లో, బల్గేరియాకు చెందిన రుసేవ్ రాడోస్లావ్‌పై 1-0 తేడాతో విజయం సాధించడానికి సోహైల్ తీవ్రంగా పోరాడాడు. కుడో ఇంటర్నేషనల్ ఫెడరేషన్ విడుదల చేసిన అధికారిక ప్రపంచ ర్యాంకింగ్స్ ఆధారంగా, ఎమ్ 250 విభాగంలో 12వ సీడ్‌గా సోహైల్ ఈ టోర్నమెంట్‌లోకి ప్రవేశించాడు. జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో అతని స్థిరమైన ప్రదర్శనలు అతనికి ఈ స్థానాన్ని సంపాదించడానికి సహాయపడ్డాయి. ఈ టోర్నమెంట్‌లో ప్రపంచవ్యాప్తంగా అగ్రశ్రేణి కుడో అథ్లెట్లు పాల్గొన్నారు.

# మహిళల ప్రపంచ కప్‌లో వంతిక, పద్మిని, నందిధా గెలుపు



**న్యూఢిల్లీ:** మహిళల ప్రపంచ కప్ 2025లో భారత్ గ్రాండ్ మాస్టర్లు వంతిక, పద్మిని విజయాన్ని సాధించి మలి రౌండ్‌కు చేరుకున్నారు. జార్జియాలోని బటుమీలో జరిగిన 2025 మహిళల చెస్ ప్రపంచ కప్‌లో రెండవ రౌండ్‌కు వెళ్లేందుకు భారత్‌కు చెందిన వంటికా అగర్వాల్, పద్మిని రౌట్ మరియు శిజు నందిధా తమ తమ గేమ్‌లలో విజయాలను నమోదు చేసుకున్నారు. అంతకుముందు రోజు బ్లాక్ పావులతో డ్రాగా ముగిసిన అగర్వాల్, తుర్క్మెనిస్తాన్‌కు చెందిన లాలా షోహ్రాదోవాను కేవలం 27 కదలికలలో సులభంగా ఓడించి నాకౌట్ పోటీలో రెండవ రౌండ్‌లో తన స్థానాన్ని భద్రపరచుకుంది. అలాగే మొదటి రౌండ్‌లో చైనాకు చెందిన లాన్లిన్ జాంగ్‌ను ఓడించి వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. మరోవైపు, నందిదా పివి కష్టపడి పనిచేయవలసి వచ్చింది. ప్రత్యర్థి అనాహి ఓర్టిజ్ చేసిన ఒక చిన్న పొరపాటు వల్ల నందిదా దానిని సద్వినియోగం చేసుకుని, టోర్నమెంట్‌లో మరింత ముందుకు సాగడానికి మొదటి రౌండ్‌లో రెండు విజయాలను నమోదు చేసింది. నందిదా తదుపరి రెండవ రౌండ్‌లో అనుభవజ్ఞురాలైన హారిక ద్రోణవల్లితో తలపడనుంది, మరోచోట, ప్రియాంక కె మొదటి రౌండ్‌లో టైబ్రేక్ సాధించాలంటే హంగేరీకి చెందిన గాల్ జోస్కాపై తప్పక గెలవాల్సిన విజయాన్ని నమోదు చేసింది. తొలి గేమ్‌లో బ్లాక్ పావులతో ఓడిపోయిన ప్రియాంక, రెండో గేమ్‌లో తిరిగి పోరాడి, రెండో గేమ్‌లో 34 ఎత్తుగడల్లో విజయం సాధించింది. ఈ విజయం ప్రియాంక మొదటి రౌండ్‌లో స్కోరును 1-1తో సమం చేయడానికి మరియు జోస్కాపై టైబ్రేక్‌ను సాధించడానికి సహాయపడింది. కిరణ్ మొహంతి క్రాష్ అవుట్ ఇంతలో, కిరణ్ మొహంతి డ్రాతో సరిపెట్టుకుని, 2025 మహిళల చెస్ ప్రపంచ కప్‌లో మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించిన ఏకైక భారతీయురాలిగా నిలిచింది.

# ఇంగ్లండ్ సిరీస్‌లో ఈక్వేషన్స్ సక్సెస్



## ఛేజింగ్స్‌తో 58 యేళ్ల చరిత్రాత్మక గెలుపు

**న్యూఢిల్లీ:** టీమిండియా విషయంలో భారత్ క్రికెట్ బోర్డు ఈక్వేషన్లు విజయవంతం అయ్యాయి. కీలక మార్పులతోనే ఇంగ్లండ్ గడ్డ ఎడ్జ్‌బాస్టన్‌లో 58 ఏళ్ల తర్వాత భారత్‌కు చారిత్రాత్మక విజయం సాధ్యమైంది. ఇదే సమయంలో వరల్డ్ టెస్టు చాంపియన్ పాయింట్ల పట్టికలో మెరుగైన చోటు దక్కింది. దీని వెనుక వ్యూహాలు, సరైన ప్లేయింగ్ ఎలెవన్ సెలక్షన్, ఆకాష్ దీప్, సిరాజ్ బౌలింగ్, గిల్ అద్భుత బ్యాటింగ్ వంటి కారణాలు ఉన్నాయి. సరైన ఆటగాళ్ళ ఎంపిక గెలుపునకు దోహదపడింది. కెప్టెన్ శుభమన్ గిల్, కోచ్ గౌతమ్ గంభీర్ రెండో టెస్టు కోసం బెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్‌ను సెలక్ట్ చేశారు. జస్ప్రీత్ బుమ్రా లేనప్పటికీ కెప్టెన్, కోచ్ ఆకాష్ దీప్‌ను ఒక అద్భుతమైన బౌలర్‌గా జట్టులో చేర్చారు.

అలాగే, సాయి సుదర్శన్‌కు బదులుగా వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం ఇచ్చారు. ఇది టీమిండియాకు బాగా కలిసొచ్చింది. అలాగే ఆకాష్ దీప్, సిరాజ్ బౌలింగ్: భారత్ ఈ చారిత్రాత్మక విజయంలో ఫాస్ట్ బౌలర్లు ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్‌లది పెద్ద పాత్ర. బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై కూడా సిరాజ్, ఆకాష్ అద్భుతమైన బౌలింగ్ చేశారు. సిరాజ్ మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు, సిరాజ్ మొత్తం 6 వికెట్లు, ఆకాష్ మొదటి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీశాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో ఆకాష్ మళ్ళీ 6 వికెట్లు తీయగా, సిరాజ్‌కు ఒక వికెట్ లభించింది. ఇక జట్టు విజయానికి కెప్టెన్ గిల్ తన బ్యాటింగ్‌తో బలమైన పునాది వేశాడు. భారత మొదటి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు చేసింది. గిల్ మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుతమైన డబుల్ సెంచరీ (269 పరుగులు) సాధించాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో కూడా గిల్ సెంచరీ (161 పరుగులు) బాది జట్టును పటిష్టమైన స్థితికి చేర్చాడు.

గిల్ ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌ల కారణంగా భారత్ ఇంగ్లాండ్ ముందు 608 భారీ టార్గెట్ ఉంచగలిగింది. ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌తోనే భారత ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్-2025-27 కొత్త సైకిల్ మొదలైంది. రెండో మ్యాచ్‌లో విజయం భారత్ పాయింట్ల పట్టికలో నాలుగు స్థానాలు ఎగబాకి మూడో స్థానానికి చేరుకుంది.

ఈ సైకిల్‌లో టీమ్‌ఇండియా రెండు మ్యాచ్‌లు ఆడింది. ఓ మ్యాచ్‌లో ఓడిపోగా, మరో మ్యాచ్‌లో గెలిచింది. 50 గెలుపు శాతంతో పాటు 12 పాయింట్లతో భారత్ మూడో స్థానంలో ఉంది. అటు భారత్ చేతిలో రెండో టెస్టులో ఓడిపోయిన ఇంగ్లాండ్ నాలుగో స్థానానికి పడిపోయింది.

## ఐసిసి ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి ఎగబాకిన దీప్తి
### మూడో ర్యాంక్ కొల్లగొట్టిన మంధాన

**న్యూఢిల్లీ:** భారత మహిళల జట్టు ఆల్‌రౌండర్ దీప్తి శర్మ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అదరగొట్టింది. ఇంగ్లండ్ పర్యటనలో తిప్పేస్తున్న ఆమె టీ20 బౌలర్ల ర్యాంకిగ్స్‌లో రెండో స్థానానికి దూసుకెళ్లింది. గత ఆరేళ్లుగా టాప్ 10లో ఉంటున్న దీప్తి.. ఒక ర్యాంక్ ఎగబాకి టాప్ 2గా నిలిచింది. అగ్రస్థానంలో ఉన్న పాకిస్థాన్ సదియా ఇక్బాల్‌కు, దీప్తికి 8 పాయింట్ల తేడానే ఉంది. టీమిండియా విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఈ ఆల్‌రౌండర్‌కు కెరీర్లో ఇదే అత్యుత్తమ ర్యాంక్ కావడం విశేషం. పేసర్ రేణుకా సింగ్ 6లో, రాధా యాదవ్ 18లో, తెలుగమ్మాయి అరుంధతి 11 స్థానాలు మెరుగుపరచుకొని 43వ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు. గత కొంత కాలంగా అంతర్జాతీయ క్రికెట్‌లో దీప్తి నిలకడగా రాణిస్తోంది. ఈమధ్యే ముక్కోణపు వన్డే సిరీస్ గెలుపొందడంలో ముఖ్య భూమిక ఆమెదే. అనంతరం ఇంగ్లండ్ పర్యటనలో కూడా దీప్తి బ్యాటుతో, బంతితో చెలరేగిపోతోంది. మూడో టీ20లో మూడు వికెట్లు తీసిన భారత స్టార్ టీ20ల్లో తన ర్యాంక్‌ను మెరుగుపరచుకుంది. ఇంగ్లండ్ బౌలర్లలో ఇసీ వాంగ్ 57వ, లారెన్ ఫిలర్ 68వ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత వైస్ కెప్టెన్ స్మృతి మంధాన టాప్ 5లో చోటు దక్కించుకుంది. ఇంగ్లండ్ గడ్డపై పరుగుల వరద పారిస్తున్న మంధాన మూడో ర్యాంక్ కైవసం చేసుకుంది. మిడిలార్డర్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ 12వ స్థానంలో ఉండగా ఈమధ్యే పునరాగమనం చేసిన షఫాలీ వర్మ 13, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 15 వ స్థానంలో ఉన్నారు.



## భారీ స్కోర్‌తో దక్షిణాఫ్రికా విక్టరీ
### జింబాబ్వే క్లీన్ స్వీప్
### 367 పరుగులతో కెప్టెన్ ముల్డర్ నాటౌట్

**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో జరిగిన రెండో టెస్ట్‌లో ఇన్నింగ్స్ 236 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. దీంతో రెండు టెస్టు సిరీస్‌ను 2-0 తేడాతో దక్షిణాఫ్రికా క్వీన్ స్వీప్ చేసింది. 436 పరుగుల లోటుతో ఫాలో అన్ ఆడిన జింబాబ్వే తమ రెండో ఇన్నింగ్స్‌లో 220 పరుగులకు కుప్పకూలింది. సఫారీ బౌలర్లలో కార్బిన్ బాష్ 4 వికెటు,సేమరన్ ముత్తుసామి 3 వికెట్లు, కోడీ యాసఫ్ 2 వికెట్లు సాధించారు. జింబాబ్వే బ్యాటర్లలో నిక్ వెల్చ్ 55 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, క్రెయిన్ ఎర్విన్ 49 పరుగులు, కైతానో 40 పరుగులతో ఫర్వాలేదనిపించారు. దక్షిణాఫ్రికా ఐదు వికెట్లకు 626 పరుగుల స్కోర్‌తో ఉండగా, దక్షిణాఫ్రికా కెప్టెన్ వియాన్ ముల్డర్ అజేయ ట్రిపుల్ సెంచరీతో (334 బంతుల్లో 49 ఫోర్లు, 4 సిక్సుల సాయంతో 367 పరుగులతో చెలరేగాడు. అతడితో పాటు డవిడ్ బెడింగ్హామ్ 82 పరుగులు, లుహాన్ డ్రి ప్రిటోరియస్ 78 పరుగులు, డెవాల్డ్ ట్రెవిస్ 30 పరుగులు, వెర్రిన్ 42 పరుగులతో రాణించారు. జింబాబ్వే బౌలర్లలో చివంగి, మటిగిము తలో 2 వికెట్లు తీయగా, మసకద్ద ఒక వికెట్ సాధించాడు. అనంతరం జింబాబ్వే తమ తొలి ఇన్నింగ్స్‌లో 170 పరుగులకే ఆల్ ఔట్ అయింది. ప్రోటీస్ బౌలర్లలో సుబ్రేయన్ 4 వికెట్లు, మల్డర్, యాసఫ్ తలా 2 వికెట్లు పడగొట్టారు. ఫలితంగా జింబాబ్వే ఫాలో అన్ ఆడింది. ఫాలో అన్ లో కూడా విఫలం కావడంతో అతిధ్య జట్టు ఓటమిని చవిచూడాల్సి వచ్చింది.


# డాలర్ వర్సెస్ రూపాయి 85.70

**ముంబై, జూలై 8:** డాలరుతో రూపాయి మారకం విలువలు కొంతమేర పెరిగాయి. మంగళ వారం కరెన్సీ మార్కెట్ ముగిసే నాటికి డారుకు రూపాయి 16 పైసలు పెరిగి 85.70 రూపాయలుగా కొన సాగింది. గతనెల 13వ తేదీ అధ్వాన్నంగా క్షీణించిన తర్వాత కొంతమేర కోలుకున్నదని నిపుణుల అంచనా. అయితే ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఒకదశలో 86 రూపాయలకు సైతం చేరుకుంది. ఆసియా కరెన్సీలతో పోలిస్తే భారత్ రూపాయి కొంతమేర రికవరీ అయింది. ముడిచమురు ధరలు కొంతమేర తగ్గడం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు అమ్మకాల వత్తిడిని తగ్గించడం వంటివి కొంతమేర కరెన్సీకి వెన్నుదన్నుగా నిలిచినట్లు ఎల్‌కెపి సెక్యూరిటీస్ ప్రతినిధి జతీన్‌త్రివేది అన్నారు. మార్కెట్ ట్రేడ్ ఒప్పందాలు, అమెరికాతో జరిగే డీల్స్ కూడా కొంతమేర సెంటిమెంట్‌ను బలపరిచాయి. రానున్న కాలంలో కూడా రూపాయి డాలరు విలువలతో పోలిస్తే 85.25నుంచి 86 వరకూ ట్రేడ్ అవుతుందని త్రివేది అంచనావేసారు. జపాన్, దక్షిణకొరియా, మలేసియా, కజక్‌స్థాన్ వంటివి అమెరికా ఎగుమతులకు 25శాతం సుంకాలు చెల్లించాల్సి వస్తోంది. ఇండోనేసియా ఒక్కటే 32 శాతం సుంకాలు చెల్లించాల్సి ఉంటే బంగ్లాదేశ్ 35శాతం, కంబోడియా, థాయిలాండ్ 36శాతం చొప్పున సుంకాలు చెల్లించాల్సి ఉంటుంది. ఆరు దేశాల కరెన్సీలతో పోలిస్తే డాలర్‌సూచీ తాజా సుంకాలతో కొంతమేర క్షీణించింది. 97.35గా మారింది. ఈ సూచీ ఈఏడాది ఇప్పటివరకూ 10.32శాతంగానిలిచింది. త్వరలో జరిగే ఫెడ్‌రిజర్వు మినిట్స్‌పై అందరి ఫోకస్ నిలిచింది. కమోడిటీలపరంగాచూస్తే ముడిచమురు ధరలు తగ్గాయి. ఒపెక్‌ప్లస్ దేశాలకూటమి ఉత్పత్తిని పెంచాలన్న నిర్ణయంతో ముడిచమురు ధరలు దిగివచ్చాయి. బ్రెంట్‌ముడిచమురు 0.59శాతం తగ్గి బ్యారల్‌కు 69.17 రూపాయలుగా నిలిచింది. ఇక డబ్ల్యుటిఐ ముడిచమురుధరలు 0.79 శాతం క్షీణించి 67.39గా నిలిచింది.



## టాప్ 10 బిలియనీర్ల జాబితా నుంచి బిల్‌గేట్స్ అవుట్..

**న్యూఢిల్లీ, జులై 8:** ప్రపంచ కుబేరుల జాబితాలో దశాబ్దాలుగా అగ్ర స్థానాల్లో కొనసాగిన మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, ఇప్పుడు టాప్10 జాబితాలో స్థానం కోల్పోయారు. ఆయన చేసిన భారీ దాన ధర్మాల కారణంగా సంపద గణనలో జరిగిన మార్పులతో ఈ పరిణామం చోటుచేసుకుంది. మరింత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఒకప్పుడు ఆయన వద్ద సహాయకుడి గా పనిచేసి, ఆ తర్వాత మైక్రోసాఫ్ట్ సీఈవోగా బాధ్యతలు చేపట్టిన స్టీవ్ బామర్, ఇప్పుడు సంపదలో గేట్స్‌ను అధిగమించడం విశేషం.ప్రఖ్యాత బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ తాజాగా వెల్లడించిన వివరాల ప్రకారం, బిల్ గేట్స్ సంపద విలువను పునఃసమీక్షి ంచారు. ఆయన చారిటీకి ఇస్తున్న ప్రాధాన్యత, గేట్స్ ఫౌండేషన్‌కు అందిస్తున్న భారీ విరాళాలను పరిగణనలోకి తీసుకుని ఈ లెక్కింపు చేపట్టారు. ఈ సమీక్షలో భాగంగా గేట్స్ సంపద విలువ ఏకంగా 52 బిలియన్ డాలర్లు (దాదాపు 30 శాతం) తగ్గింది. దీంతో ఆయన నికర సంపద 175 బిలియన్ డాలర్ల నుంచి 124 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఫలితంగా, ప్రపంచకుబేరుల జాబితాలో 5వస్థానంలో ఉన్న ఆయన, ఏకంగా 12వ స్థానానికి పడిపోయారు. ఇదే సమయంలో 172 బిలియన్ డాలర్ల సంపదతో స్టీవ్ బామర్ 5వ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. గేట్స్ ఇప్పుడు గూగుల్ సహ వ్యవస్థాపకులు లారీ పేజ్, సెర్గీ బ్రిన్,



ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్, తన చిరకాల మిత్రుడు వారెన్ బఫెట్ కంటే కూడా వెనకబడిపోయారు. మే నెలలో తన బ్లాగ్‌లో రాసిన ఒక పోస్ట్‌లో బిల్ గేట్స్ తన సంపద, దాతృత్వం గురించి స్వయంగా వివరించారు. తన నికర సంపద 108 బిలియన్ డాలర్లు అని పేర్కొంటూ, రాబోయే రెండు దశాబ్దాలలో తన సంపదలో దాదాపు మొత్తాన్ని గేట్స్ ఫౌండేషన్ ద్వారా విరాళంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. 2045 నాటికి ఫౌండేషన్ కార్యకలాపాలు ముగిసేలోపు సుమారు 200 బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేస్తుందని ఆయన అంచనా వేశారు. గేట్స్ ఫౌండేషన్ వెబ్‌సైట్ ప్రకారం, డిసెంబర్ 2024 నాటికి బిల్ గేట్స్, ఆయన మాజీ భార్య మెలిండా ఫ్రెంచ్ గేట్స్ కలిసి ఫౌండేషన్‌కు 60 బిలియన్ డాలర్లు అందించారు.

## టాటా మోటార్స్ నుంచి మినీ ట్రక్కులు..

**ముంబై, జులై 8:** వాహనాల తయారీ సంస్థ టాటా మోటార్స్ తాజాగా కార్గో రవాణా కోసం ఏస్ ప్రో పేరిట 4-వీల్ మినీ ట్రక్కులను ప్రవేశపెట్టింది. దాదాపు 750 కేజీల పేలోడ్ సామర్థ్యంతో, పెట్రోల్, బై-ఫ్యుయెల్, ఎలక్ట్రిక్ వేరియంట్లలో ఈ వాహనాలు లభిస్తాయని సంస్థ వైస్ ప్రెసిడెంట్ పినాకి హల్దార్ తెలిపారు. ఎలక్ట్రిక్ వెర్షన్ ఒకసారి ఛార్జ్ చేస్తే సుమారు 125 కిలోమీటర్ల నుంచి 155 కిలోమీటర్ల వరకు మైలేజి ఇస్తుందని పేర్కొన్నారు. మారుతున్న మార్కెట్ పరిస్థితుల నేపథ్యంలో తేలికపాటి వాణిజ్య వాహనాల పరిశ్రమ వృద్ధి ప్రస్తుతం ఒక మోస్తరుగానే ఉన్నప్పటికీ, మధ్యకాలికం,దీర్ఘకాలికంగా మెరుగ్గా ఉంటుందని హల్దార్ చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో జాగ్వార్ ల్యాండ్ రోవర్ హోల్‌సేల్, రిటైల్ అమ్మకాలు తగ్గాయి. డీలర్లకు సరఫరా వార్షికంగా 11శాతం క్షీణించి 87,286 యూనిట్లకు పరిమిత మయ్యాయి. తొలి త్రైమాసికంలో ఉత్తర అమెరికా, యూరప్, బ్రిటన్‌లో హోల్‌సేల్ అమ్మకాలు వరుసగా 12శాతం, 14శాతం, 25శాతం తగ్గినట్లు జెఎల్ఆర్ ఒక ప్రకటనలో తెలిపింది. ఇక రిటైల్ అమ్మకాలు 15శాతం క్షీణించి 94,420 యూనిట్లుగా నమోదైనట్లు వివరించింది. సమస్యాత్మక పరిస్థితులు నెలకొన్న తరుణంలో అంచనాలకు అనుగుణంగానే అమ్మకాలు ఉన్నట్లు కంపెనీ పేర్కొంది. వారసత్వంగా వస్తున్న మోడల్స్‌ను క్రమంగా నిలిపివేసి కొత్త జాగ్వార్ మోడల్స్‌ను ప్రవేశపెట్టనుంటటం, అమెరికాలో దిగుమతి సుంకాల వ్యవహారం కారణంగా ఏప్రిల్‌లో ఎగుమతులు తాత్కాలికంగా నిలిచిపోవడం తదితర అంశాలు విక్రయాలు తగ్గడానికి కారణమని వివరించింది.



## స్టాక్ సూచీల్లో కొనుగోళ్ల జోష్

**ముంబై, జులై 8:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు, చివరికి కొనుగోళ్ల మద్దతుతో లాభపడ్డాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు అండగా నిలిచాయి. మరోవైపు ట్రంప్ టారిఫ్‌లపై అనిశ్చితి కొనసాగుతోంది. ఇప్పటికే వివిధ దేశాలపై టారిఫ్‌లను ప్రకటించిన విషయం విదితమే. దీంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యహరించారు. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 83,387.03 పాయింట్ల వద్ద ప్రారంభమై రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ఇంట్రాడేలో 83,320.95 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. సెన్సెక్స్ చివరికి 270.01 పాయింట్లు లాభపడి 83,712.51 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 61.20 పాయింట్లు పుంజుకొని 25,522.50 పాయింట్ల వద్ద నిలిచింది. కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఎటర్నల్, ఏసియన్ పెయింట్స్, ఎన్‌టిపిసి, బిఇఎల్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టైటాన్, ట్రెంట్, యాక్సిస్ బ్యాంకు, మారుతి సుజుకి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# వాణిజ్యం

## భారత్ ఫార్మారంగంపై యుఎస్ టారిఫ్ ఎఫెక్ట్!

**చెన్నై, జూలై 8:** అమెరికా సుంకాల భయంతో భారతీయ ఫార్మా కంపెనీల స్టాక్స్ మంగళవారం క్షీణించాయి. నిఫ్టీ ఫార్మా సూచీ కూడా సుమారు 1శాతం క్షీణించి 22,159 పాయింట్ల వద్దనే నిలిచింది. అరబిందోఫార్మా 3శాతం, లూపిన్ 3శాతం, డాక్టర్ రెడ్డీస్, జైడస్ లైఫ్‌సైన్సెస్ 1.6శాతం చొప్పున క్షీణించాయి. గ్రాన్యూల్స్ ఇండియా, సన్‌ఫార్మా, సిప్లా, టొరెంట్ ఫార్మా సంస్థలు ఒకటి శాతం చొప్పున క్షీణించాయి. సోమవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ సుమారు 14 దేశాలకు సుంకాలు అమలు చేస్తున్నట్లు లేఖలు రాసామని, వాటిలో కీలక వాణిజ్య భాగస్వామ్య దేశాలుకూడా ఉన్నాయన్నారు. కొత్త దిగుమతి సుంకాలు ఆగస్టు 1వ తేదీనుంచి అమలులోకి వస్తాయని, అదనపు లేఖలు కూడా మరోసారి ఈనెలలోనే రాయడం జరుగుతుందని చెప్పారు. అలాగే భారత్‌తో జరిగే వాణిజ్య ఒప్పందానికి ముందే ట్రంప్ నుంచి లేఖలు రావచ్చున్న అంచనాలు న్నాయి. ఈ సుంకాల కారణంగా వాణిజ్య విధానాల్లో మార్పులు తప్పవు. ఫార్మారంగం ఎక్కువగా ఎమెరికా ఎగుమతులపైనే ఆధారపడి కొనసాగుతుంది. 30 నుంచి 40శాతం రాబడు ల్లో అమెరికాదేవాటా. ఎక్కువసుంకాలు లాభాల మార్జిన్‌లను తగ్గిచడంతో పాటు, అమెరికా, భారత్ చర్చల పరంగా కూడా ఎక్కువ ఫోకస్ పెంచుతున్నారు.



## స్మార్ట్ డివైస్‌లతో ఆటోమేటిక్ పేమెంట్స్

**ముంబై, జులై 8:** నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) యుపిఐని మరింత స్మార్ట్‌గా తీర్చిదిద్దుతోంది. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ రెడీ వెర్షన్ యుపిఐని సిద్ధం చేస్తోంది. దీని ద్వారా మనిషి అవసరం లేకుండానే ఇంట్లో ఉండే గృహోపకరణాలు, వేరియబుల్స్, కనెక్టెడ్ వెహికల్స్ వాటంతట అవే చెల్లింపులు చేసేస్తాయి. అంటే రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్లు, స్మార్ట్‌వాచ్‌లు కూడా ఇకపై యుపిఐ లావాదేవీలను నిర్వహించగలవు. ప్రస్తుతం మనం ఏదైనా యుపిఐ పేమెంట్ చేయాలంటే మన దగ్గర మొబైల్ ఫోన్ ఉండాల్సిందే. దానికంటే యుపిఐ ఐడి ఉంటుంది. ప్రస్తుతం యుపిఐ సర్కిల్ చెల్లింపుల వ్యవస్థ కూడా కొత్తగా అందుబాటులోకి వచ్చింది. అంటే ఒక యూజర్ బ్యాంకు ఖాతా నుంచి సెకండరీ యూజర్ కూడా చెల్లింపులు చేసే సదుపాయం అందుబాటులోకి వచ్చింది. ఆటోపేమెంట్ సదుపాయం కూడా దాదాపు ఇదే కోవలోకి వస్తుంది. ఇప్పుడు ఎన్‌పిఐసిఐ అభివృద్ధిచేస్తున్న కొత్తవ్యవస్థ కూడా మన అవసరం లేకుండా పనిచేస్తుందని కొన్ని కథనాలు పేర్కొన్నాయి. ఆయా డివైజులు కూడా వ్యక్తుల ప్రైమరీ ఖాతాలకు అనుసంధానమై ఉంటాయి. వాటికంటూ ప్రత్యేక యుపిఐ ఐడి కూడా ఉంటుంది. వన్‌టైమ్ అథంటికేషన్ ఆధారంగా ఆయా డివైజులు అనుసంధానం అవుతాయి. ఒకసారి ప్రైమరీ యూజర్ అనుమతి తీసుకున్నాక వ్యక్తి అవసరం లేకుండానే చెల్లింపులు చేస్తాయి. ఈ యేడాది జరగబోయే గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఈ ఐఓటి రెడీ యుపిఐని ప్రదర్శించే అవకాశం ఉంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14